అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షర కలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల
వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు,
యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 290 | 01-12-2025 సోమవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



## తెలంగాణ పంచాయతీ

# ఎన్నికలు...

తొలి విడతకు వెల్లువెత్తిన నామినేషన్లు

తొలి విడత పంచాయతీ ఎన్నికలకు 25 వేలకు పైగా నామినేషన్లు దాఖలు

4,236 గ్రామ పంచాయతీలకు కొనసాగుతున్న ఎన్నికల ప్రక్రియ

డిసెంబర్ 11న తొలి దశ పోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు

మొత్తం మూడు విడతల్లో 12,728 పంచాయతీలకు ఎన్నికలు

కేంద్ర నిధుల కోసమే ముందుగా గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ

వార్త 2లో

- 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ ప్రశంసల వర్షం
- మహిళల క్రికెట్, కబడ్డీ ప్రపంచకప్‌ల విజయాలపై ప్రత్యేక అభినందనలు
- అంధుల మహిళా క్రికెట్ జట్టు విజయం చరిత్రలో నిలిచిపోతుందన్న ప్రధాని
- డెఫ్లింపిక్స్, వరల్డ్ బాక్సింగ్‌లోనూ పతకాల పంట పండించిన భారత క్రీడాకారులు
- విజేతల ధైర్యం, పట్టుదల దేశానికే స్ఫూర్తిదాయకమని వ్యాఖ్య

వార్త 2లో



## భారత క్రీడారంగానికి ఇది

# 'సూపర్ హిట్' నెల

భారత క్రీడా రంగానికి గడిచిన నెల ఒక సూపర్ హిట్ నెలగా నిలిచిపోయిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభివర్ణించారు. తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 128వ ఎపిసోడ్‌లో ఆయన మాట్లాడుతూ.. పలు అంతర్జాతీయ క్రీడా పోటీలలో భారత క్రీడాకారులు సాధించిన అద్భుత విజయాలను ప్రత్యేకంగా ప్రస్తావిం చారు. క్రికెట్ నుంచి కబడ్డీ, బాక్సింగ్ వరకు వివిధ రంగాల్లో మన అథ్లెట్లు దేశానికి గర్వకారణంగా నిలిచారని కొనియాడారు.ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, "భారత క్రీడా రంగం పరంగా ఈ నెల ఒక సూపర్ హిట్‌గా నిలిచింది. ఐసీసీ మహిళల ప్రపంచ కప్ గెలవడంతో ఈ నెల ప్రారంభమైంది



2

## నక్సల్ ఉద్యమానికి మరో దెబ్బ...


37 మంది మావోయిస్టుల లొంగుబాటు

## ఒక హిడ్మాను చంపితే వెయ్యి మంది

# హిడ్మాలు పుడుతారు: నారాయణ

**తిరుపతి:**

సిపిఐ నేత నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఐబొమ్మలో తాను సినిమాలు ఫ్రీగా చూశానని చెప్పారు. ఆరేడు వందలు పెట్టి ఎలా చూసేది అని ఆవేదన వ్యక్తం చేశారు. అద్భుతమైన తెలివితేటలు ఉన్న రవి అలా మారడానికి కారణం ఈ వ్యవస్థలేనని మండి పడ్డారు. వ్యవస్థలో లోపాలను సరిచేయకుండా ఉంటే ఇలాంటి రవిలే పుట్టుకు వస్తారని హెచ్చరించారు. మావోయిస్టు అగ్రనేత హిడ్మాను



చంపితే వెయ్యి మంది హిడ్మాలు పుడుతారని నారాయణ పేర్కొన్నారు.



2

## కొండగట్టు అగ్నిప్రమాద ఘటనపై కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి

వివరాలు 2లో..

## నేషనల్ హెరాల్డ్ కేసులో

# సోనియా, రాహుల్‌కు బిగిస్తున్న ఉచ్చు

నేషనల్ హెరాల్డ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చుట్టు ఉచ్చు బిగుస్తుంది. ఢిల్లీ పోలీసులు మరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఇడి ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.




# గల్లీలో కుస్తీ.. ఢిల్లీలో దోస్తీ

- కాంగ్రెస్, బీజేపీలు తోడు దొంగలంటూ హరీశ్ రావు విమర్శ
- గల్లీలో కుస్తీ, ఢిల్లీలో దోస్తీ అంటూ ఎద్దేవా
- స్థానిక ఎన్నికల్లో ఆ రెండు పార్టీలను నిలదీయాలని పిలుపు

2

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు కాంగ్రెస్, బీజేపీలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆ రెండు పార్టీలూ తోడు దొంగలని, వారి మధ్య 'గల్లీలో కుస్తీ.. ఢిల్లీలో దోస్తీ' నడుస్తోందని ఆయన ఆరోపించారు. కల్వకుర్తికి చెందిన పలువురు బీజేపీ నేతలు, కార్యకర్తలు హైదరాబాద్?లో ఆయన నివాసంలో బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా హరీశ్ రావు ఈ వ్యాఖ్యలు చేశారు.



# కాలిఫోర్నియాలో కాల్పులు..

## నలుగురు మృతి, 10 మందికి గాయాలు

**హైద్రాబాద్**

అమెరికాలో మరోసారి కాల్పుల కలకలం చోటు చసుకుంది. కాలిఫోర్నియా రాష్ట్రంలోని స్టాక్ టన్ నగరంలో శనివారం రాత్రి కొందరు దుండగులు కాల్పులకు పాల్పడ్డారు. స్థానికంగా ఉన్న ఓ బాంక్వెట్ హాల్ లో పుట్టిన రోజు వేడుకలు జరుగుతుండగా ఒక్కసారిగా చొరబడ్డ దుండగులు విచక్షణా రహితంగా కాల్పులు జరిపినట్లు శాన్ జోక్విన్ కౌంటీ షెరీఫ్ కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. దీంతో నలుగురు మరణించగా, పది మందికి బుల్లెట్ గాయాలయ్యాయని పేర్కొంది. దుండగుల కాల్పుల్లో గాయపడిన వారిలో పలువురు చిన్నారులు కూడా ఉన్నట్లు తెలిపింది. సమాచారం అందిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నామని, బాధితులను హుటాహుటిన ఆసుపత్రికి తరలించామని పోలీసులు తెలిపారు. కాల్పులు జరిపిన దుండగుల కోసం గాలింపు చర్యలు చేపట్టామని పోలీసులు వెల్లడించారు.



# నదీ జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం: ఎంపీ సురేశ్‌రెడ్డి

**ఢిల్లీ,**

రాష్ట్రాలకు వచ్చే నిధుల వాటాపై పార్లమెంట్‌లో సమగ్ర చర్చ జరగాలని బీఆర్ఎస్ ఎంపీ కేఆర్ సురేశ్‌రెడ్డి ) సూచించారు. ఇవాళ(ఆదివారం) ఢిల్లీలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సురేశ్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. నాలుగు అంశాలపై పార్లమెం ట్‌లో చర్చించాలని తాము డిమాండ్ చేశామని అన్నారు. తెలంగాణలో ఖరీఫ్ సీజన్‌లో జరిగిన పంట నష్టానికి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి చాలా తక్కువ సహాయం అందిందని తెలిపారు.



## జాగృతి జనంబాట యాత్రపై

# కవిత మరో కీలక నిర్ణయం

**హైదరాబాద్,**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత 'జాగృతి జనంబాట యాత్ర'పై మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. డిసెంబర్ 4వ తేదీ నుంచి జనంబాట కొనసాగించాలని నిర్ణయించారు. అక్టోబర్ 25వ తేదీన నిజామాబాద్‌లో కవిత జనంబాట యాత్ర ప్రారంభించిన విషయం తెలిసిందే. మహబూబ్‌నగర్, కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, హన్మకొండ, నల్గొండ, మెదక్, ఖమ్మం, రంగారెడ్డి, వనపర్తి, కామారెడ్డి జిల్లాల్లో యాత్ర పూర్తి చేశారు. కామారెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్ రావడంతో గ్రామీణ జిల్లాల్లో యాత్రను నిలిపివేశారు కవిత. గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్ లేని మేడ్చల్ %-% మల్కాజిగిరి జిల్లాలో డిసెంబర్ నాలుగో తేదీ నుంచి ఏడో తేదీ వరకు యాత్ర నిర్వహించనున్నారు. ఈమేరకు తెలంగాణ జాగృతి కార్యాలయం ఆదివారం సవరించిన షెడ్యూల్ ప్రకటించింది. హైదరాబాద్ జిల్లాలో డిసెంబర్ 10వ తేదీ నుంచి 14వ తేదీ వరకు యాత్ర చేపడుతారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 18,19 తేదీల్లో, గద్వాల జిల్లాలో 21, 22 తేదీల్లో యాత్ర నిర్వహి స్తారు. యాదాద్రి భువనగిరి, నాగర్ కర్నూల్, పెద్దపల్లి, సూర్యాపేట, సిరిసిల్ల, జనగామ, భూపాలపల్లి, ఆసిఫాబాద్, సంగారెడ్డి, వికారాబాద్, ములుగు, జగిత్యాల, మహబూబాబాద్, నిర్మల్, నారాయణపేట, సిద్ధిపేట, మంచిర్యాల జిల్లాలో ఫిబ్రవరి మూడో వారం వరకు యాత్ర కొనసాగించనున్నారు కవిత.



# తెలంగాణ పంచాయతీ ఎన్నికలు...

**తొలి విడతకు వెల్లువెత్తిన నామినేషన్లు**

**తొలి విడత పంచాయతీ ఎన్నికలకు 25 వేలకు పైగా నామినేషన్లు దాఖలు**

**4,236 గ్రామ పంచాయతీలకు కొనసాగుతున్న ఎన్నికల ప్రక్రియ**

**డిసెంబర్ 11న తొలి దశ పోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు**

**మొత్తం మూడు విడతల్లో 12,728 పంచాయతీలకు ఎన్నికలు**

**కేంద్ర నిధుల కోసమే ముందుగా గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ**

హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి

తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల తొలి విడతకు నామినేషన్ల పర్వం ముగిసింది. రాష్ట్రంలోని 31 జిల్లాల్లో డిసెంబర్ 11న జరగనున్న మొదటి దశ ఎన్నికల కోసం సర్పంచ్ పదవులకు భారీగా నామినేషన్లు దాఖలయ్యాయి. మొత్తం 4,236 గ్రామ పంచాయతీలకు గాను 25,654 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. నామినేషన్ల చివరి రోజైన శనివారం ఒక్కరోజే 17,940 మంది తమ పత్రాలు సమర్పించడం విశేషం. అటు వార్డు సభ్యుల స్థానాలకు కూడా తీవ్రమైన పోటీ నెలకొంది. రాష్ట్రవ్యాప్తంగా 37,440 వార్డులకు 82,276 నామినేషన్లు దాఖలయ్యాయని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదివారం వెల్లడించింది. ప్రస్తుతం అధికారులు నామినేషన్ల పరిశీలన ప్రక్రియ చేపట్టారు. అర్హులైన అభ్యర్థుల జాబితాను ఆదివారం రాత్రికి ప్రకటించే అవకాశం ఉంది. నామినేషన్లపై అభ్యంతరాలను డిసెంబర్ 1న స్వీకరించి, 2వ తేదీన పరిష్కరిస్తారు. నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబర్ 4 చివరి తేదీ. షెడ్యూల్ ప్రకారం తొలి విడత పోలింగ్ డిసెంబర్ 11న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుంది. అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడిస్తారు. రాష్ట్రంలో మొత్తం 12,728 గ్రామ పంచాయతీలకు, 1,12,242 వార్డులకు మూడు దశల్లో (డిసెంబర్ 11, 14, 17) ఎన్నికలు నిర్వహిస్తున్నారు. 15వ ఆర్థిక సంఘం నుంచి గ్రామ పంచాయతీలకు రావాల్సిన రూ.3,000 కోట్ల నిధులు 2026 మార్చి 31కి ముగిగిపోనున్న నేపథ్యంలో, రాష్ట్ర కేబినెట్ ముందుగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు తుది తీర్పు వచ్చిన తర్వాతే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై నిర్ణయం తీసుకోనున్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకుండా, బీసీలకు 17.08 శాతం రిజర్వేషన్లు కేటాయించారు.

# నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్‌కు బిగిస్తున్న ఉచ్చు

ఢిల్లీ: అక్షరకలం ప్రతినిధి

నేషనల్ హెరాల్డ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చుట్టు ఉచ్చు బిగుస్తుంది. ఢిల్లీ పోలీసులు మరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఇడి ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఎఫ్ఐఆర్ లో రాహుల్, సోనియాతో పాటు మోతాలాల్ వోరా, ఆస్కార్ ఫెర్నాండెస్, సుమన్ దూబే, శ్యామ్ పిట్రోడాతో మరో ఇద్దరు పేర్లు ఉన్నాయి. రాహుల్, సోనియా నేరపూరిత కుట్రకు పాల్పడినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఎఫ్ఐఆర్?లో కోల్?కతా కేంద్రంగా ఉన్న షెల్ కంపెనీ డోటెక్స్ పేరు బయటకు వచ్చింది. వీళ్లు కుట్ర పూరితంగా రూ.50 లక్షల చెల్లించి అనంతరం అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్‌కు చెందిన రెండు వేల కోట్ల రూపాయలు ఆస్తులను చెజిక్కించుకున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. నేషనల్ హెరాల్డ్ పత్రికను ప్రచురిస్తున్న అసోసియేటెడ్ జర్నలిస్ట్ లిమిటెడ్‌కు కాంగ్రెస్ పార్టీ రూ.90 లక్షల రుణం అందించి ఆస్తులను తమ ఆదీనంలోకి తీసుకున్నట్టు సమాచారం. ఈ కంపెనీలో రాహుల్, సోనియాకు మెజార్టీ వాటాలు ఉన్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే కేసులో ఉన్న మోతీలాల్ వోరా 2020లో దుర్మరణం చెందగా ఆస్కార్ ఫెర్నాండెజ్ 2021లో కన్నుమూశారు.

# నక్సల్ ఉద్యమానికి మరో దెబ్బ...

**37 మంది మావోయిస్టుల లొంగుబాటు**

**వీరిలో 27 మందిపై మొత్తం రూ. 65 లక్షల రివార్డు**

**ప్రభుత్వ 'పూనా మర్గం' పునరావాస విధానంతోనే మార్పు**

**లొంగిపోయిన వారికి రూ. 50 వేల ఆర్థిక సాయం, ఇతర ప్రయోజనాలు**

**గ్రామస్తుల మద్దతు కరువవడంతోనే లొంగుబాటని వెల్లడి**

హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి

ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతంలో మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. దంతెవాడ జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న 'లోన్ వర్రాటు', 'పూనా మర్గం' (పునరావాసం ద్వారా పునరుజ్జీవనం) పథకాలకు ఆకర్షితులై 37 మంది మావోయిస్టులు ఆదివారం లొంగిపోయారు. వీరిలో 27 మందిపై మొత్తం రూ. 65 లక్షల రివార్డు ఉందని అధికారులు వెల్లడించారు. హింం సామార్గాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలిసేందుకు సిద్ధంగా ఉన్నామని, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వ పునరావాస విధానంపై తమకు పూర్తి నమ్మకం ఉందని లొంగిపోయిన మావోయిస్టులు పేర్కొన్నారు. దంతెవాడలోని డీఆర్‌జీ కార్యాలయంలో పోలీసు, సీఆర్‌పీఎఫ్ ఉన్నతాధికారుల సమక్షంలో వీరు లొంగిపోయారు. వీరిలో 12 మంది మహిళలు కూడా ఉన్నారు. వారి నుంచి పెద్ద ఎత్తున ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా దంతెవాడ ఎస్పీ గౌరవ్ రాయ్ మాట్లాడుతూ.. "మా నిరంతర ప్రయత్నాలు, స్థానిక ప్రజల మద్దతు ఫలించాయి. అడవుల్లో జీవించడం కష్టంగా మారిందని, పోలీసులు అన్ని ప్రాంతాలకు చేరుకుంటున్నారని, గ్రామస్తుల నుంచి కూడా మద్దతు లభించడం లేదని లొంగిపోయిన వారు చెబుతున్నారు" అని వివరించారు. లొంగిపోయిన వారిలో కొందరు సీనియర్ మావోయిస్టు కమాండర్లకు బాడీగార్డులుగా పనిచేసిన వారు కూడా ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ పునరావాస విధానం ప్రకారం లొంగిపోయిన వారికి రూ. 50,000 ఆర్థిక సాయంతో పాటు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ, వ్యవసాయ భూమి వంటి అదనపు ప్రయోజనాలు అందిస్తారు. గత 20 నెలల్లో దంతెవాడ జిల్లాలో 165 మంది రివార్డు ఉన్న మావోయిస్టులతో సహా మొత్తం 508 మంది లొంగిపోయారని అధికారులు తెలిపారు. ఈ పరిణామం హింసారహిత బస్తర్ దిశగా వేసిన మరో కీలక అడుగు అని వారు అభివర్ణించారు.

# కొండగట్టు అగ్నిప్రమాద ఘటనపై కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి

ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యం వల్లే నష్టం

రూ. 30 లక్షల చొప్పున సాయం అందించాలని డిమాండ్

బాధితులకు బీఆర్ఎస్ పార్టీ అండ

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయ సమీపంలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం కారణంగానే భారీ ఆస్తి నష్టం జరిగిందని ఆరోపించారు. సర్వం కోల్పోయిన బాధిత కుటుం బాలను ఆదుకోవాలని, ఒక్కో కుటుంబానికి రూ. 30 లక్షల ఆర్థిక సహాయం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌తో ఫోన్‌లో మాట్లాడిన కేటీఆర్, నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో సుమారు 30 దుకాణాలు పూర్తిగా కాలిపోయి, దాదాపు కోటి రూపాయల ఆస్తి నష్టం జరగడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి కోసం అప్పులు చేసి దుకాణాలు పెట్టుకున్న పేద, మధ్యతరగతి కుటుంబాలు రోడ్డున పడ్డాయని విచారం వ్యక్తం చేశారు. అగ్నిమాపక శకటాలు సకాలంలో ఘటనా స్థలానికి చేరుకోకపోవడమే నష్టం పెరగడానికి ప్రధాన కారణమని కేటీఆర్ విమర్శించారు. జగిత్యాల ఫైరింజన్ మరమ్మతులో ఉండటం, వచ్చిన మరో ఇంజన్ పనిచేయకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ఈ వైఫల్యానికి రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు తక్షణ సాయం అందించిన మాజీ ఎమ్మె ల్యే సుంకె రవిశంకర్‌ను కేటీఆర్ అభినందించారు. నష్టపోయిన కుటుం బాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం స్పందించి పరిహారం అందించకపోతే, పార్టీ తరఫున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# భారత క్రీడారంగానికి ఇది 'సూపర్ హిట్' నెల

**'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ ప్రశంసల వర్షం**

**మహిళల క్రికెట్, కబడ్డీ ప్రపంచకప్‌ల విజయాలపై ప్రత్యేక అభినందనలు**

**అంధుల మహిళా క్రికెట్ జట్టు విజయం చరిత్రలో నిలిచిపోతుందన్న ప్రధాని**

**డెఫ్లింపిక్స్, వరల్డ్ బాక్సింగ్‌లోనూ పతకాల పంట పండించిన భారత క్రీడాకారులు**

**విజేతల ధైర్యం, పట్టుదల దేశానికే స్ఫూర్తిదాయకమని వ్యాఖ్య**

హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి

భారత క్రీడా రంగానికి గడిచిన నెల ఒక సూపర్ హిట్ నెలగా నిలిచిపోయిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభివర్ణించారు. తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 128వ ఎపిసోడ్‌లో ఆయన మాట్లాడుతూ.. పలు అంతర్జాతీయ క్రీడా పోటీలలో భారత క్రీడాకారులు సాధించిన అద్భుత విజయాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. క్రికెట్ నుంచి కబడ్డీ, బాక్సింగ్ వరకు వివిధ రంగాల్లో మన అథ్లెట్లు దేశానికి



గర్వకారణంగా నిలిచారని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, "భారత క్రీడా రంగం పరంగా ఈ నెల ఒక సూపర్ హిట్‌గా నిలిచింది. ఐసీసీ మహిళల ప్రపంచ కప్ గెలవడంతో ఈ నెల ప్రారంభమైంది. ఆ తర్వాత కూడా క్రీడా మైదానాల్లో మన వాళ్ల జోరు కొనసాగింది. కొద్ది రోజుల క్రితం టోక్యోలో జరిగిన డెఫ్లింపిక్స్‌లో భారత క్రీడాకారులు 20 పతకాలు సాధించి, ఇప్పటివరకు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు" అని తెలిపారు. అంతేకాకుండా, భారత మహిళా కబడ్డీ జట్టు ప్రపంచ కప్‌ను కైవసం చేసుకోవడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. టోర్నమెంట్ ఆరంభం నుంచి చివరి వరకు ఆధిపత్యం ప్రదర్శించిన మన అమ్మాయిలు, గ్రూప్ స్టేజ్‌లోని అన్ని మ్యాచ్‌లలో విజయం సాధించారు. సెమీ-ఫైనల్‌లో ఇరాన్‌పై 33%-%21 స్కోరుతో గెలిచి ఫైనల్‌కు దూసుకెళ్లారు. తుదిపోరులో చైనీస్ తైపీ జట్టును 35%-%28 తేడాతో ఓడించి విశ్వవిజేతగా నిలిచారు. "మన మహిళా క్రీడాకారులు కబడ్డీ ప్రపంచ కప్ గెలిచి చరిత్ర సృష్టించారు. టోర్నమెంట్ అంతటా వారి అద్భుతమైన ప్రదర్శన ప్రతి భారతీయుడి హృద యాన్ని గెలుచుకుంది" అని మోదీ పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ, గ్రేటర్ నోయిడాలో జరిగిన వరల్డ్ బాక్సింగ్ కప్ ఫైనల్స్‌లోనూ భారత బాక్సర్లు పతకాల పంట పండించారు. ఈ టోర్నమెంట్‌లో మన క్రీడాకారులు మొత్తం 20 పతకాలు సాధించారు. ఇందులో తొమ్మిది స్వర్ణాలు, ఆరు రజతాలు, ఐదు కాంస్య పతకాలు ఉన్నాయి. అయితే, ఈ విజయాలన్నింటిలోనూ అంధుల మహిళా క్రికెట్ జట్టు సాధించిన ప్రపంచ కప్ విజయం అత్యంత ప్రత్యేకమైనదని ప్రధాని మోదీ అభివర్ణించారు. టోర్నీలో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా అజేయంగా నిలిచి కప్ గెలవడం వారి అసామాన్య ప్రతిభకు నిదర్శనమని అన్నారు. ఈ విజయం తర్వాత తాను జట్టు సభ్యులను తన నివాసంలో కలుసుకున్నానని ఆయన గుర్తుచేసుకున్నారు. "మిత్రులారా, వీటన్నింటికన్నా ఎక్కువగా మన మహిళల అంధుల క్రికెట్ జట్టు ప్రపంచ కప్ గెలవడంపై చర్చ జరుగుతోంది. విశేషమేమిటంటే, ఈ టోర్నమెంట్‌లో మన జట్టు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా గెలిచింది. ఈ జట్టులోని ప్రతి క్రీడాకారిణిని చూసి దేశ ప్రజలు గర్విస్తున్నారు. కేవలం రెండు రోజుల క్రితమే నేను ఈ జట్టును ప్రధానమంత్రి నివాసంలో కలిశాను. నిజంగా, ఈ జట్టు ధైర్యం, పట్టుదల మనకు ఎంతో నేర్పుతాయి. మన క్రీడా చరిత్రలోని గొప్ప విజయాలలో ఇదొకటి. ఇది ప్రతి భారతీయుడికి స్ఫూర్తినిస్తూనే ఉంటుంది" అని ప్రధాని మోదీ భావోద్వేగంగా ప్రసంగించారు. ఈ విజయాలు భారత క్రీడాకారుల అంకితభావానికి, కఠోర శ్రమకు నిదర్శనమని ఆయన కొనియాడారు.

# గల్లీలో కుస్తీ.. ఢిల్లీలో దోస్తీ

**కాంగ్రెస్, బీజేపీలు తోడు దొంగలంటూ హరీశ్ రావు విమర్శ**

**గల్లీలో కుస్తీ, ఢిల్లీలో దోస్తీ అంటూ ఎద్దేవా**

**స్థానిక ఎన్నికల్లో ఆ రెండు పార్టీలను నిలదీయాలని పిలుపు**

హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు కాంగ్రెస్, బీజేపీలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆ రెండు పార్టీలూ తోడు దొంగలని, వారి మధ్య 'గల్లీలో కుస్తీ.. ఢిల్లీలో దోస్తీ' నడుస్తోందని ఆయన ఆరోపించారు. కల్వకుర్తికి చెందిన పలువురు బీజేపీ నేతలు, కార్యకర్తలు హైదరాబాద్?లో ఆయన నివాసంలో బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా హరీశ్ రావు ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను, హక్కులను కాపాడటంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని హరీశ్ రావు మండిపడ్డారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రజలకు బాకీ పడిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నా యకులను 'మా బాకీ పైసలు ఎప్పుడు ఇస్తారు?' అని నిలదీయాలని ప్రజ లకు పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు అన్యాయం చేస్తోందని హరీశ్ రావు ఆరోపించారు. రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నప్పటికీ, తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ కూడా తేలేకపోయారని విమర్శించారు. పక్క రాష్ట్రాలకు కేంద్రం వేల కోట్లు కేటాయిస్తుంటే, తెలంగాణకు మాత్రం మొండిచెయ్యి చూపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో కళకళలాడిన హైదరాబాద్, దాని పరిసర ప్రాంతాలు రేవంత్ రెడ్డి అనాలోచిత నిర్ణయాల వల్ల వెలవెలబోతున్నాయని, రియల్ ఎస్టేట్ రంగాన్ని కుదేలు చేశారని దుయ్యబట్టారు. గ్రామాల్లోకి వచ్చే కాంగ్రెస్, బీజేపీ నాయకులను ప్రజలు నిలదీయాలని ఆయన కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుందని హరీశ్ రావు ధీమా వ్యక్తం చేశారు.

# దిత్వా తుపాను ముప్పు... టెలికాం శాఖ ప్రత్యేక చర్యలు

**బంగాళాఖాతంలో ఏర్పడిన దిత్వా తుఫాను**

**ఏపీ, తమిళనాడు తీర ప్రాంతాలకు హెచ్చరిక**

**తుపాను వేళ టెలికాం సేవలపై కేంద్రం ప్రత్యేక దృష్టి**

**తమిళనాడులో ఇప్పటికే ముగ్గురు మృతి, పంటలకు నష్టం**

**ఏపీలోని పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ**

బంగాళాఖాతంలో ఏర్పడిన 'దిత్వా' తుపాను ఆంధ్రప్రదేశ్, తమిళనాడు తీరాల వైపు దూసుకొస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్ర టెలికాం శాఖ ముందస్తుగా అప్రమత్తమైంది. తుఫాను సమయంలో టెలికాం నెట్‌వర్క్‌లకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా 24ఐ7 పనిచేసేలా ఒక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. టెలికాం సర్వీస్ ప్రొవైడర్లతో సమన్వయం చేసుకుంటూ, జిల్లా యంత్రాంగాలు, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థలకు తక్షణ సమాచారం అందించనుంది. అన్ని టెలికాం కంపెనీలు తమ సేవలను నిరంతరాయంగా కొనసాగించాలని, జనరేటర్లకు అవసరమైన ఇంధనాన్ని, అత్యవసర పవర్ బ్యాకప్‌లను సిద్ధంగా ఉంచుకోవాలని డాట్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అలాగే, ప్రభావితమయ్యే జిల్లాల్లో సహాయక బృందాలను మోహరించాలని సూచించింది. అత్యవసర పరిస్థితుల్లో కమ్యూనికేషన్



కొనసాగేలా అన్ని నెట్‌వర్క్‌లలో ఇంట్రా సర్కిల్ రోమింగ్, సెల్ బ్రాడ్‌కాస్ట్ సేవలను కూడా పరీక్షించినట్లు కేంద్రం ఒక ప్రకటనలో తెలిపింది. ఇప్పటికే ఈ తుపాను ప్రభావంతో తమిళనాడులో వర్ష సంబంధిత ఘటనల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. డెల్టా జిల్లాల్లో సుమారు 149 పశువులు మృత్యువాత పడగా, 57,000 హెక్టార్ల వ్యవసాయ భూమి దెబ్బతింది. మరోవైపు, ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాలకు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరిక జారీ చేసింది. ఈ ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, బలమైన గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల కోసం క్షేత్రస్థాయిలో సిద్ధంగా ఉన్నాయి.

# ఇమ్రాన్ ఖాన్ బతికే ఉన్నారు... దేశం విడిచి వెళ్లేలా ఒత్తిడి చేస్తున్నారు: పీటీఐ నేత

**ఇమ్రాన్ ఖాన్ మృతిపై వస్తున్న వదంతుల్లో నిజం లేదన్న పీటీఐ సెనేటర్**

**ఆయన అదియాలా జైలులో క్షేమంగా ఉన్నారని వెల్లడి**

**ఇమ్రాన్ జనాదరణకు భయపడే ఫొటోలు విడుదల చేయడం లేదని వ్యాఖ్య**

పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ మరణించారంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఆయన పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్-ఏ-ఇన్సాఫ్ (పీటీఐ) తీవ్రంగా ఖండించింది. ఇమ్రాన్ ఖాన్ బతికే ఉన్నారని, రావల్పిండిలోని అదియాలా జైలులో క్షేమంగా ఉన్నారని పీటీఐ సెనేటర్ ఖుర్రం జీషన్ స్పష్టం చేశారు. ఇమ్రాన్‌ను దేశం విడిచి వెళ్లేలా ఒత్తిడి చేసేందుకే ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. ఏఎన్ఐ వార్తా సంస్థతో మాట్లాడిన జీషన్, "ఇమ్రాన్ ఖాన్ జనాదరణ చూసి ప్రస్తుత ప్రభుత్వం భయపడుతోంది. అందుకే ఆయన ఫొటోలు గానీ, వీడియోలు గానీ బయటకు రాకుండా జాగ్రత్త పడుతోంది. గత కొన్ని రోజులుగా ఆయన బతికే ఉన్నారని, జైలులో క్షేమంగా ఉన్నారని మాకు హామీ లభించింది" అని తెలిపారు. ఇటీవల ఆఫ్ఘనిస్థాన్‌కు చెందిన కొన్ని సోషల్ మీడియా ఖాతాల నుంచి ఇమ్రాన్ ఖాన్‌ను జైలులో హత్య చేశారంటూ వార్తలు వ్యాపించాయి. గత నెల రోజులుగా కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ, ఇమ్రాన్ ఖాన్‌ను కలిసేందుకు ఆయన కుటుంబ సభ్యులను కూడా అధికారులు అనుమతించడం లేదని జీషన్ ఆవేదన వ్యక్తం చేశారు. "ఇది పూర్తిగా మానవ హక్కుల ఉల్లంఘన. దేశం విడిచి వెళ్లి,



నిశ్శబ్దంగా ఉంటే కొన్ని రాయితీలు ఇస్తామని ప్రభుత్వం ఆయనతో ఒప్పందం చేసుకోవాలని చూస్తోంది. కానీ ఇమ్రాన్ ఖాన్ అలాంటి వాటికి ఎప్పటికీ అంగీకరించరు" అని ఆయన అన్నారు. జైలులో ఉన్నప్పటికీ ఇమ్రాన్ ప్రభావం ఏమాత్రం తగ్గలేదని, యువతలో ఆయనకు బలమైన మద్దతు ఉందని జీషన్ పేర్కొన్నారు.

# ఎన్నికల కోడ్ ను పక్కాగా అమలు చేయాలి

### యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**వలిగొండ నవంబర్ 30 అక్షరకలం:**

ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ కోడ్ ను అమలు చేయాలని,గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని,జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు.వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల,వలిగొండ నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలున్నాపై అధికారులను సంప్రదించాలని సూచించారు.నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని ఆర్వోలకు సూచించారు.నామినేషన్ దరఖాస్తులు తీసుకున్న వారి పేర్లు రిజిస్టర్లో నమోదు చేయాలని,దాఖలైన నామినేషన్లకు సంబంధించిన అఫిడవిట్లను ఏరోజుకారోజు నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తూ జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలన్నారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని అధికారులకు సూచించారు.రిజర్వేషన్లను కల్పించిన వారికి కుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన,అభ్యర్థులు కరెంట్ బ్యాంకు ఖాతా సమర్పించాల్సి ఉంటుందని,చెక్ లిస్టులను నామినేషన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.100 మీటర్ల దూరం వరకు ఎవ్వరు కూడా గుంపులుగా ఉండకూడదన్నారు.పోలీస్ అధికారులు ప్రత్యేక నిఘా పెట్టి నామినేషన్ల స్వీకరణ సజావుగా జరిగేలా చూడాలన్నారు. అధికారులందరూ కూడా ఎన్నికల నియమాలు పాటిస్తూ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా విధులు నిర్వహించాలన్నారు.ఆయన వెంట తహశీల్దార్ దశరథ,ఎంపీడీవో జలంధర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు



**మందమర్రి/ చెన్నూర్ నవంబర్ 30 అక్షర కలం ప్రతినిధి:-**

పట్టణంలో స్థానిక మార్కెట్ ప్రాంతంలోని సాయిబాబా మందిరంలో కార్మిక శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి 68వ, జన్మదినం సందర్భంగా ఆదివారం అర్చన, పూజ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోతుకు సుదర్శన్, పుల్లూరి లక్ష్మణ్ లు మాట్లాడుతూ.. వివేక్ వెంకటస్వామి ప్రత్యక్ష రాజకీయాలకు రాకముందు విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మందమర్రి పట్టణంలోని ప్రతి వార్డులలో బోర్ వెల్స్ వేయించడం జరిగిందని, ప్రతి వార్డులలో వాటర్ ట్యాంకు నిర్మించడం, ఎండాకాలంలో ప్రజలు నీటికి ఇబ్బంది పడుతున్న ప్రాంతాలలో వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయడం, స్కూలు విద్యార్థులకు బెంచీలు పంపిణీ చేయడం విశాఖ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని వివేక్ వెంకటస్వామి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చినప్పుడు ఎంపీగా తెలంగాణ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం కోసం వివేక్ వెంకటస్వామి అనేక పోరాటాలు చేసి మనకు తెలంగాణ రావడానికి కృషిచేసిన నాయకుడు వివేక్ వెంకటస్వామి మందమర్రి పట్టణంలోని ప్రతి వార్డులలో రోడ్లు డ్రైన్లకు ప్రజలు ఇబ్బంది పడద్దని ప్రతి వార్డులలో రోడ్లు డ్రైన్లు వేయించడం జరిగిందని, వివేక్ వెంకటస్వామి ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ఈ సందర్భంగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి. జమీల్ పట్టణ మహిళా అధ్యక్షురాలు గడ్డం రజిని, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు ఎండి. హాఫీజ్, సేవాదళ్ పట్టణ అధ్యక్షులు సోతుకు ఉదయ్, మంద తిరుమల్, మంకు రమేష్, పట్టణ ఉపాధ్యక్షులు ఎండి. సుకుర్, బుర్ర ఆంజనేయులు, బండి శంకర్ గౌడ్, యువజన నాయకులు మహంతు అర్జున్, మాయ తిరుపతి, నర్సోజి, ఎర్ర రాజు, కడలి శ్రీనివాసరావు, తుంగపిండి విజయ్, ఇసాక్, ఎండి. చోటే మియా, రాయబారపు కిరణ్, అందుగుల లక్ష్మణ్, విజయ్, కవిత, స్వరూప, లక్ష్మి వీరు, సామ్యూల్, ఏడుకోలా పవన్, జావిద్ ఖాన్, కూకట్లతిరుపతి, నీరటి వెంకటేష్, శివరామకృష్ణ, రాజేష్, గట్ల సారంగపాణి, షరీఫ్, లక్ష్మణ్, సురేందర్, సోదారి తిరుపతి, నూతి అంజి, మంతెన భూమయ్య, కాంగ్రెస్ నాయకులు కాకా అభిమానులు పాల్గొన్నారు.

# ధాన్యం గింజలతో మంత్రి వివేక్ వెంకటస్వామి చిత్రపటం వేసిన అభిమానులు




**చెన్నూరు నవంబర్ 30 అక్షరకలం ప్రతినిధి:-**

చెన్నూరు ఎమ్మెల్యే కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి జన్మదిన సందర్భంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చెన్నూరు టౌన్ కు చెందిన వెంగళ ఉదయ్ కుమార్, చెన్నూర్ మండలం కొమ్మేర గ్రామానికి చెందిన జనగామ పవన్ లు ధాన్యం గింజలతో మంత్రి వివేక్ వెంకటస్వామి చిత్రపటాన్ని గీసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి వివేక్ వెంకటస్వామి ఆపద లో ఆదుకునే ప్రజా నాయకుడు చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గా, మంత్రి మనకు ఉండటం చెన్నూరు ప్రజల అదృష్టమన్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.

## పట్టణ వీధి వ్యాపారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**అక్షర కలం నల్లగొండ**

నూతన అధ్యక్షుడు బొడ్డుపల్లి ధనుంజయ్ అన్నారు. ఆదివారం పెట్టివేండర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వీధి వ్యాపారులకు ప్రభుత్వం సర్వ తీసుకుని తగిన స్థలాలు కేటాయించడంతోపాటు వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం అండగా నిలవాలని అన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బొడ్డుపల్లి ధనుంజయ్, ముఖ్య సలహాదారులుగా ఎండి మోహినుద్దీన్, గౌరవ అధ్యక్షులుగా గుమ్మల మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పద్మనాభుని భరత్ కుమార్, కోశాధికారిగా దామర శీను, ఉపాధ్యక్షులుగా పులిపాటి వెంకటయ్య, సహాయ కార్యదర్శిగా కర్నాటి నారాయణ, కార్యవర్గ సభ్యులుగా కోటగిరి నరేష్, పల్లా సోమయ్య లు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఐన్ టి యూ సి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, జిల్లా జనరల్ సెక్రెటరీ జమాలుద్దీన్ లు అభినందించారు



# సీఎం రేవంత్ రెడ్డి పర్యటన పటిష్ట బందోబస్తు ఏర్పాటు: - జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్,30)**

నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి %ూ%. రేవంత్ రెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో, ఏ చిన్న లోపం లేకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టామని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. మక్తల్ లోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర వసతి గృహంలో వివిధ జిల్లాలో నుండి వచ్చిన పోలీసులకు, జిల్లా పోలీసులకు అదనపు ఎస్పీలు ...03, డీఎస్పీ...04, సిఐ లు...31, ఎస్ఐ లు...85, ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్స్ లు...145, కానిస్టేబుల్స్, మహిళా పోలీసులు, హెూమ్ గార్డ్ ఆఫీసర్ లు మరియు 04 టిఎస్ఎస్పి ప్లాటున్స్ మొత్తం 800 మంది పోలీసు అధికారులు సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. సీఎం గారి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా బందోబస్తును 12 సెక్టార్లుగా విభజించి, ఆయా సెక్టార్లకు అదనపు ఎస్పీలు, డీఎస్పీలు ఇన్చార్జీలుగా నియమించామని, భద్రతపై నిశితంగా, సమన్వయంతో పని చేయాలని సీనియర్ అధికారులను బాధ్యతల్లో ఉంచినట్లు పేర్కొన్నారు. ప్రత్యేక భద్రతా బృందాలు %-% క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తాయని అన్నారు. ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకుని హెలిపాడ్ నుండి కాన్వాయ్ లో పబ్లిక్ మీటింగ్ కి వచ్చే వరకు బందోబస్తును రోడ్ ఓపెనింగ్ పార్టీలు, రోఫ్ పార్టీలు, పెట్రోలింగ్ టీములు, ట్రాఫిక్ డైవర్షన్, పికెటింగ్, రూఫ్ టఫ్ సెంట్రి లు, బాంబ్ స్క్వాడ్ %డ% డాగ్ స్క్వాడ్ టీములు, క్విక్ రెస్పాన్స్ టీములు, పార్కింగ్ బందోబస్తును ఏర్పాటు చేశామని ఎవరికి ఎక్కడ డ్యూటీ లు వేస్తే అక్కడ అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులను గమనిస్తే వెంటనే పై అధికారులకు నివేదించాలని ఎస్పీ అన్నారు. పోలీసులకు మంచి నీళ్ళు, బోజన సదుపాయాలు అన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, బయటి నుండి వచ్చిన పోలీసులకు వసతి సౌకర్యం కల్పించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.



ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన అత్యంత ప్రాధాన్యత కలిగినది అని ప్రతి పోలీస్ అధికారి%-%సిబ్బంది తమకు కేటాయించిన బాధ్యతలను పక్కాగా, అప్రమత్తంగా నిర్వర్తించాలి సూచించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, భద్రతా లోపం లేకుండా, రూట్ మానిటరింగ్ అధికారులు చూసుకోవాలని, ట్రాఫిక్ నియంత్రణను సమర్థవంతంగా నిర్వహించాలి అని సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎండీ రియాజ్, రాజారత్నం, డీఎస్పీ ఎన్. లింగయ్య, మహేష్, సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టపడి చదివితే లక్ష్యసాధన సులభతరం

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య





**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 30:**



విద్యార్థులు ఇష్టపడి చదివితే ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించడం సులభతరం అవుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని షెడ్యూల్డ్ కులముల బాలికల కళాశాల, సంక్షేమ వసతి గృహాన్ని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ తో కలిసి సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు తాము ఎంచుకున్న కోర్సులను ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని తెలిపారు. ప్రభుత్వం విద్యావ్యవస్థను బలోపేతం చేస్తూ, విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుత ప్రపంచంలో భారత్ దేశంలో మాత్రమే నైపుణ్యాలతో కూడిన యువత అందుబాటులో ఉందని, విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించి మంచి స్థానాల్లో స్థిరపడాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు చలికాలం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కె ధర్మానంద్ గౌడ్, వసతి గృహ సంక్షేమ అధికారి డి చందన, విద్యార్థినులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి భగవత్ గీత పోటీలలో రెండవ బహుమతి సాధించిన శ్రీవాణి హై స్కూల్ విద్యార్థిని కృష్ణవేణి:

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 30)**

మరికల్: హైదరాబాద్ లో భజరంగ్ దళ్ - విశ్వహిందూ పరిషత్ వారి ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి భగవత్ గీతా కంఠస్థ పోటీలలో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన శ్రీవాణి పాఠశాల విద్యార్థులు. రాష్ట్ర ఉన్నత స్థాయిలో కృష్ణవేణి రెండవ స్థానం నిలవడం మరికల్ మండల కేంద్రానికి గర్వకారణం.గతంలో కూడా తెలియచేసినట్టు శ్రీవాణి హై స్కూల్ పాఠశాలలో ఆధునిక విద్యతో పాటు ఆధ్యాత్మిక విద్యను కూడా అందిస్తున్న మరికల్ మండల పాఠశాల అని మరోసారి రాష్ట్రస్థాయిలో రెండవ బహుమతి సాధించి నిరూపించుకోవడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపల్ వినతమ్మ అన్నారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం పూర్ణిమ వెంకటేశ్వర్లు మరియు ప్రిన్సిపాల్ వినీతమ్మ , ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియచేయడం జరిగింది.



# ట్రస్మా నల్గొండ పట్టణ జనరల్ బాడీ సమావేశం స్థానిక చర్లపల్లి లోని విపస్య స్కూల్ లో నిర్వహించారు.








**నల్లగొండ, అక్షర కలం**

మాజీ పట్టణ అధ్యక్షుడు పోలోజు నాగేందర్ అధ్యక్షతన ఆదివారం జరిగిన సమావేశంలో ట్రస్మా రాష్ట్ర కోశాధికారి పట్టోల్ల రాఘవేంద్ర రెడ్డి గారు, జిల్లా అధ్యక్షుడు ముక్కముల రామ్మోహన్ ఆధ్వర్యంలో పట్టణ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.గౌరవ సభ్యుల మద్దతుతో,నూతన పట్టణ అధ్యక్షుడిగానింబారి రమేష్ రెడ్డి,జనరల్ సెక్రటరీగా,మహ్మద్ ఫయాజ్ ట్రెజరర్గామదాను భరన్ గౌరవ అధ్యక్షుడుగా మాసిన జానా రెడ్డి మిగతా కార్యవర్గ సభ్యులనూ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం ఇచ్చే ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కార్యవర్గాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ వ్యవహర్తలు జి. సత్యనారాయణ రెడ్డి , ఏ. శ్యామ్ సుందర్ రెడ్డి , విష్ణు వర్ధన్ రెడ్డి, యాదయ్య, జోసెఫ్, మరియు పట్టణం లోని వివిధ పాఠశాలల వ్యవహర్తలు పాల్గొన్నారు.

# గుంట శ్రీశైలం ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి వివేక్ జన్మదిన వేడుకలు

### పేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ



**అక్షర కలం, మందమర్రి నవంబర్ 30:**

రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు ఆదివారం పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని నార్లపూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు, కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు గుంట శ్రీశైలం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి వేడుకలు నిర్వహించి, అనంతరం గ్రామంలోని పేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ, మంత్రి వివేక్ నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖంగా జీవించాలని, ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. వివేక్ వెంకటస్వామిపై దేవుని ఆశీస్సులు, ప్రజల ఆశీస్సులు నిండుగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగిడి రాంరెడ్డి, అంకం రాజ్ కుమార్, చేగుంట శంకరన్న, కత్తి రమేష్, బూనేని రాజ్ కుమార్, గ్రామస్తులు, మహిళలు, పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# రాజకీయ పార్టీల నిబద్ధతకు పరీక్ష !

రాజకీయాల్లో సంకల్ప బలం ముఖ్యం. తమతో పాటు బడుగుబలహీన వర్గాలను ముందుకు తీసుకుని వెళ్దామన్న ప్రయత్నం చేయాలి. ఎంతసేపు వారే పల్లకి మోయాలన్న ఫ్యూడల్ భావాలను వీడాలి. పల్లకి ఎక్కే అవకాశం వారికి కూడా కల్పించాలి. వారినీ సానబెట్టి రాటదేలేలా చేయాలి. స్థానిక ఎన్నికల్లో 42 శాతం బిసి రిజర్వేషన్ల అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. ఇదే అదనుగా కాంగ్రెసేతర పార్టీలు కాంగ్రెస్‌ను తిట్టిపోస్తూ రాజకీయంగా లబ్దిపొందాలని చూస్తున్నాయి. నిజానికి రాజకీయంగా లబ్ది పొందాలంటే ఆయా వర్గాల్లో పట్టును సాధించాలి. అందుకు పార్టీ పరంగా ఆయా వర్గాలను ముందుకు తీసుకుని వెళ్లాలి. హైకోర్టు తీర్పు తరవాత గత్యంతరం లేని పరిస్థితు ల్లో ప్రభుత్వం పాతపద్దతిలోనే స్థానిక ఎన్నికలకు సిద్దం అయ్యింది. ఇది ఆహ్వానించదగ్గ విషయం. రిజర్వేషన్లు ఉంటేనే బిసిలను, ఎస్సీ,ఎస్టీలను ఆదరించడం కాదు...లేకున్నా వారికి రాజకీయంగా ప్రవేశం కల్పించాలి. ఇప్పుడు రాజకీయ పార్టీలు అదేపనిగా పాత వ్యవహారాలను తవ్వుతూ పోకుండా తమ పార్టీ పరంగా బిసిలు, ఎస్సీలు, ఎస్టీలను రాజకీయింగా పైకి తీసుకుని వచ్చే ప్రయత్నాలు చేయాలి. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టగానే ఎందరో ఎస్సీలు, ఎస్టీలు, బిసిలకు టిక్కెట్లు ఇచ్చి రాజకీయంగా వారికి అండగా నిలిచారు. అనామకులు ఎందరో రాజకీయంగా తెరపైకి చ్చారు. గుంటూరులో కాంగ్రెస్ దిగ్గజం ఆచార్య ఎన్‌జి రంగా లాంటి వారు అనామకుడి చేతిలో ఓటమి చెందారు. అలా ఆనాడు ఎన్టీఆర్ సృష్టించిన ప్రభంజనంలో మహామహులు ఓటమి చెందారు. కొత్త తరం రాజకీయాల్లోకి వచ్చింది. అలా రాజకీయాల్లోకి వచ్చి నిలదొక్కుకున్న వారు నిలదొక్కుకున్నారు. ఆ తరవాత అదే ఒరవడి సాగింది. ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బడుగు, బలహీనవర్గాల రాజకీయ ప్రవేశాలకు నాంది పలికింది. కుల ప్రాతిపదికను మొదటి కమిషన్ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తే, కులాన్ని ఒక సూచికగా తీసుకోవాలని ఉన్నత న్యాయస్థానం మండల్ కమిషన్ తీర్పులో స్పష్టం చేసింది. 1992లో ఇందిరా సహాని కేసులో సుప్రీంకోర్టు మొత్తం రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదని ఇచ్చిన తీర్పు ఫలితంగా తమిళనాడు సహా ఎన్నో రాష్ట్రాల్లో ప్రతిష్టంభన ఏర్పడింది. చివరికి ఇందిరా సహాని కేసు కూడా పరీక్ష ఎదుర్కొనక తప్పలేదు. తమిళనాడు 69శాతం రిజర్వేషన్లు కల్పించినప్పటికీ సుప్రీంకోర్టు విధించిన పరిధి వల్ల సందిగ్ధత ఏర్పడింది. దీంతో అసెంబ్లీలో ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చి, 69శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేట్టు, సుప్రీంకోర్టు విధించిన 50శాతం పరిధి నుండి రక్షణ పొందడానికి రాజ్యాంగం 9వ షెడ్యూల్లో చేర్చేట్టుగా అప్పటి ముఖ్యమంత్రి జయలలిత పావులు కదిపారు. అయితే ఇదంతా అసెంబ్లీ, పార్లమెంట్ వ్యవహారాల్లో పోరాడాల్సిన అంశం. అప్పటి వరకు ఈ వర్గాలను దూరం చేసుకోవడం తగదు. నిజానికి ఈ వర్గాలను దగ్గరకు చేసుకునేందుకు ఇదో మహత్తర అవకాశంగా రాజకీయ పార్టీలు భావించాలి. సర్పంచ్ పదవి అన్నది ఎవరైనా రాజకీయంగా ఎదగడానికి పరమపద సోపానం లాంటిది. యువతను రాజకీయాల్లో ఆహ్వానిం చేందుకు, గ్రామాలను అభివృద్ధిలో నిలిపేందుకు ఇదో మంచి అవకాశం. అధికార కాంగ్రెస్ సహా అన్ని పార్టీలు సర్పంచ్ ఎన్నికల్లో వివిధ కులవర్గాలకు చెందిన సమర్థులైన యువతను నిలపాలి. చదువున్న వారికి ప్రాధాన్యం ఇవ్వాలి.



నిజాయితీ రాజకీయాలను ప్రోత్సహించాలి. అందుకు రిజర్వేషన్లు లేనిచోట్ల ఎస్సీ,ఎస్టీ, బిసి వర్గాలను నిలబెట్టాలి. వారంతా రాజకీయంగా ఎదగడానికి అవకాశం వస్తుంది.దీంతో రాజకీయాల్లో కొత్తనీరు రావడానికి ప్రాతిపదిక వస్తుంది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం పాత రిజర్వేషన్లతోనే పంచాయతీ ఎన్నికలను నిర్వహించక తప్పడం లేదు. మరొకవైపు శాసనసభలో చేసిన తీర్మానాలకు కట్టుబడి, 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకు రక్షణ కల్పించేలా 9వ షెడ్యూల్‌ను ఆశ్రయించాలనే ఉద్యమం కొనసాగుతోంది. ఈ విషయంలో ప్రచారం వేగంగా మారుమూల ప్రాంతాల ప్రజలకు కూడా చేరింది. గ్రామాల్లో కూడా ఇప్పుడిప్పుడే యువత రాజకీయాల వైపు మొగ్గుచూపుతోంది. ఎంతకాలం వృద్ధ జంబుకాలే పార్టీల్లో వేలాడకుండా కొత్తతరాన్ని ఆహ్వానించాలి. సమాజంలో అట్టడుగుస్థాయి వర్గాలను వెతికి పట్టుకుని, వారిని రాజకీయాల్లో ముందుకు తీసుకుని రావాలి. ఎంతకాలం వారిని కేవలం కార్యకర్తలుగానే ఉపయోగించకునే దౌర్భాగ్యం నుంచి బయటపడి నవతరం నాయకత్వం అవతరించే దిశగా నేడు పార్టీలు అడుగులు వేయాలి. పార్టీపరంగా వారికి అండదండలు కల్పించాలి. సవాళ్లను ఎదుర్కోవడానికి నిరంతర అవగాహన కల్పించాలి. వారిని రాజకీయాల్లో రాటుదేలేలా చేయాలి. విద్యార్థి ఉద్యమాలతో రాటుదేలిన వారిని ముందుకు దింపాలి. ఇందుకు పార్టీపరంగా సమైక్య పోరాటం అనివార్యంగా గుర్తించాలి. తెలంగాణ శాసనసభలో చేసిన ఏకగ్రీవ తీర్మాణాలకు అనుగుణంగా అన్ని రాజకీయ పార్టీలు 42శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలిపాయి. అదే స్ఫూర్తితో బీసీ సభ్యులను ఇప్పుడు గెలిపించుకోవాలి. పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ ఎన్నికకు పార్టీ గుర్తు ఉండదన్న నెపంతో వీరిని పక్కన పెట్టాలని చూస్తే అసెంబ్లీ తీర్మానాలకు విలువ ఉండదు. అందువల్ల అన్ని పార్టీలు ఈ విషయంలో తీవ్రంగా ఆలోచన చేసి, రిజర్వేషన్లు లేనిచోట్ల వివిధ వర్గాల అభ్యర్థులను నిలబెట్టి ముందుకు నడిపించాలి. రాజకీయాలలో ప్రతి ఒక్కరూ ఓటు వేసే విధంగా మనకు సమానత్వం ఉంది. కానీ సామాజిక, ఆర్థిక జీవితంలో మనకు అసమానతలు అనేకం ఉన్నాయి. ప్రధానంగా రాజకీయాల్లో పదవుల పందేరంలో ఇప్పటికీ అంగ్రవర్గాలదే పైచేయిగా ఉంటోంది. మనం ఈ వైరుధ్యాన్ని వీలైనంత త్వరగా తొలగించాలి. లేకుంటే అసమానతలు ఎదుర్కొంటున్న వారిలో ఆవేశం కట్టలు తెంచుకుంటే, అజమాయిషీ చెలాయిస్తున్న వారు అడుసులో కూరుకు పోతారు. ఎంతో కష్టపడి నిర్మించిన రాజకీయ ప్రజాస్వామ్య నిర్మాణాన్ని బలోపేతం చేయాలంటే అసమానతలు అన్నవి తొలగించుకుంటూ పోవాలి. అందుకు రిజర్వేషన్లే ప్రాతిపదిక కానవసరం లేదు. రాజకీయ సంకల్పం ఉంటే ఇది సాధ్యం అవుతుంది. ఉన్నత వర్గాల వారికి చట్టసభల్లో స్థానాలు తగ్గించి, బీసీ వర్గాలకు స్థానాలు పెంచడం వల్ల సామాజిక సామరస్యత వస్తుంది. ఇప్పుడు రిజర్వేషన్ల కోసం కొట్లాడుతున్న బీసీ నాయకులను ఎన్నికలలో గెలిపించిన చరిత్రను లిఖించినవారు అవుతారు.

## పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు దారుణం

**హైదరాబాద్,**

కోనసీమపై తెలంగాణ నాయకుల దిష్టి పడిందని ఎపి డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అనడం తప్పు మాత్రమే కాదు, దారుణమని మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి వ్యాఖ్యానించారు. పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఎప్పుడూ మేము ఆంధ్రప్రదేశ్ సంక్షేమానికే మద్దతు ఇచ్చామని, రెండు రాష్ట్రాలు సౌహార్దంతో అభివృద్ధి చెందాలని కోరుకుంటామన్నారు. కానీ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర విభజన అడ్డుపడిందంటే మాత్రం ఊరుకోమన్నారు. పవన్ కళ్యాణ్ వెంటనే భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల గురించి, తెలంగాణ ప్రాంతం గురించి తప్పుగా మాట్లాడితే సహించబోమని స్పష్టం చేశారు. తెలంగాణలో ఆంధ్ర కాంట్రాక్టర్లు కోట్లు రూపాయల స్కామ్ చేసిన సందర్భాలు ఉన్నాయని, రాబోయే రోజుల్లో వారి భరతం పడతామని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి హెచ్చరించారు. పవన్ కళ్యాణ్‌కు తెలంగాణలో అభిమానులు ఉన్నారని, ఆయన సినిమాలను తెలంగాణ ప్రజలు ఎప్పుడూ బహిష్కరించ లేదని గుర్తుచేశారు. ప్రజల మధ్య విభేదాలు రేకెత్తించే వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని సూచించారు.

## ఆత్మత్యాగం చేసిన వారికన్నా మీరు గొప్పా?

**శ్రీకాంతచారి ఆత్మత్యాగం గుర్తుకు రావడం లేదు**

**గద్దర్, కోదండరాం, అందె శ్రీ, గూడ అంజయ్యలను ఎందుకు విస్మరించారు**

**కెటిఆర్ వ్యాఖ్యలను గట్టిగా తిప్పికొట్టిన ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్**

**హైదరాబాద్,**

తెలంగాణ సాధనలో అమరవీరుల త్యాగాల కంటే కేసీఆర్ దీక్షను పెద్దదని చెప్పుకోవడం సరైందా అని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ప్రశ్నించారు. కేసీఆర్ చేసిన దీక్ష నిజంగా ఎలా జరిగిందో ప్రజలందరికీ తెలుసని, ఆ దీక్షను మహోన్నతంగా చూపించడానికి బీఆర్ఎస్ ప్రయత్నం చేయడం దారుణమని వ్యాఖ్యానించారు. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన శ్రీకాంతాచారి, యాదయ్య, ఇషాన్ రెడ్డి, కానిస్టేబుల్ కిష్టయ్య వంటి అమరవీరుల త్యాగాలు ఎంత గొప్పవో గుర్తు చేశారు. అలాంటి త్యాగాలను పక్కన పెట్టి కేసీఆర్ దీక్షను ప్రోత్సహించడం బీఆర్ఎస్ నాయకుల రాజకీయ నాటకమని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులకు చూపుతున్న గౌరవం ప్రత్యేకమని, కేసీఆర్ మాత్రం ఉద్యమకారులను జైల్లో పెట్టిన చరిత్ర కలిగి ఉన్నాడని దయాకర్ అన్నారు. తెలంగాణ ప్రజల రుణం తీర్చుకునే పనిలో రేవంత్ రెడ్డి ఉన్నారని, ఆయన పాలన మానవతా స్ఫూర్తిని ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కేసీఆర్ దీక్షపై విమర్శలు చేస్తే కేటీఆర్ ఎందుకు అంత అసహనం చూపుతున్నాడని దయాకర్ ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో పనిచేసిన కాలంలో తెలంగాణ కోసం చిన్నారెడ్డి సంతకాల సేకరణలో మహేష్ గౌడ్ కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. సాగరహారం రోజున కేసీఆర్, కేటీఆర్ ఎక్కడ ఉన్నారని కూడా ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకత్వంపై దయాకర్ ఘాటు వ్యాఖ్యలు చేస్తూ.. కాంగ్రెస్ విలీనానికి కేసీఆర్ అవకాశవాద రాజకీయాల వల్లే అడ్డుపడ్డాడని, మిలియన్ మార్చ్‌ను కూడా వ్యతిరేకించాడని తెలిపారు. గద్దర్, కోదండరాం, అందె శ్రీ, గూడ అంజయ్య వంటి ఉద్యమకారులు కేసీఆర్‌కు నచ్చరని అన్నారు. ఉద్యమ సమయంలో మరణించిన శ్రీకాంతాచారిని బీఆర్ఎస్ గుర్తు చేసుకోవడం లేదని ఎత్తి చూపారు. సోనియా గాంధీ వల్లే తెలంగాణ ఏర్పడిందని కేసీఆర్ అనేకసార్లు చెప్పినా, అదే సోనియా గాంధీని తర్వాత అవమానించడం అతని స్వభావానికి నిదర్శనమని దయాకర్ చెప్పారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను చంపడానికి కేసీఆర్ ప్రయత్నించాడని ఆరోపించారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యి సోనియా గాంధీకి తెలంగాణ బహుమతి ఇచ్చారని, బీఆర్ఎస్‌గా మారిన రోజే కేసీఆర్ పార్టీలో తెలంగాణ ఆత్మ చనిపోయిందని విమర్శించారు. అందె శ్రీ అంత్యక్రియల సందర్భంగా రేవంత్ రెడ్డి చూపిన మానవత్వం అందరిని ఆకట్టుకుందని అన్నారు. కేటీఆర్ రాజీవ్ గాంధీపై వ్యాఖ్యలు చేస్తే సహించబోమని దయాకర్ హెచ్చరించారు. ప్రస్తుతం బీఆర్ఎస్‌లో 420 ముద్ర వేసుకున్న నాయకులు మాత్రమే మిగిలారని, సర్పంచ్ ఎన్నికల్లో సెంటిమెంట్ కోసం హడావిడి చేస్తున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమం పేరిట రాష్ట్రాన్ని దోచుకున్నవారు బీఆర్ఎస్ నాయకులేనని వ్యాఖ్యానించారు.

## తదుపరి సిఎస్‌గా సాయిప్రసాద్

**అమరావతి**

ఏపీ నూతన సీఎస్‌గా జి.సాయిప్రసాద్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. 2026 మార్చి ఒకటో తేదీ నుంచి సాయిప్రసాద్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు సాధారణ పరిపాలనా శాఖ పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత సీఎస్ కె. విజయానంద్ పదవీకాలాన్ని మరో మూడు నెలల పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది సర్కార్. ఈ మేరకు జీవో నంబర్ 2230ను విడుదల చేసింది ప్రభుత్వం. మరోవైపు.. పదిమంది డిప్యూటీ కలెక్టర్‌లకు పోస్టింగ్‌లు ఇస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు జీవో ఆర్టీ నెంబర్ 2228 జారీ చేశారు సీఎస్ విజయానంద్.

## సతీష్ హత్యవెనుక భూమన కరుణాకర్ రెడ్డి పాత్ర

**పరకామణి కేసులో దుష్టచతుష్టయం జైలుకెళ్లడం ఖాయం**

**స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి**

**తిరుపతి,**

పరకామణి కేసులో ఫిర్యాదుదారుడు సతీష్ హత్యవెనుక భూమన కరుణాకర్ రెడ్డి పాత్ర ఉందని... నిజాలు బయటకు రాకూడదనే అతన్ని హత్య చేశారని టీడీపీ నేత, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి ఆరోపించారు. అతి త్వరలోనే ఘోరానికి పాల్పడిన దుష్టచతుష్టయం జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. 'భూమన నువ్వు నైలు నదిలో ఉన్న మొసళ్లను కాదు... జైలు సెల్‌లో దోమలను, సెల్‌లోని గోడలకు ఉన్న బల్లులను లెక్కిస్తువులే సిద్ధంగా ఉండు' అంటూ పట్టాభి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తిరుమల పరకామణి కేసుకు సంబంధించి పట్టాభి సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. పరకామణి కేసు రాజీ తీర్మానం జరిగిన పాలకమండలి సమావేశంలో ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పక్కన కూర్చుని ఉన్న భూమన కరుణాకర్ రెడ్డి ఫోటోను ఈ సందర్భంగా పట్టాభి బయటపెట్టారు. నిజమైన దుష్ట చతుష్టయం వైవీ సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి, చెవిరెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డిలే అంటూ కామెంట్స్ చేశారు. చోరీ బయటపడిన ఏప్రిల్ 19 నుంచే ఆ కేసును నీరు గార్చటానికి వీరందరూ పూనుకున్నారని ఆరోపించారు. అందుకే కేసు పెట్టేప్పుడే 379, 381 మాత్రమే పెట్టారని.. సెక్షన్ 409ని ఉద్దేశపూర్వకంగా పెట్టలేదని మండిపడ్డారు. జగన్ మోహన్ రెడ్డికి, వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడైన తిరుమల వన్ టౌన్ సీఐ కీలక పాత్ర పోషించారని ఆరోపించారు. ఏప్రిల్ 29న దొంగతనం బయటపడితే... మే 12న, మే 18న ఆస్తులు రాయించుకున్నారని... మే 30న చార్జిషీట్ వేశారన్నారు. జూన్ 19న టీటీడీ పాలకమండలి సమావేశంలో టేబుల్ అజెండాగా పెట్టారని ఆయన తెలిపారు. చార్జిషీట్ వేయక ముందే ఆస్తులు ఎలా రాయించు కుంటారని ప్రశ్నించారు. పరకామణి చోరీ వెనుక వీరు లేకపోతే... ఇంత త్వరత్వరగా ఎందుకు స్పందించారని నిలదీశారు. టీటీడీ రూల్ నెంబర్ 159 ప్రకారం ఆస్తులు రాయించుకోవాలంటే 30 రోజుల ముందు పత్రికల్లో ప్రకటన ఇవ్వాలని... అలా ఏమీ జరగలేదని చెప్పుకొచ్చారు. టీటీడీ ఛైర్మన్‌గా భూమన కరుణాకర్ రెడ్డి అయిన వెంటనే లోక్ అదాలత్‌లో రాజీకి తీర్మానం చేశారని పట్టాభి అన్నారు. అలాగే.. భూమన కరుణాకర్ రెడ్డి, భూమన అభినయ్ రెడ్డి ఆస్తులు 2004లో తుడా ఛైర్మన్, 2006లో టీటీడీ ఛైర్మన్ కాక ముందు ఎంత? ఆ తరువాత ఎంత అనే వివరాలను మీడియా సమావేశంలో పట్టాభి వెల్లడించారు. 2004కు ముందు రెండు చిన్న ప్లాట్లు ఉన్న భూమన కరుణాకర్ రెడ్డికి ఆ తరువాత కోట్ల రూపాయలు విలువ చేసే ఎకరాలకు ఎకరాలు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. భూమన కరుణాకర్ రెడ్డి, అభియనయ్ రెడ్డిల ఎన్నికల అఫిడవిట్‌లో ఆస్తులు కొన్న సంవత్సరాలను చూడమంటూ మీడియాకు చూపించారు. అబద్దాలను తడబడకుండా చెప్పే వైసీపీ స్కూళ్లకు ప్రిన్సిపాల్ జగన్ మోహన్ రెడ్డి అని... ఆయన శిక్షణలో వీరంతా తడబడకుండా అబద్దాలు చెప్పటంలో దిట్టలు అయ్యారంటూ ఎద్దేవా చేశారు.

## విశాఖ హోటళ్లలో దారుణం

**నాసిరకం, పాచిపోయిన ఫుడ్ సరఫరా**

**అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అధికారుల హెచ్చరిక**

**విశాఖపట్టణం**

పర్యాటక నగరంగా పేరుగాంచిన విశాఖపట్నంలో కొన్ని హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులు కస్టమర్ల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. పేరుకు మాత్రమే హంగులతో ఆకర్షిస్తూ, లోపల మాత్రం రోజుల తరబడి నిల్వ ఉంచిన పాచిపోయిన ఆహారాన్ని వేడి చేసి వడ్డిస్తున్నారు. రుచి కోసం రకరకాల రంగులు, హానికరమైన రసాయనాలు కలుపుతూ ప్రజల జీవితాలను ప్రమాదంలోకి నెడుతున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎన్నిసార్లు తనిఖీలు చేపట్టినా యాజమాన్యాల తీరు మారకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఇలాంటి హోటళ్ల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. తాము తినే పదార్థాలు తాజావా కాదా అని నిర్ధారించుకోవాలని హచ్చరించారు. నగరంలో హోటళ్ల అరాచకం రోజురోజుకూ పెరిగిపోతున్న నేపథ్యంలో, ఆహార భద్రతా ప్రమాణాల శాఖ అధికారులు మెరుపు దాడులు నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీల్లో అధికారులకు కళ్లు బైర్లు కమ్మే దృశ్యాలు దర్శనమిస్తున్నాయి. దాదాపు ఏ రెస్టారెంట్ చూసినా కల్తీగా మారిపోయింది.ఈ ఏడాది ఆగస్టు నెలలో జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన విస్తృత తనిఖీల్లో 40 హోటళ్లు, రెస్టారెంట్లలో కిలోల కొద్దీ నిల్వ ఆహార పదార్థాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ముఖ్యంగా 17 హోటళ్లలో అత్యంత దారుణ స్థితిలో ఉన్న ఆహారాన్ని గుర్తించి, వాటిపై కేసులు నమోదు చేశారు. అక్కయ్యపాలెంలోని నరసింహ నగర్ లో ముంతాజ్ హోటల్ ఈ ఏడాది జూన్ నెలలో జరిపిన తనిఖీల్లో ఇక్కడ కుళ్లిపోయిన కోడిగుడ్లు, చికెన్, చేప, రొయ్య వంటకాలను గుర్తించారు. హోటల్‌పై కేసు కూడా నమోదు చేశారు. అలాగే, ఏంవీపీ కాలనీలో గల ఆహా ఏమి రుచులు రెస్టారెంట్ లో ఆగస్టు 22న జరిపిన దాడుల్లో ఈ రెస్టారెంట్లో నాలుగైదు రోజులకు మించి నిల్వ ఉన్న 85 కిలోల చికెన్, మటన్, రొయ్యలు, చేపలను అధికారులు గుర్తించారు.మరో హోట్ సెలబ్రేషన్స్ పై తనిఖీ చేయగా నిల్వ ఉంచిన బిర్యానీ లభించింది. అలాగే, నగరంలో దాదాపు 1000 వరకు హోటళ్లు, రెస్టారెంట్లలో ఉన్న ఎక్కడ తనిఖీ చేసినా నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు దొరకడంపై ఫుడ్ సేఫ్టీ అధికారులు కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ హోటల్స్ తీరు మారడం లేదు. రోజుల తరబడి నిల్వ చేసిన ఆహార పదార్థాలను తినడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

## వైసిపి విధ్వంసక ధోరణితో రైతుల మృతి

**విశాఖ ప్యాలెస్ కట్టుకుని ఊరేగాలనుకున్న జగన్**

**మూడు రాజధానుల డ్రామాతో ఒక్క ఇటుకా పేర్చలేదు**

**కార్యక్రమంలో మంత్రి లోకేశ్ విమర్శలు**

**అమరావతి**

దేవతల రాజధాని.. రైతుల త్యాగం.. అమరావతి అని మంత్రి నారా లోకేష్ అన్నారు. అమరావతిలో బ్యాంకుల కార్యాలయాల నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం విధ్వంసం చేయాలని చూసిందని ఆరోపించారు. మూడు రాజధానులని చెప్పి ఒక్క ఇటుక కూడా వేయలేదని విమర్శించారు. ఒక్క వ్యక్తి నివాసానికి రూ.700 కోట్లు పెట్టి విశాఖలో ప్యాలెస్ కట్టారని ఎద్దేవా చేశారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా జై అమరావతి నినాదంతో ముందుకెళ్లామన్నారు. ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని అని ఆనాడు పోరాటం చేశామన్నారు. జై అమరావతి అన్నందుకు రైతులపై కేసులు పెట్టారు అని తెలిపారు. 1631 రోజులు అమరావతి ఉద్యమం నడిచింది. 270 మంది రైతులు ప్రాణాలు కోల్పోవడం చూశాం. సుమారుగా 3 వేల మంది రైతులపై ఆనాడు కేసులు పెట్టారు. రాజధాని కోసం స్వచ్ఛందంగా రైతులు భూములు ఇచ్చారు. కూటమి ప్రభుత్వంలో అమరావతి పనులు వేగంగా సాగుతున్నాయి. స్త్రీ శక్తి అంటే నాకు గుర్తొచ్చే మొదటి వ్యక్తి నిర్మలా సీతారామన్. ఆమె పార్లమెంటులో ప్రతిపక్ష సభ్యులకు సరైన సమాధానం చెబుతారు. వరుసగా 8 కేంద్ర బడ్జెట్‌లు ప్రవేశపెట్టారు. ఆమె జీవితం మనకు ఒక పాఠం అని లోకేశ్ అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మళ్లీ పనులు పునఃప్రారంభించి జెట్ స్పీడ్ లో నిర్మాణాలు జరుగుతున్నాయి. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సింప్లిసిటీకి హ్యాట్సాఫ్ మంగళగిరి చేనేత వస్త్రాలను ధరించి ప్రమోట్ చేసినందుకు ఆమెకు ధన్యవాదాలు. ఏపీ ఏ సాయం కోరినా ఆర్థిక మంత్రి సహకారం అందిస్తున్నారు. పోలవరం, అమరావతి రాజధాని నిర్మాణానికి నిధులు ఇవ్వటంతో పాటు విశాఖ స్టీల్ ప్లాంట్ ను కూడా ఆదుకున్నారు. భారత్ లో అతిపెద్ద డేటా సెంటర్ గూగుల్ విశాఖకు వస్తోంది. దీనికి అండగా ఆమె నిలిచారు.15 బ్యాంకులు, బీమా కంపెనీలు రూ.1334 కోట్లతో తమ ప్రధాన కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నాయి. రాజధానిలోన్ని ÷నాన్షియల్ డిస్టిక్ట్రలోని బ్యాంక్ స్ట్రీట్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా లావాదేవీలకు ఈ కార్యాలయాలు పనిచేస్తాయని చెప్పుకొచ్చారు.

## ఐసియూలో ఉన్న రాష్టరానికి కేంద్రం ఆక్సిజన్

**అమ్మలాగే ఆర్థిక మంత్రి అవసరం మేరకు కేటాయింపులు**

**చంద్రబాబు కాఠిన్యం కూడా అభివృద్ధికి దోహదం**

**ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడి**

**అమరావతి,**

రాజధాని బ్యాకుల శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ..గత పాలకుల వల్ల ఐసీయూలో ఉన్న రాష్ట్రాన్ని ఆదుకునేందుకు కేంద్రం ఆక్సిజన్ అందించిందన్నారు. దీనికి రాష్ట్ర ప్రజల తరపున కేంద్రానికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాం.బ్యాంకుల ప్రధాన కార్యాలయాలతో దేశ ఆర్థిక వ్యవస్థ అంతా ఏపీకి వచ్చినట్టు ఉంది. ఆర్థిక వనరుల విషయంలో ఆమె కాస్త కఠినంగానే ఉంటారు. మన ఇంట్లో అమ్మలాగే ఎప్పుడు ఏది అవసరమో, అప్పుడే నిధులు ఇస్తారు. ఇంత పెద్ద భారతదేశంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థను నిర్వహించటం మాటలు కాదు. మా రాజకీయ హెడ్ మాస్టర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ఫలితాలు సాధించే విషయంలో కఠినంగానే ఉంటారు. అందుకే ప్రతిఫలాలు ప్రజలకు అందిస్తున్నారని పయ్యావుల అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ కు ఇంధనం-ధనమే. వందేభారత్ రైళ్లు, డిఫెన్స్ సెక్టార్, విద్య, వైద్య రంగాల్లో నిధుల కేటాయింపు పెరుగుతోంది.దేశం గుర్తు పెట్టుకునేలా కేంద్ర ఆర్థిక మంత్రి సేవలు అందిస్తున్నారు.జీఎస్టీ సంస్కరణల ప్రకటించినప్పుడు అత్యంత వేగంగా దానిని దేశవ్యాప్తంగా అమలు చేయటం ఆశ్చర్యపరిచింది.పోలవరం, అమరావతి రాజధాని నిర్మాణానికి, విశాఖ ఉక్కుకు ఆర్థిక సహకారం కేంద్రం అందిస్తోందని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు . కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ 8 మార్లు ఆర్థిక మంత్రిగా బ్జడెట్లు ప్రవేశపెట్టిన చరిత్ర సాధించారు నిర్మలా సీతారామన్. పబ్లిక్ సెక్టార్ బ్యాంకులను విలీనం చేసి ఖాయిలా ప్రమాదం నుంచి వాటిని కాపాడారు ఆమె. కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన వారికి నిర్మలాసీతారామన్ స్ఫూర్తి. 34 వేల ఎకరాలను రైతులు రాజధాని కోసం త్యాగం చేశారు. అమరావతి అంటే ఆంధ్రుల ఆత్మవిశ్వాసం, రాష్ట్ర భవిష్యత్ కల అన్నారు. రాజధానిలో ప్రభుత్వ రంగ బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన చేసారు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ , ముఖ్యమంత్రి చంద్రబాబు. మొత్తం 15 బ్యాంకులు, బీమా సంస్థల ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన చేసారు. ఆయా బ్యాంకుల చైర్మన్లు, సీఎండీలు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## దేశ సేవలో ప్రాణాలు కోల్పోయిన వారు స్మరణీయులు

**హైదరాబాద్,**

దేశ సేవలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల త్యాగాలను మర్చిపోకూడదని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ అన్నారు. సైనిక్‌పురి ఎంకే రావు మెమోరియల్ హాల్లో శనివారం బొండాడ గ్రూప్ ఆధ్వర్యంలో జరిగిన వీరనారి అవార్డుల ప్రదానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇండో పాక్ యుద్ధంలో అనేకమంది అమరులయ్యారని, వారి త్యాగాలను స్మరించుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా 51 మంది మాజీ సైనిక ఉద్యోగులు, మాజీ సైనికుల కుటుంబ సభ్యులకు అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో బొండాడ గ్రూప్ ఛైర్మన్ రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే హైదరాబాద్ పోలీసు శాఖ మరో కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో సీఐటీ సెంట్రల్ ఇన్వెస్ట్ గేషన్ టీమ్‌ను ఏర్పాటు చేసేందుకు హైదరాబాద్ సీపీ సజ్జనార్ సన్నాహాలు చేస్తున్నారు. సెన్సేషనల్ కేసులతో పాటు కీలక కేసులను సీఐటీకి బదిలీ చేసేలా చర్యలు తీసుకోనున్నారు. సాధారణ కేసులతో సంబంధం లేకుండా సీఐటీ టీమ్ ద్వారా కేసుల దర్యాప్తు వేగవంతం అవుతుందని భావిస్తున్నారు పోలీస్ ఉన్నతాధికారులు. కేసు దర్యాప్తు దగ్గర నుంచి కోర్టులో ఛార్జ్ షీట్స్, ట్రయల్ వరకు సీఐటీ టీమ్ మానిటర్ చేసే విధంగా అధికారులు నిర్ణయం తీసుకోనున్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



## 93 ఏళ్లలో ఇదే తొలిసారి..!

టెస్ట్ క్రికెట్‌లో టీమిండియా చెత్త రికార్డ్ నమోదు చేసింది. పరుగుల పరంగా ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. సౌతాఫ్రికాతో బుధవారం గౌహతి వేదికగా ముగిసిన రెండో టెస్ట్‌లో టీమిండియా 408 పరుగుల తేడాతో చిత్తయ్యింది. 93 ఏళ్ల భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో పరుగుల పరంగా టీమిండియాకు ఇదే అతిపెద్ద ఘోర పరాజయం.549 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో భాగంగా 27/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో ఆఖరి రోజు ఆటను ప్రారంభించిన భారత్.. రెండో ఇన్నింగ్స్‌లో 140 పరుగులకే కుప్పకూలింది. భారత బ్యాటర్లలో రవీంద్ర జడేజా(87 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 54) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు.2004లో నాగ్‌పూర్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో భారత్ 342 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఇప్పటి వరకు ఇదే అతిపెద్ద ఘోర పరాజయంగా ఉండగా.. తాజా ఫలితం ఈ చెత్త రికార్డ్‌ను అధిగమించింది. సొంత గడ్డపై జరిగిన ఓ టెస్ట్ సిరీస్‌లో టీమిండియా బ్యాటర్లు సెంచరీ సాధించకపోవడం గత 29 ఏళ్లలో ఇదే తొలిసారి. చివరిసారిగా 1995-96లో న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌లో ఒక్క బ్యాటర్ కూడా సెంచరీ చేయలేదు.

## పాకిస్థాన్ కంటే దిగజారిన భారత్

సౌతాఫ్రికాతో ఘోర పరాజయం అనంతరం వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) పాయింట్స్ టేబుల్‌లో భారత్ స్థానం దిగజారింది. దాయాదీ పాకిస్థాన్ కంటే భారత్ స్థానం కిందకు పడిపోయింది. సౌతాఫ్రికాతో బుధవారం ముగిసిన రెండో టెస్ట్‌లో రిషభ్ పంత్ సారథ్యంలోని భారత జట్టు 408 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది. ఈ ఘోర పరాజయంతో రెండు టెస్ట్‌ల సిరీస్‌ను 2-0తో కోల్పోయింది. 25 ఏళ్ల తర్వాత భారత గడ్డపై సౌతాఫ్రికా టెస్ట్ సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసింది. 93 ఏళ్ల భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో సొంతగడ్డపై ఇది మూడో క్లీన్ స్వీప్ కాగా.. వరుసగా రెండోది. ఈ రెండు పరాజయాలు కూడా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పర్యవేక్షణలోనే ఎదురు కావడం భారత టెస్ట్ క్రికెట్ భవిష్యత్తుపై ఆందోళన రేకెత్తిస్తోంది. తాజా పరాజయంతో డబ్ల్యూటీసీ పాయింట్స్ టేబుల్‌లో టీమిండియా ఏకంగా ఐదో స్థానానికి పడిపోయింది. శత్రు దేశం పాకిస్థాన్ భారత్ కంటే ముందు నిలవడం చూసి అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు.ఇంగ్లండ్ పర్యటనతో డబ్ల్యూటీసీ 2027 సైకిల్ ప్రారంభించిన భారత్ ఇప్పటి వరకు 9 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో నాలుగు గెలిచి మరో నాలుగు మ్యాచ్‌ల్లో ఓడింది. మరో మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. అగ్రస్థానంలో ఆస్ట్రేలియా కొనసాగుతుండగా..




సౌతాఫ్రికా రెండో స్థానంలో నిలిచింది. శ్రీలంక, పాకిస్థాన్ భారత్ కంటే ముందున్నాయి. గత రెండేళ్లలో సొంతగడ్డపై భారత టెస్ట్ టీమ్‌కు ఇది రెండో వైట్‌వాష్. గతేడాది ఇదే సమయంలో భారత్ 0-3తో న్యూజిలాండ్ చేతిలో వైట్‌వాష్ అయ్యింది. ఈ పరాజయంతో డబ్ల్యూటీసీ 2025 ఫైనల్ బెర్త్‌ను దక్కించుకోలేకపోయింది. అప్పుడు కూడా స్పిన్ పిచ్‌లపై భారత బ్యాటర్లు విఫలమై మూల్యం చెల్లించుకున్నారు. ఆ తర్వాత బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా ఓడిపోగా.. సీనియర్ ఆటగాళ్లు అయిన రవిచంద్రన్ అశ్విన్, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ సుదీర్ఘ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికారు. టెస్ట్ టీమ్ పగ్గాలు అందుకున్న శుభ్‌మన్ గిల్.. ఇంగ్లండ్ గడ్డపై అద్భుత ప్రదర్శన కనబర్చి ఐదు టెస్ట్‌ల సిరీస్‌ను 2-2తో సమం చేశాడు. కానీ తాజా సిరీస్‌కు అతను గాయంతో దూరం కాగా.. టీమిండియా మునపటి ఫలితాన్నే రిపీట్ చేసింది. ఈ సిరీస్ తర్వాత టీమిండియాకు టెస్ట్‌ల్లో సుదీర్ఘ విరామం దొరకనుంది. వచ్చే ఏడాది అఫ్గానిస్థాన్‌తో ఏకైక టెస్ట్ మ్యాచ్ ఆడనున్న భారత్.. మళ్లీ 2027లోనూ టెస్ట్ సిరీస్‌లు ఆడనుంది.ఈ సుదీర్ఘ విరామాన్ని




టీమిండియా టెస్ట్ టీమ్ బలోపేతానికి ఉపయోగించుకోవాలనే చర్చ జరుగుతోంది. ముఖ్యంగా సొంతగడ్డపై పిచ్‌ల తయారి విధానంపై పునరాలోచన చేయాల్సి ఉంది. 2027లో సొంతగడ్డపై టీమిండియా ఆస్ట్రేలియాతో టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఆ లోపు టీమిండియా స్పెషలిస్ట్ టెస్ట్ బ్యాటర్లను తయారు చేయాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది.

## టీమ్ ఇండియా దారుణ ప్రదర్శనకు కారణమేంటీ?

గౌతమ్ గంభీర్ టీమ్ ఇండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి 6 టెస్ట్ సిరీస్‌లు ఆడారు. వీటిలో భారత్ మూడు సిరీస్‌లలో ఓడిపోయింది, కేవలం 2 గెలిచింది. ఒక సిరీస్ డ్రాగా ముగిసింది. గత ఏడాది కాలంలో న్యూజిలాండ్, ఇప్పుడు దక్షిణాఫ్రికా భారత్‌ను సొంతగడ్డపైనే టెస్ట్ సిరీస్‌లో క్లీన్ స్వీప్ చేశాయి. 2023 మధ్య నాటికి భారత్ ప్రపంచంలోనే నంబర్-1 టెస్ట్ జట్టుగా ఉంది. విరాట్ కోహ్లీ కెప్టెన్సీలో భారత్ టెస్ట్ క్రికెట్‌లో ప్రపంచ టాప్ టీమ్‌గా ఉండేది. టీమ్ ఇండియా వరుసగా చెత్త ప్రదర్శన చేయడానికి గల 3 కారణాలు ఇక్కడ ఉన్నాయి.గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి బ్యాటింగ్‌లో ఓ వ్యూహాన్ని అనుసరిస్తున్నారు. దీని వల్ల టీమ్ ఇండియాకు ఎనిమిది, తొమ్మిది నంబర్ వరకు బ్యాటింగ్ చేసే అవకాశం ఉంది, కానీ బౌలింగ్ బలహీనంగా మారింది. గతంలో జట్టులో 6 మంది స్పెషలిస్ట్ బ్యాట్స్‌మెన్‌లు, 5గురు స్పెషలిస్ట్ బౌలర్లు, ఒక ఆల్ రౌండర్‌తో కూడిన కూర్పు ఉండేది, బౌలింగ్ లేదా బ్యాటింగ్ పిచ్‌ల ప్రకారం స్పెషలిస్ట్ ఆటగాళ్ల సంఖ్యను మార్చేవారు. ఇప్పుడు గువహటి టెస్ట్‌ను పరిశీలిస్తే, భారత జట్టులో రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, నితీష్ కుమార్ రెడ్డి రూపంలో ముగ్గురు ఆల్ రౌండర్లు ఉన్నారు. ముఖ్యంగా సుందర్, నితీష్ కుమార్ రెడ్డి బ్యాటింగ్, బాలింగ్ రెండింటిలోనూ విఫలమయ్యారు. వారి స్థానంలో ఏదైనా స్పెషలిస్ట్ బ్యాట్స్‌మన్ లేదా బౌలర్‌ను ఆడించి ఉంటే, దక్షిణాఫ్రికా టెస్ట్ సిరీస్ ఫలితం మరోలా ఉండేది.గత ఒకటిన్నర సంవత్సరాలలో ఐపీఎల్ లో బాగా రాణించిన చాలా మంది ఆటగాళ్లు టీమ్ ఇండియాలోకి ప్రవేశించారని గణాంకాలు చెబుతున్నాయి. దీనికి అతిపెద్ద ఉదాహరణ హర్షిత్ రాణా, అతను కేవలం 14 ఫస్ట్-క్లాస్, 27 లిస్ట్-ఎ మ్యాచ్‌లు ఆడాడు. కానీ గత 2 ఐపీఎల్ సీజన్‌లలో అతను కేకేఆర్ తరఫున 34 వికెట్లు తీశాడు. నితీష్ కుమార్ రెడ్డిని కూడా తరచుగా హార్దిక్ పాండ్యా స్థానంలో ఆడించే అవకాశం ఉంది, కానీ అతని ప్రదర్శన అంతగా ఏమీ లేదు. వాషింగ్టన్ సుందర్ కూడా ఇదే కోవకు చెందిన ఆటగాళ్లలో ఒకరు. నిరంతరం టెస్ట్ సిరీస్‌లు, నిరంతరం కొత్త ఆర్డర్, కొత్త బ్యాట్స్‌మెన్‌లు. భారత టెస్ట్ జట్టులో ఇదే జరుగుతోంది

## స్వదేశంలో రెండుసార్లు క్లీన్ స్వీప్!

### హెడ్ కోచ్‌గా గౌతమ్ పరిస్థితి ఏంటి?

టీమిండియా మరో టెస్టు సిరీస్‌లో ఓడిపోయింది. దక్షిణాఫ్రికాతో స్వదేశంలో జరిగిన టెస్టు సిరీస్‌లో ఘోరంగా పరాజయం పాలైంది. ఇది ఒక్కటే కాదు భారత్ హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత జరిగిన పరిణామాలు చూస్తుంటే ఆయన కోచింగ్‌పై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆటగాళ్లను పంపించిన విధానంపై, జట్టు కూర్పుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గౌతమ్ గంభీర్ కోచింగ్‌లో భారత క్రికెట్ జట్టు మరో టెస్ట్ సిరీస్‌ను కోల్పోయింది. దక్షిణాఫ్రికా, భారతదేశంలో ఆడిన 2 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను 2-0 తేడాతో గెలుచుకుంది. ఈ ఓటమితో గంభీర్ కోచింగ్‌పై కూడా ప్రశ్నలు తలెత్తాయి, అతను ఒక టెస్ట్‌లో వాషింగ్టన్ సుందర్‌ను మూడో స్థానంలో బ్యాటింగ్ చేయడానికి పంపాడు. తదుపరి మ్యాచ్‌లో బ్యాటింగ్ ఆర్డర్ మార్చారు. ధ్రువ్ జురెల్, రిషబ్ పంత్ ఇద్దరు వికెట్ కీపర్లను ప్లేయింగ్ 11లో ఉంచే వ్యూహం కూడా ఫ్లాప్ అయ్యింది. జట్టులో టెస్ట్ స్పెషలిస్టుల స్థానంలో ఆల్ రౌండర్లకు ప్రాధాన్యతనిస్తున్నారు, అయితే వారిని కూడా సరిగా ఉపయోగించడం లేదు. నితీష్ కుమార్ రెడ్డి






రెండో టెస్ట్ ఆడాడు, కానీ రెండు ఇన్నింగ్స్‌ల్లో మొత్తం 10 ఓవర్లు మాత్రమే వేశాడు. ఇక్కడ గౌతమ్ గంభీర్ రిపోర్ట్ కార్డ్‌ను పరిశీలిద్దాం. అతని కోచింగ్‌లో భారత్ ఎన్ని టెస్ట్‌లు ఆడిందో, వాటిలో ఎన్ని మ్యాచ్‌లు భారత్ గెలిచిందో, ఎన్ని ఓడిపోయిందో తెలుసుకోండి. ఇక్కడ అతని కోచింగ్‌లో టెస్ట్ సిరీస్‌ల రికార్డు కూడా ఇచ్చాం. గౌతమ్ గంభీర్ కోచింగ్‌లో భారత క్రికెట్ జట్టు ఇప్పటివరకు మొత్తం 19 టెస్ట్‌లు ఆడింది. వీటిలో టీమ్ ఇండియా కేవలం 7 మ్యాచ్‌లు మాత్రమే గెలిచింది. దక్షిణాఫ్రికాతో గువాహటిలో ఓడిపోవడం గంభీర్ కోచింగ్‌లో భారత్‌కు 10వ ఓటమి.గౌతమ్ గంభీర్ కోచింగ్‌లో దక్షిణాఫ్రికాతో భారత్‌కు ఇది ఆరో టెస్ట్ సిరీస్. న్యూజిలాండ్‌తో భారత్ స్వదేశంలో 0-3తో టెస్ట్ సిరీస్‌ను కోల్పోయింది, ఆ తర్వాత దక్షిణాఫ్రికా కూడా టీమ్ ఇండియాను భారత్‌లో క్లీన్ స్వీప్ చేసింది. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో ఇంగ్లాండ్ పర్యటనలో భారత్ 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను 2-2తో సమం చేసింది, ఆ తర్వాత వెస్టిండీస్‌ను స్వదేశంలో 2-0తో ఓడించింది. కానీ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ జట్టు దక్షిణాఫ్రికా ముందు టీమ్ ఇండియా పూర్తిగా విఫలమైంది.గౌతమ్ గంభీర్ కోచింగ్‌లో ఆడిన 6 టెస్ట్ సిరీస్‌లలో 3 టీమ్ ఇండియా కోల్పోయింది. న్యూజిలాండ్‌తో 2024లో స్వదేశంలో 0-3తో ఓడిపోయిన తర్వాత, టీమ్ ఇండియా ఆస్ట్రేలియాతో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ (2024-2025) సిరీస్‌ను 1-3తో కోల్పోయింది. ఇప్పుడు దక్షిణాఫ్రికా టీమ్ ఇండియాను భారత్‌లో ఓడించింది. గంభీర్ కోచింగ్‌లో టీమ్ ఇండియా స్వదేశంలో టెస్ట్ సిరీస్‌ను క్లీన్ స్వీప్ ఓటమి పాలుకావడం ఇది రెండోసారి.

## ఆటగాళ్ల అద్వితీయమైన ప్రదర్శనతోనే ఈ గొప్ప విజయం

తమ ఆటగాళ్ల అద్వితీయమైన ప్రదర్శనతోనే భారత గడ్డపై టెస్ట్ సిరీస్‌ను గెలిచామని సౌతాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా తెలిపాడు. ముఖ్యంగా సైమన్ హర్మర్ ఈ విజయంలో కీలక పాత్ర పోషించాడని కొనియాడాడు. రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా బుధవారం గౌహతి వేదికగా ముగిసిన ఆఖరి టెస్ట్‌లో సౌతాఫ్రికా 408 పరుగుల భారీ తేడాతో టీమిండియాను ఓడించింది.ఈ విజయంతో సౌతాఫ్రికా 2-0తో సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసి చరిత్ర సృష్టించింది. 25 ఏళ్ల తర్వాత భారత గడ్డపై టెస్ట్ సిరీస్ గెలిచింది. ఈ మ్యాచ్ అనంతరం తమ విజయంపై స్పందించిన టెంబా బవుమా సమష్టి ప్రదర్శనతోనే ఈ గొప్ప విజయాన్ని అందుకున్నామని తెలిపాడు.'ఇది చాలా పెద్ద విజయం. వ్యక్తిగతంగా ఈ గెలుపు నాకు చాలా సంతోషాన్నిచ్చింది. గాయం కారణంగా కొన్ని నెలల పాటు నేను ఆటకు దూరమయ్యాను. రీఎంట్రీ ఇచ్చిన తొలి సిరీస్‌లోనే విజయాన్నందుకు కోవడం గొప్ప అనుభూతినిచ్చింది. భారత గడ్డపై 2-0తో టెస్ట్ సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేయడం అంత సులువు కాదు. ఈ గెలుపు క్రెడిట్ మా ఆటగాళ్లదే. ఈ సిరీస్‌లో మా ఆలోచనా విధానంలో చాలా మార్పు వచ్చింది. మా సన్నద్ధత అనేది ఒక అంశమైతే.. మైదానంలో సత్తా చాటి జట్టుకు సహకారం అందించాలనే మా ఆటగాళ్ల తపన మరో అంశం. జట్టులోని ప్రతీ ఒక్కరు జట్టు కోసం కష్టపడుతున్నారు. మేం ఉన్నామనే భరోసాను కల్పిస్తున్నారు.జట్టుగా మేం మంచి స్థితిలో ఉన్నాం. ఈ విజయం మా ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేసింది. జట్టులోని ప్రతీ ఒక్కరు విజయంలో కీలక పాత్ర పోషించాలనే తపనతో ఉన్నారు. ఈ సిరీస్‌లో ప్రతీ ఒక్కరు రాణించారు. భారీ శతకాలు సాధించలేకపోయినా.. విజయానికి కావాల్సిన పరుగులు చేశారు. ముఖ్యంగా నలుగురు, ఐదుగురు ఆటగాళ్లు అసాధారణ ప్రదర్శన కనబర్చారు. నా జట్టు గురించి ఎంత చెప్పినా తక్కువే.సైమన్ హర్మర్ ఈ విజయంలో కీలక పాత్ర పోషించాడు. అతను 2015లోనూ భారత పర్యటనకు వచ్చాడు. ఇక్కడ ఆడిన అనుభవం అతనికి ఉంది. కేశవ్ మహరాజ్‌కు గొప్ప సహకారం అందించాడు. బంతిపై అతనికి మంచి నైపుణ్యం ఉంది. వారిని కాదని మరో బౌలర్‌కు బంతిని ఇవ్వలేకపోతున్నా. ఈ సిరీస్‌లో సైమర్ హర్మర్ మా మ్యాచ్ విన్నర్.'అని టెంబా బవుమా చెప్పుకొచ్చాడు. కెప్టెన్‌గా టెంబా బవుమా జైత్రయాత్ర కొనసాగుతోంది. సారథిగా 12 మ్యాచ్‌లకు బవుమా 11 గెలిపించాడు. మరో మ్యాచ్ డ్రాగా ముగిసింది.

## ఆస్ట్రేలియాపై గెలిచి ప్రతీకారం తీర్చుకోవాలి

### టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్

### ప్రజల నుంచి మద్దతు అద్భుతం: రోహిత్ శర్మ

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 ఫైనల్లో ఆస్ట్రేలియాను ఓడించాలని ఉందని టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. అహ్మదాబాద్ వేదికగా జరిగే ఫైనల్లో ఆస్ట్రేలియాపై గెలిచి ప్రతీకారం తీర్చుకోవాలనే కసితో ఉన్నామని తన మనసులోని మాటను బయటపెట్టాడు.అప్‌కమింగ్ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీకి సంబంధించిన షెడ్యూల్‌ను ఐసీసీ మంగళవారం ప్రకటించింది. ఈ షెడ్యూల్ ప్రకటన కార్యక్రమానికి సూర్యకుమార్ యాదవ్‌తో పాటు టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, భారత మహిళల వన్డే సారథి హర్మన్‌ప్రీత్ కౌర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అప్‌కమింగ్ టీ20 టోర్నీకి రోహిత్ శర్మను బ్రాండ్ అంబాసిడర్‌గా ఐసీసీ నియమించింది.షెడ్యూల్ ప్రకటన సందర్భంగా హోస్ట్ జతిన్ సప్రు ఫైనల్లో ఏ జట్టును ఓడించాలనుకుంటున్నారని సూర్యకుమార్ యాదవ్‌ను ప్రశ్నించాడు. అందుకు సూర్య.. 'అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా ఆస్ట్రేలియాను




ఓడించాలనుకుంటున్నాం.'అని నవ్వుతూ బదులిచ్చాడు.ఇదే వేదికగా జరిగిన పురుషుల వన్డే ప్రపంచకప్ 2023 టోర్నీ ఫైనల్లో భారత్ ఓటమిపాలైన సంగతి తెలిసిందే. ఈ టోర్నీలో ఓటమెరుగని జట్టుగా ఫైనల్ చేరిన భారత్.. ఆస్ట్రేలియా చేతిలో మాత్రం ఖంగుతిన్నది. తృటిలో టైటిల్ చేజార్చుకుంది. ఈ క్రమంలోనే అదే మైదానంలో ఆస్ట్రేలియాను ఓడించి ప్రతీకారం తీర్చుకునే యోచనలో తమ జట్టు ఉందని సూర్యకుమార్ యాదవ్ స్పష్టం చేశాడు.ఈ టోర్నీలో పాకిస్థాన్, యూఎస్‌ఏ, నెదర్లాండ్స్, నమీబియాతో భారత్ గ్రూప్-ఏలో ఉంది. ఫిబ్రవరి 7న అమెరికాతో ముంబై వేదికగా జరిగే మ్యాచ్‌తో టీమిండియా తమ క్యాంపైన్‌ను ప్రారంభించనుంది. గ్రూప్-ఏ చాలా బాగుందని చెప్పిన సూర్యకుమార్ యాదవ్.. టీ20ల్లో ఎప్పుడు ఏ జట్టు బాగా ఆడుతుందో చెప్పలేమన్నాడు. ఇద్దరు బ్యాటర్లు, ఇద్దరు బౌలర్లు సత్తా చాటితే ఫలితం మారిపోతుందని అని చెప్పుకొచ్చాడు.పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడేందుకు తమ కుర్రాళ్లు ఎప్పుడూ ఉత్సాహంగా ఉంటారని సూర్య తెలిపాడు. ఆసియా కప్‌లో ఆ జట్టుతో తమకు మంచి అనుభవం దక్కిందని గుర్తు చేసుకున్నాడు. తమ ఫోకస్ ఎప్పుడూ క్రికెట్‌పైనే ఉంటుందని, ఇతర విషయాలను పట్టించుకోమని నవ్వుతూ బదులిచ్చాడు. ప్రపంచకప్‌లో పాక్‌తో పోరు మంచి మ్యాచ్ అవుతుందని చెప్పాడు.రోహిత్ శర్మ మాత్రం ఏ జట్టుతోనైనా పర్లేదని, కానీ భారత్ ఫైనల్ చేరాలని, విజేతగా నిలవాలని కోరుకుంటున్నానని తెలిపాడు. 'టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో భారత్ ఫైనల్ చేరాలని కోరుకుంటున్నా. గతంలో జరిగిందేదో జరిగిపోయింది(వన్డే ప్రపంచకప్ ఓటమి). అదే స్టేడియంలో ఆస్ట్రేలియాను ఫైనల్లో ఓడించాలని సూర్య ఎంతో బాధతో చెప్పాడు. భారత్.. ఏ జట్టుతో ఫైనల్స్ ఆడినా.. విజేతగా చూడాలని కోరుకుంటున్నా.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో టీమిండియా విజేతగా నిలవాలని తాను కోరుకుంటున్నానని మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. ప్రత్యర్థి ఎవరనేది అనవసరమని టీమిండియా ఫైనల్ చేరడమే ముఖ్యమన్నాడు. వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్ ఓటమికి ప్రతీకారం అవసరం లేదని, జరిగిందేదో జరిగిపోయిందని తెలిపాడు. సూర్యకుమార్ యాదవ్ బాధలో ఆసీస్‌ను ఓడించాలనే మాట అన్నాడని చెప్పాడు. హోస్ట్ జతిన్ సప్రు ఫైనల్లో ఏ జట్టును ఓడించాలనుకుంటున్నారని సూర్యకుమార్ యాదవ్‌ను ప్రశ్నించగా.. 'అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా ఆస్ట్రేలియాను ఓడించి ప్రతీకారం తీర్చుకుంటాం'అని నవ్వుతూ బదులిచ్చాడు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన రోహిత్ శర్మ గతం గతః అని, ఫైనల్లో ప్రత్యర్థి ఎవరా? అనేది అనవసరమని అభిప్రాయపడ్డాడు. 'టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో భారత్ ఫైనల్ చేరాలని కోరుకుంటున్నా. గతంలో జరిగిందేదో జరిగిపోయింది(వన్డే ప్రపంచకప్ ఓటమి). అదే స్టేడియంలో ఆస్ట్రేలియాను ఫైనల్లో ఓడించాలని సూర్య ఎంతో బాధతో చెప్పాడు. భారత్.. ఏ జట్టుతో ఫైనల్స్ ఆడినా.. విజేతగా చూడాలని కోరుకుంటున్నా. ఈ టోర్నీ భారత్‌లో జరుగుతుండటం గొప్ప విషయం. బ్రాండ్ అంబాసిడర్‌గా కొత్త పాత్రలో ఈ టోర్నీతో అనుబంధం కలిగి ఉండటం చాలా సంతోషంగా ఉంది. ఈ టోర్నీలో పాల్గొనే 20 జట్లకు నా శుభాకాంక్షలు. వారికి మంచి అనుభూతి దక్కాలని, భారతదేశ ఆతిథ్యాన్ని ఆస్వాదించాలని కోరుకుంటున్నా. ఈ టోర్నీ కోసం మా కుర్రాళ్లు ఉత్సాహంగా ఉన్నారు. భారత జట్టు తరఫున మైదానంలోకి దిగినప్పుడు ఆ భావోద్వేగం చాలా భిన్నంగా ఉంటుంది. సొంతగడ్డపై ఆడటం భిన్నమైన అనుభూతినిస్తోంది. ఒత్తిడి కూడా ఉంటుంది. కానీ ప్రజల నుంచి వచ్చే మద్దతు మాత్రం అద్భుతం.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు.

## ఓటమి తీవ్ర నిరాశకు గురి చేసింది

### జట్టుగా మేం చాలా మెరుగవ్వాలి

### మ్యాచ్ అనంతరం రిషభ్ పంత్

జట్టుగా వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకోకపోవడంతోనే ఘోర పరాజయాన్ని ఎదుర్కొన్నామని టీమిండియా తాత్కాలిక టెస్ట్ కెప్టెన్ రిషభ్ పంత్ అన్నాడు. ప్రత్యర్థి తమ కంటే మెరుగైన ప్రదర్శన చేసిందని చెప్పాడు. రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా సౌతాఫ్రికాతో బుధవారం ముగిసిన ఆఖరి టెస్ట్‌లో టీమిండియా 408 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది. ఈ విజయంతో సౌతాఫ్రికా 2-0తో సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసి చరిత్ర సృష్టించింది.93 ఏళ్ల టెస్ట్ క్రికెట్ చరిత్రలో టీమిండియా వరుసగా రెండో ఏడాది సొంతగడ్డపై క్లీన్ స్వీప్ అయ్యింది. గతేడాది ఇదే సమయంలో న్యూజిలాండ్‌తో మూడు టెస్ట్‌ల సిరీస్‌ను 3-0తో కోల్పోయింది. 25 ఏళ్ల తర్వాత భారత గడ్డపై సౌతాఫ్రికా టెస్ట్ సిరీస్ గెలిచింది.మ్యాచ్ అనంతరం మాట్లాడిన రిషభ్ పంత్.. ఈ ఘోర పరాజయం తీవ్ర నిరాశకు గురిచేసిందన్నాడు. సౌతాఫ్రికా తమ కంటే మెరుగ్గా ఆడిందని కొనియాడాడు. 'ఈ ఓటమి తీవ్ర నిరాశకు గురి చేసింది. జట్టుగా మేం చాలా మెరుగవ్వాలి. మా కంటే బాగా ఆడిన సౌతాఫ్రికాకు ఈ గెలుపు దక్కాల్సిందే. సిరీస్ మొత్తం వారు ఆధిపత్యం చెలాయించారు. అయితే క్రికెట్‌ను ఏ మాత్రం తేలికగా తీసుకోవద్దనే విషయం మరోసారి స్పష్టమైంది.సొంతగడ్డపై ఆడుతున్నామనే అడ్వాంటేజ్ ఉన్నా.. కొన్నిసార్లు మ్యాచ్‌లో ముందంజలో నిలిచినా.. వాటిని సద్వినియోగం చేసుకోలేకపోయాం. ఈ ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకొని మరింత మెరుగవ్వాలి. సొంతగడ్డపై ఆడినా.. విదేశాల్లో ఆడినా.. క్రికెట్ ఎప్పుడూ ఆటగాళ్ల నుంచి పట్టుదల, ప్రయత్నాన్ని డిమాండ్ చేస్తుంది. బ్యాటింగ్ విభాగం సమష్టిగా విఫలమైంది. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేకపోయింది. ఈ సిరీస్‌లో మాకు ఉన్న ఏకైక సానుకూల అంశం ఏంటంటే.. మా సొంత ప్రణాళికపై ఫోకస్ పెట్టడం.'అని రిషభ్ పంత్ చెప్పుకొచ్చాడు.

# నిబంధనలు అమలయ్యేనా..?

## -నేటి నుంచి నూతన మద్యం షాపుల ప్రారంభం

## నిబంధనలు అమలు చేయడంలో అధికారులు విఫలమంటూ ఆరోపణలు

## - మిర్యాలగూడలో ఆందోళన చేపట్టి స్థానికులు

## - జనావాసాలకు దూరంగా ఏర్పాటు చేయాలంటూ డిమాండ్

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ



నల్గొండ జిల్లాలోని 154 మద్యం దుకాణాలనిర్వహణకు (2025 -27 సంవత్సరానికి) ఇటీవల టెండర్లు పిలిచి లక్కీ డ్రా పద్ధతిలో ఎంపిక చేశారు. నేటి నుంచి కొత్త దుకాణాలు ప్రారంభం కానున్నాయి. కాగా ప్రభుత్వానికి ఆదాయ నిధిగా ఉన్న ఎక్సైజ్ శాఖ అమ్మకాలపై చూపిస్తున్న శ్రద్ధ కొత్త మద్యం పాలసీ నిర్వహణలో నిబంధనలు అమలు చేయడంలో విఫలమవుతుందని ఆరోపణలున్నాయి. గతంలో నల్గొండ జిల్లాలోని ప్రధాన పట్టణ కేంద్రాల్లో జనావాసాలు అధికంగా సంచరించే ప్రాంతాల్లో మద్యం దుకాణాలు ఏర్పాటు చేయవద్దంటూ ఆందోళనలు చేసిన ఘటనలున్నాయి. అయినా ఎక్సైజ్ అధికారులు అవేం పట్టించుకోకుండా వ్యాపారులకు వత్తాసు పలుకుతూ వారికి అను కూలమైన ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు అను మతులిచ్చారని ఆరోపణలున్నాయి. కొత్త మద్యం పాలసీ నిర్వహణలోనైనా నిబంధనలు అమలు చేస్తారా, మామూలుగానే వదిలేస్తారా అనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

### నిబంధనలన్నీ గాలికే....

ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్కూల్ జోన్స్, ఆల యాలు, మసీదులు, చర్చిలకు 100 మీటర్ల దూరం లో, గ్రామాల్లో జాతీయ రహదారికి 500 మీటర్ల దూరంలో మద్యం దుకాణాలు ఏర్పాటు చేయాలి. 50 స్క్వేర్ మీటర్లు కలిగిన రూంలో సిట్టింగ్ ఏర్పాటు చేసుకోవాలి. వాటర్ బాటిళ్లు, కూల్డ్రింక్స్, తినుబండారాలు విక్రయించకూడదు. కానీ, జిల్లాలో ఎక్కడా ఈ నిబంధనలు అమలు కాకపోవడం గమనార్హం.

### విరుద్ధంగా ఏర్పాటు....

నల్లగొండ పట్టణంలో నూతనంగా వస్తున్న పలు వైన్స్ లు ప్రభుత్వ గెజిట్‌కు పూర్తి విరుద్ధంగా ఏర్పాటుకు సిద్ధం అయ్యాయని జిల్లా ప్రజలు ఆరోపిస్తున్నారు. వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ కూతవేటు దూరంలోనే వైన్స్ ఏర్పాటు. అదే విదంగా ఆ పక్కనే ఓ చిన్న పిల్లల ఆసుపత్రి, వెనుకబడిన తరగతుల బాలికల హాస్టల్ ఉన్నా కూడా ఎలా అనుమతి వచ్చింది.? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. వివేకానంద విగ్రహం కూత వేటు దూరంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న వైన్స్ వెనకాలే పాఠశాల ఉండగా, ఎవరి ఒత్తిడితో అనుమతులు జారీ అయ్యాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా దేవరకొండ రోడ్డులో సంజీవని హాస్పిటల్ ఎదుటా వైన్ షాపు, దాని పక్కనే ఓ ప్రైవేటు ఆసుపత్రి, ఇలా ప్రజా ఆరోగ్యం ముఖ్యం కాదు. పర్మిషన్ల సాకుతో వసూళ్లే ముఖ్యమని పర్మిషన్లు ఇచ్చినట్లు పట్టణ ప్రజల ఆరోపిస్తున్నారు. దేవాలయాలు, మసీదులు, చర్చి, పాఠశాలలు, హాస్పిటల్స్‌కి కనీసం 100 మీటర్ల దూరం ఉండాలని స్పష్టమైన ప్రభుత్వ ఆదేశాలు ఉన్న ఇక్కడ ఒక్క నిబంధన కూడా పాటించని పరిస్థితి. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేస్తున్న వైన్ షాపులను అక్కడి నుండి తొలగించే విధంగా ఎక్సైజ్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని నిబంధనలను అనుసరిస్తూ ప్రజలకు, మహిళలు, విద్యార్థులకు ఇబ్బందులు కలగని ప్రాంతాల్లోనే వైన్ షాప్ ల ఏర్పాటు జరిగే విధంగా చూడాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

### మిర్యాలగూడలో ఆందోళన...

మిర్యాలగూడ పట్టణం నందిపాడు బైపాస్ వద్ద వైన్ షాపును ఏర్పాటు చెయ్యొద్దని స్థానికులు ఆదివారం ఆందోళన చేపట్టారు. జనావాసాల మధ్య వైన్ షాపులకు ఎలా అనుమతిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్సైజ్ అధికారులు మంజూరైన వైన్ షాప్ ను ఇక్కడ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

### మున్సిపాల్టీల్లో క్లస్టర్ల తొలగింపు....

జిల్లాలోని 7 మున్సిపాల్టీల్లో మద్యం దుకాణాల ఏర్పాటుకు ఎక్సైజ్ శాఖ క్లస్టర్ విధానాన్ని తొలగించింది. దీంతో మద్యం దుకాణం లక్కీడ్రాలో వస్తే పట్టణం, నగరాల్లో ఎక్కడైనా ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. ఎండోమెంట్ ఆదీనంలోని ఆలయాలతో పాటు, బడి, గుడి, హాస్పిటల్స్ వంద మీటర్ల దూరంలో ఏర్పాటు చేసుకోవాలనే నిబంధనలు మాత్రం ఉన్నాయి. ఇది కచ్చితంగా పాటించాల్సిందే. మున్సిపాల్టీ, నేషనల్ హైవే, స్టేట్ హైవే పరిధిలో ఎక్కడైనా ఏర్పాటు చేసుకునే వీలుంటుంది. దీంతో మంచి అడ్డాలపై దుకాణాలు ఏర్పాటు చేసేందుకు కన్నేశారు.

### అందుబాటులోకి రాని అధికారి....

కొత్త మద్య%శీ% షాపుల ప్రారంభోత్సవాలు, నల్లగొండ పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా వైన్ షాపుల ఏర్పాటు జరుగుతున్నట్లు వస్తున్న ఆరోపణలపై వివరణ కోరేందుకు అక్షరకలం ప్రతినిధి నల్గొండ ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ ను ఫోన్లో పలు మార్లు సంప్రదించగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు.

# జిల్లాలో వంద సభ్యత్వ నమోదు పూర్తి చేయాలి

### నూతన క్యాలెండర్, డైరీ ఆవిష్కరణకు సహకరించండి

### టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి



అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 30:

జిల్లాలోని టిఎన్జివో ఆరు యూనిట్లు డిసెంబర్ మాసంలో వంద శాతం సభ్యత్వ నమోదును పూర్తి చేయాలని టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని టీఎన్జీవో భవనంలో టీఎన్జీవో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గడియారం శ్రీహరి మాట్లాడుతూ, వంద శాతం సంఘం సభ్యత్వ నమోదు పూర్తి చేసి, నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సంఘం నూతన క్యాలెండర్, డైరీ ఆవిష్కరణకు ప్రతి యూనిట్ నుంచి సహాయ సహకారాలు అందించి, నూతన సంవత్సరంలో డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణను ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బకాయిలు, ఐదు డిఏ లు వెంటనే ఇవ్వాలని, నూతన పెన్షన్ విధానం (సిపిఎస్) స్థానంలో పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) ను పునరుద్ధరించాలని ఈ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేసి, రాష్ట్ర కార్యవర్గానికి పంపించారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కేజియా రాణి, రామ్ కుమార్, తిరుపతి, అంజయ్య, శ్రీధరాజు, శివప్రసాద్, సంయుక్త కార్యదర్శి సునీత, ప్రభు, ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రావణ్ కుమార్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, కార్యదర్శి అజయ్, ప్రశాంత్, మందమర్రి యూ ని ట్ అధ్యక్షుడు సుమన్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షుడు వెంకటేష్, పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా ప్రజలు సహకరించాలి

### జిల్లా యస్పి శరత్ చంద్ర పవర్

### పంచాయతీ ఎన్నికల దృష్ట్యా గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం



అక్షరకలం - నల్గొండ

రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలు దృష్ట్యా, ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరగడానికి ప్రజలు సహకరించాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ అన్నారు. చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని గుండ్రంపల్లి, సుంకనేపల్లి, ఏపూరు గ్రామాల ప్రజలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఎలాంటి గొడవలు, గ్రూప్ తగాదాలు, ర్యాలీలు, అల్లర్లు జరుగకుండా పోలీసులకు సహకరించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమాలు అమల్లో ఉన్నందున ఎవరైనా ఓటర్లను బెదిరించడం, బలవంతం చేయడం, ప్రలోభపెట్టడం వంటి చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామల్లో డబ్బు,మద్యం బహుమతులు పంపిణీ సరఫరా చేయకూడదని ప్రజలు కూడా ఎన్నికల సమయంలో ఎలాంటి ప్రలోభాలకు తలోగ్గకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవడానికి పోలీస్ శాఖ పటిష్ట కార్యాచరణ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎవరైనా ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తున్నా ప్రలోబాలకు గురి చేసిన డయల్ 100 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్‌ను తెలిపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నార్కట్పల్లి సిఐ నాగరాజు, చిట్యాల ఎస్ఐ మధుబాబు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ సందర్శించిన రంగారెడ్డి అడిషనల్ కలెక్టర్ కందుల చంద్రారెడ్డి.....

అక్షర కలం నాగార్జునసాగర్



అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ ను ఆదివారం రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ కందుల చంద్రారెడ్డి కుటుంబ సమేతంగా సందర్శించారు. సాగర్ సందర్శనలో భాగంగా నాగార్జునకొండ మ్యూజియాన్ని, అక్కడ పునర్మించిన సింహాల విహారం, మహాస్తూపము, అశ్వమేధ యజ్ఞశాల మొదలగు వాటిని వీక్షించారు. అనంతరం నాగార్జునసాగర్ ప్రధాన డ్యామ్ ను, బుద్ధవనాన్ని సందర్శించారు. బుద్ధ వనములోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతులను వెలిగించిన అనంతరం బుద్ధ వనం కండువాల, బ్రోచర్లతో తో బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన సత్కరించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునకొండ చారిత్రక విశేషాలను, బుద్ధవనం వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ప్రోటోకాల్ ఆర్ఐ దండ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్

అక్షర కలం/ సత్తుపల్లి



వేంసూరు మండల పరిధిలోని మర్లపాడు,కుంచపర్తి తదితర గ్రామాలలో గల ఐకెపి,సహకార సంఘాల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం కల్లూరు సబ్ కలక్టర్ అజయ్ యాదవ్ ఆకస్మికంగా తనిఖీలు చేశారు.రాజకీయాలతీతంగా ధాన్యం కాటాలు వేయాలని తెలిపారు.నేటి నుండి రెండు రోజులపాటు తుపాను ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని రైతులు తమ ధాన్యాన్ని టార్పాల్ వేసి తడవకుండా భద్రపరుచుకోవాలని సూచించారు.తహశీల్దార్ మాణిక్ రావు,వ్యవసాయాధికారి పచ్చల రాంమోహన్,రెవిన్యూ అధికారులు,జి.పి.ఓ.లు,ఐకెపి, సహకార సంఘాల సిబ్బంది పాల్గొన్నారు.

# హుస్నాబాద్ లో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## హుస్నాబాద్ ను రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం.

## గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసి హుస్నాబాద్ ప్రాంతాన్ని సస్య శ్యామలం చేస్తాం - మంత్రి పొన్నం ప్రభాకర్

అక్షర కలం, సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 30 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ను రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్ది ఉత్తర తెలంగాణ కోనసీమ చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. డిసెంబర్ 3 వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో పర్యటిస్తుండడంతో సిద్దిపేట కలెక్టర్ హైమవతి తో కలిసి సీఎం సభకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. సభకు జన సమీకరణ బాగా జరుగుతుండడంతో పాటు వచ్చే వారికి తాగునీటి సౌకర్యాలు,పార్కింగ్ ప్రదేశాలు భద్రత తదితర వాటిపై అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ దిశా నిర్దేశం చేశారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు హుస్నాబాద్ లో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీకి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ కు శంకుస్థాపన చేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. రాజీవ్ రహదారి నుండి హుస్నాబాద్ వరకు ఫోర్ లైన్ కు, అక్కన్నపేట నుండి హుస్నాబాద్ రోడ్డుకు, కోహెడలో నిర్మించడానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కి ,గిరిజన గ్రామాలకు లింక్ రోడ్లకు శంకుస్థాపన చేయనున్నారు. ఇప్పటికే స్విమ్మింగ్ పూల్ వెటర్నరీ హాస్పిటల్ ఫిష్ మార్కెట్ , వెజిటబుల్ మార్కెట్ ప్రతిపాదనలు చేశారని వాటికి సాంక్షన్ రాగానే శంకుస్థాపన చేస్తామని తెలిపారు. హుస్నాబాద్ మున్సిపాలిటి అభివృద్ధికి కేటాయించిన 20 కోట్లు అభివృద్ధి పనులకు 8 కోట్ల రూపాయలతో హుస్నాబాద్ లో అధునాతన డ్రైవింగ్ ట్రాక్ తో కూడిన ఆర్టీఏ కార్యాలయానికి 6 కోట్ల రూపాయలతో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటుకు , ఉమ్మాపూర్ లో ఉన్న ఫారెస్ట్ లో వాకింగ్ ట్రాక్, ఇతర మౌలిక సదుపాయాలతో 10 కోట్ల రూపాయలతో అర్బన్ పార్క్ ఏర్పాటుకు శంకుస్థాపన చేస్తారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి కింద మహిళా సంఘాలకు బస్సులు ఇస్తారని హైదరాబాద్ నుండి హుస్నాబాద్ ఎక్స్ ప్రెస్ బస్సు ప్రారంభిస్తారన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు హాస్టల్ కి వెళ్లడానికి దూరం అవుతుండడంతో 70 మంది విద్యార్థులకు సైకిల్ లు పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. ఫేజ్ 1 కింద కరీంనగర్ కొత్తపల్లి హుస్నాబాద్ కి ఫోర్ లైన్ రోడ్డు కి ,250 పడకల ఆసుపత్రి కి శంకుస్థాపన చూసుకొని పనులు కొనసాగుతున్నాయన్నారు. ఎల్లమ్మ చెరువు , మహా సముద్రం గండి టూరిజం అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.పల్లె చెరువు ,కొత్త చెరువు అభివృద్ధి జరుగుతుందన్నారు. హుస్నాబాద్ లో రింగ్ రోడ్డు ఉండాలి ,కబడ్డీ అకాడమీ , డ్రింకింగ్ వాటర్ ఫెసిలిటీ , స్టేడియం అభివృద్ధి ,డిగ్రీ కాలేజీ పక్కన స్థలంలో పార్క్ అభివృద్ధికి ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తామన్నారు. వంగరలో నవోదయ పాఠశాలకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎల్కతుర్తిలో జంక్షన్ అభివృధి చేసుకున్నామని అక్కడే ఐఐటీ బాసర ఏర్పాటుకు కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. గోడౌన్ ల నిర్మాణాలకు మంజూరు అయిందని హుస్నాబాద్ లో పారిశ్రామిక కారిడార్ కి భూసేకరణ పూర్తయిందని దీని ద్వారా ఉపాధి కల్పన జరిగి ఆర్థిక వృద్ధి సాధించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. గౌరవెల్లి కాలువల నిర్మాణానికి నిధులు మంజూరు అవుతున్నాయని ప్రాజెక్ట్ పూర్తి చేసి హుస్నాబాద్ సస్య శ్యామలం చేస్తామని తెలిపారు.ప్రజా పాలన ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లు , సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు,మహిళలకు చీరలు, సున్నా వడ్డీ రుణాలు , పంపిణీ జరుగుతుందని గ్రామగ్రామాన స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సర్పంచ్ ఎన్నికలపై చిగురు మామిడి, హుస్నాబాద్ రూరల్ , టౌన్ , ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాలతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం చేయడానికి జన సమీకరణలో భాగంగా ఇంటింటికి వెళ్ళి కరపత్రాలు పంపిణీ చేయాలన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో వ్యవహరించాల్సిన తీరుపై నేతలకు దిశా నిర్దేశం చేశారు.నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తున్న అభ్యర్థులు క్లీన్ స్వీప్ చేయాలనీ సూచించారు. అందుకోసం నేతలంతా సమన్వయం చేసుకోవాలని సూచించారు. పార్టీ బలోపేతం దిశగా చర్యలు తీసుకుంటూ ఇతర పార్టీల నుండి చేరాలనుకునే నేతలు స్థానిక నేతల సమ్మతితో చేరేలా చర్యలు తీసుకోవాలని మండల అధ్యక్షులకు సూచించారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తున్న అభ్యర్థి ఒక్కరే ఉండి వారు గెలవడానికి మిగిలిన నేతలంతా ఐక్యంగా పని చేయాలనీ ఆదేశించారు. ప్రజా పాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు అయిన నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు ,మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు,200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్, సన్న వడ్లు బోనస్ , రుణమాఫీ ,రైతు భరోసా,ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. తన గెలుపుకు ఎలా పని చేశారో మీ అందరి గెలుపు కోసం పనిచేస్తా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమవతి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ నియోజకవర్గంలోని మండలాల అధ్యక్షులు , ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు.





అక్షర కలం
తెలుగు దినపత్రిక

## ఎస్ ఎస్ టి శిబిరాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ హైమావతి






**అక్షర కలం, సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 30 :**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్, చేర్యాల మండలాలోని నేషనల్ హైవే రోడ్ వెంబడి జిల్లెలగడ్డ ముస్యాల గ్రామాల వద్ద గల ఎస్ ఎస్ టి శిబిరాలను ఆదివారం జిల్లా కలెక్టర్ హైమావతి ఆకస్మికంగా సందర్శించి వాహనాల పరిశీలన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రిజిస్టర్ వెరిఫై చేసి రిజిస్టర్ వెహికిల్ వచ్చిన సమయంను తప్పనిసరిగా రాయాలని విధులు పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. వెహికల్ చెకింగ్ ను వీడియోస్ ను కెమెరాలో చెక్ చేశారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు 24/7 ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలన మొత్తం వీడియో గ్రఫీ తప్పనిసరిగా చెయ్యాలని సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రామ్మూర్తి డిఆర్డిఓ జయదేవ్ ఆర్య తదితరులు ఉన్నారు.

## గాంధీనగర్ లో ఘనంగా మంత్రి వివేక్ పుట్టిన రోజు వేడుకలు



**అక్షర కలం, మందమర్రి నవంబర్ 30:**

పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు గాంధీనగర్ లో వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఎండి జావిధ్ ఖాన్ ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్ర కార్మిక, ఉఫాధి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీనగర్ వాసులు, కాంగ్రెస్ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల శ్రీనివాస్, అన్నం మధుకర్, మహేష్ పాల్గొన్నారు.

# కోల్ ఇండియా పురుషుల కబడ్డీ పోటీల ముగింపు

## వేడుకలకు హాజరైన సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్




**అక్షర కలం/ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:**

కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రొఫెసర్ జయ శంకర్ స్టేడియం, రుద్రంపూర్ నందు గత 3 రోజులపాటు అనగా 28 నుండి నవంబర్ 30 వరకు నిర్వహించిన కోల్ ఇండియా స్థాయి పురుషుల కబడ్డీ పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథి



గా సింగరేణి చైర్మన్ %౮% మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ హాజరై విజేత టీమ్ లకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ సందర్భముగా సింగరేణి చైర్మన్ %౮% మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సింగరేణి సంస్థ కోల్ ఇండియా స్థాయి పురుషుల కబడ్డీ విజయవంతంగా నిర్వహించుకోవటం చాలా సంతోషం అని గత మూడు రోజులుగా నిర్వహించిన పోటీలలో 8 అనుబంధ సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న కబడ్డీ జట్టు క్రీడాకారులు పాల్గొన్న ఈ కబడ్డీ పోటీలలో క్రీడాకారులు అందరూ అద్భుతమైన క్రీడాస్ఫూర్తితో పాల్గొన్నారు అని, క్రీడలలో గెలుపు ఓటములు సహజం అని తెలిపారు. కోల్ ఇండియా అనుబంధ సంస్థలు క్రీడాకారులను ఎంతగానో పోత్సాహిస్తూ దేశ వ్యాప్తముగా ఆటల పోటీలను నిర్వహిస్తూ క్రీడాకారులను ఎంతగానో




ప్రోత్సాహిస్తున్నదని, క్రీడలలో పాల్గొనటం వలన శరీరకముగా నే కాకుండా మానసికం గా కూడా చాలా దృఢం గా ఉంటారని తెలుపుతూ పోటీలలో గెలుపొందిన డబల్యూసిఎల్, సింగరేణి ఎస్ఈసిఎల్ క్రీడాకారులను అభినందించారు.కబడ్డీ పోటీలలో డబల్యూసిఎల్ విజేతగా నిలువగా, సింగరేణి సంస్థ టీం మొదటి రన్నర్ గా ఎస్ఈసిఎల్ రెండవ రన్నర్ గా నిలిచిన టీంలకు సంస్థ చైర్మన్ %౮% మేనేజింగ్ డైరెక్టర్ ట్రోఫీలను అందజేసి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. పోరాడి ఓడిన జట్టు భాధపడకుండా, క్రీడా స్ఫూర్తితో మరింత పట్టుదలతో కృషి చేసి వచ్చే ఏడాది ట్రోఫీ ని గెలవాలని కోరారు.మూడవ రోజు మ్యాచ్ వివరాలు మొదటి సెమీ ఫైనల్ : డబల్యూసిఎల్(43) వీఎస్ ఎన్సిఎల్(14) పోటీపడగా డబల్యూసిఎల్ 43 పాయింట్స్ తో గెలుపొందినది.రెండవ సెమీ ఫైనల్: సింగరేణి (49) వీఎస్ ఎస్ఈసిఎల్(47) పోటీపడగా సింగరేణి 49 పాయింట్స్ తో గెలుపొందినది. ఫైనల్ : డబల్యూసిఎల్(44) వీఎస్ సింగరేణి( 25) పోటీపడగా డబల్యూసిఎల్ 44 పాయింట్స్ తో విజేతగా నిలిచినది. బహుమతుల ప్రధానం అనంతరం ఒలంపిక్ పతాకాన్ని అవనతం చేసి, కబడ్డీ పోటీల కార్యక్రమాన్ని ముగించారు.జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు అధ్యక్షతన జరిగిన ఈ కబడ్డీ ఆటల పోటీలలో చైర్మన్ %౮% మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ తో పాటు డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ (ఈ %౮%ఎం)ఎం. తిరుమలరావు, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) ప్రెసిడెంట్ వి.సీతారామయ్య, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టియూసి) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్, సిఎంఓఏఐ బిఆస జాయింట్ సెక్రటరీ రాజ గోపాల్, కొత్తగూడెం ఏరియా సిఎంఓఏఐ ప్రెసిడెంట్ ఎం.వి.నరసింహా రావు, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ %౮% సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, జిఎం ( ఫైనాన్స్) ఎం. సుబ్బారావు, ఎస్ఓ టు జిఎం జి.వి.కోటి రెడ్డి, ఏరియా ఇంజనీర్ కే.సూర్య నారాయణ రాజు, ఏజిఎం(సివిల్) సిహెచ్.రామ కృష్ణ, డిజిఎం (పర్సనల్) లు జి.వి. మోహన్ రావు, కేసా నారాయణ రావు,వై.వి.ఎల్.వరప్రసాద్,బి.శివ కేశవరావు, కొత్తగూడెం ఏరియా గుర్తింపు సంఘం(ఏఐటియుసి) బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జున రావు, ఐఎన్టీయూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ఎ.ఉపేంద్ర బాబు, అధికారులు, యూనియన్ నాయకులు, స్పోర్ట్స్ మేనేజర్ కే.సునీల్ కుమార్, సూపర్వైజర్ లు, పర్సనల్, ఎస్%౮%పిసి, ఈ%౮%ఎం, సివిల్ శాఖల సిబ్బంది, 8 బొగ్గు సంస్థల జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

# క్యాబేజీ ఉత్పరివర్తనంలో పరివర్తనమా..!

క్యాబేజీ మొక్క డిఎన్ఏలోని ఒక చిన్న భాగాన్ని తొలగించడం ద్వారా తెగుళ్ళు రాకుండా పంట దిగుబడిని పెంచవచ్చని, ఇటీవల పరిశోధకులు వెల్లడించారు. బీజింగ్‌లోని చైనీస్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్‌కు చెందిన స్టేట్ కీ లేబొరేటరీ ఆఫ్ వెజిటబుల్ బయోబ్రీడింగ్ పరిశోధకుల ఫలితం విస్తారమైన పంటకు నాంది పలికింది. ఇప్పుడు మనం చూస్తున్న బిటి విత్తనాల కారణంగా మనకెదురవుతున్న నష్టం వీటి ద్వారా ఉండదని శాస్త్రవేత్తలు హామీ ఇస్తున్నారు. మరి అదేమిటో తెలుసుకుందాం. మన దేశంలో పూర్వం నుంచి సాంప్రదాయ వ్యవసాయం అనవాయితీ. అంటే పంట దిగుబడిలోంచి కొన్ని విత్తనాలను మరుసటి సంవత్సరం పంటకోసం దాచుకుని వాడుకోవటమే. కానీ 2002 నుంచి బిటి విత్తనాల ద్వారా అధిక దిగుబడి వస్తుందనే ఆశతో రైతు బిటి విత్తనాలనాశ్రయించడంతో ఇప్పుడు వ్యవసాయమే నిస్సారమైపోయింది. మరి ఇప్పుడు చెప్పేదీ హైబ్రిడు విత్తనాల గురించే కదా.. అంటే ఒక తేడా ఉంది అంటున్నారు నిపుణులు. బిటి విత్తనాలంటే విత్తనం లోపలికి టాక్సిన్ ప్రోటీన్‌ను ఇంజెక్ట్ చేస్తారు. దాంతో పంట తయారైనప్పుడు కీటకాలు వాటిని తినలేవు. అయితే ఇప్పుడు ఈ బయో బ్రీడింగ్‌లో ఎలాంటి టాక్సిన్ మొక్కకు చేరదు. ఒక జన్యుభాగాన్ని తొలగించడం ద్వారా పంట దిగుబడిని పెంచవచ్చన్నది ఈ ప్రయోగ ఫలితంగా చెబుతున్నారు పరిశోధకులు.

## న్యూక్లియోటైడ్ బేసెస్..

డిఎన్ఏ అణువు రెండు పొడవాటి తంతువులను కలిగి ఉంటుంది. ప్రతి తంతువు న్యూక్లియోటైడ్ బేసెస్ అని పిలువబడే నాలుగు సమ్మేళనాలతో కూడి ఉంటుంది. అవి ఎడినిన్, సైటోసిన్, గ్వానైన్, థైమిన్‌లు. వీటిద్వారా ఏర్పడే రసాయన బంధాలను హైడ్రోజన్ బంధాలు అంటారు. ఎడినిన్, థైమిన్ ఒకతంతువుపై, గ్వానైన్, సైటోసిన్ బేస్‌పెయిర్స్ అంటాము. ఇవి డిఎన్ఏ తంతువులను విడిపోకుండా కలిపి ఉంచుతాయి.క్యాబేజీ మొక్క (బ్రాసికా ఒలేరేసియా) జన్యువు 18 క్రోమోజోమ్‌లు, 1.06 బిలియన్ బేస్-జతలను కలిగి ఉంటుంది. ప్రతి కణం ఒక్కొక్కటి రెండు చొప్పున తొమ్మిది జతలను కలిగి ఉంటుంది. రెండు క్రోమోజోమ్‌ల జతల్లో, ఒక క్రోమోజోమ్ పుప్పొడి నుండి వస్తుంది. ప్రతి క్రోమోజోమ్ జతలోని డిఎన్ఏ ఒకే విధమైన బేస్-జతల క్రమాన్ని కలిగి ఉంటుంది.

## హైబ్రిడైజేషన్..

జతలోని క్రోమోజోమ్‌లలో ఒకదానిలో మాత్రమే ఉత్పరివర్తన జన్యువు ఉన్నట్లయితే, మొక్క పుప్పొడిని తయారుచేయదు. రెండు క్రోమోజోమ్‌లలో ఉంటేనే పుప్పొడి తయారై, పరివర్తన చెందుతుంది. అధిక సామర్థ్యం కలిగిన పురుష-స్టెరైల్ ఉత్పరివర్తన జన్యువుల ద్వారా హైబ్రిడ్ విత్తనాలు ఏర్పడతాయి. ఈ ప్రక్రియలో పుప్పొడి తయారయేటప్పుడు ప్రోటీన్ స్థాయి క్రమంగా ఉంటుంది. బేస్-పెయిర్‌ను తొలగించడం ద్వారా క్యాబేజీ పంటలో హైబ్రిడ్ విత్తనాలను ఉత్పత్తి చేయవచ్చు. ఆ తొలగించిన జన్యువు పేరు వీర-షన1. ఈ జన్యువును జొక్కో ప్రోటీన్ బంధిస్తుంది. అలా బంధింపబడిన సమయంలో ప్రోటీన్ తయారు కాకపోయినా, పుప్పొడిని కప్పి ఉంచకపోయినా ఆ జన్యువు సామర్థ్యాన్ని కోల్పోతుంది. అంటే వంధ్యత్వం వస్తుంది. వీర-షన1 ప్రోటీన్ స్థాయి సమతుల్యంగా ఉంటే ఉత్పరివర్తన సక్రమంగా జరిగి పంట దిగుబడి అధికంగా ఉంటుంది.ఇవి సహజ ఫలదీకరణ ద్వారా ఏర్పడిన విత్తనాల కంటే బలమైన మొక్కలను ఉత్పత్తి చేస్తాయి. ఎందుకంటే కృత్రిమ ఫలదీకరణ లేదా హెటిరోసిస్ వలన త్వరగా, బలంగా పెరిగేందుకు కావలసిన పోషకాలు మొక్కకు అందుతాయి. అయితే హైబ్రిడ్ మొక్కలు విత్తనాలనివ్వవు. సహజంగా ఫలదీకరణ చెంది, ఏర్పడిన విత్తనాలే మరల మొలకెత్తుతాయి. కానీ ఈ ఉత్పరివర్తన ద్వారా ఏర్పడిన విత్తనాలు వంధ్యత్వాన్ని పొందకుండా స్థిరంగా ఉంటాయని కొత్త అధ్యయనాలు వివరిస్తున్నాయి. అదే భవిష్యత్తులోనూ కొనసాగితే ఉత్పరివర్తన వంగడాల ద్వారా మంచి దిగుబడి పంటలను ఆశించగలం.



# బండి సదానంద యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి వివేక్ జన్మదిన వేడుకలు





**అక్షర కలం, మందమర్రి నవంబర్ 30:**

రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు ఆదివారం కాంగ్రెస్ నాయకుడు, అఖిలభారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు బండి సదానంద యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంత్రి వివేక్ జన్మదిన సందర్భంగా పట్టణంలోని మారుతి నగర్ అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సదానంద యాదవ్ మాట్లాడుతూ, రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి కుటుంబం ప్రజా సేవకు మరో పేరు అని, తెలంగాణ ఉద్యమంలో పాల్గొని, ప్రత్యేక తెలంగాణ సాధనలో ప్రముఖమైన పాత్ర వహించడం జరిగిందన్నారు. డాక్టర్ వివేక్ వెంకటస్వామి చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా విజయం సాధించి, మంత్రి పదవి చేపట్టినప్పటి నుండి నియోజకవర్గ అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ఆయన మరెన్నో ఇలాంటి పుట్టినరోజు పండుగలు జరుపుకోవాలని భగవంతుని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో పండ్లు ప్రసాదాలు అందించి, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెమట చుక్కలకు తర్ఫీదుపై అవగాహనా సదస్సు

. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సింగరేణి సిఎండి బలరాం నాయక్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు సింగరేణి సంస్థ చైర్మన్ మేనేజింగ్ అండ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఐఆర్ఎస్ ఆదేశానుసారం ఆదివారం న ఆర్.సి.ఓ.ఏ క్లబ్, రుద్రంపూర్ నందు చెమట చుక్కలకు తర్ఫీదుపై అవగాహనా సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేయడం అయినది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగరేణి సంస్థ చైర్మన్ మేనేజింగ్ అండ్ డైరెక్టర్ . ఎన్.బలరాం ఐఆర్ఎస్ విచ్చేసి ప్రారంభించారు.విశిష్ట అతిథులుగా డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ఈ%ఎం) ఎం. తిరుమల రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథి చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క ఉత్తర్వుల మేరకు మొదటి సరిగా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం చేతుల మీదగా సింగరేణి సంస్థ లో ప్రారంభించబడినది మన సింగరేణి సంస్థ నందు పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగస్తుల పిల్లలకు సమీప యువతకు చెమట చుక్కలకు తర్ఫీదుదేశ విదేశాలలో విద్యా ఉపాధి అవకాశాలపై అవగాహనా సదస్సు కార్యక్రమము ను ప్రారంభిస్తున్నామని,చెమట చుక్కలకు తర్ఫీదు అనేది సింగరేణి సంస్థ తమ ఉద్యోగుల పిల్లలు స్థానిక యువత కోసం ప్రారంభించిన ఒక వినూత్న పథకం. ఈ పథకం దేశ విదేశాల్లో ఉన్నత విద్య, ఉపాధి అవకాశాల గురించి అవగాహన కల్పించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పేరు చెమట చుక్కల శ్రమను సూచిస్తుంది, ఇది సింగరేణి కార్మికుల శ్రమకు ప్రతిరూపంగా నిలుస్తుందని దీని ముఖ్య లక్ష్యం యువతకు ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడం అని సింగరేణి ఉద్యోగుల పిల్లలు సింగరేణి ప్రాంతంలోని స్థానిక యువత కు ముఖ్యంగా కోల్ బెల్ట్ ప్రాంతంలోని సింగరేణి విస్తరించి ఉన్న ప్రాంతాల వారికీ అవగాహన కల్పించడం జరుగుతుందని ఈ పథకం జనవరి 05 2025లో ఈ పథకాన్ని ఈ పథకాన్ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆవిష్కరించారు.సింగరేణి విస్తరించి ఉన్న కోల్ బెల్ట్ ప్రాంతంలోని సింగరేణి ఉద్యోగుల పిల్లలు, స్థానిక యువతకు దేశ, విదేశాల్లో ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించి వారిని మంచి స్థానాల్లో నిలిపేలా ప్రోత్సహించేందుకు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు చెమట చుక్కలకు తర్ఫీదు పేరిట సింగరేణి యాజమాన్యం ఈ పథకానికి రూపకల్పన చేసినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా జివిఎం మాట్లాడుతూ నా కార్యక్రమం సంస్థ చైర్మన్ చేతుల మీదుగా సింగరేణిలో మొదటిగా కొత్తగూడెం



ఏరియా నందు నిర్వహించడం చాలా ఆనందకరంగా ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జీఎంతో పాటు జిఎం (పర్సనల్ ) జి.వి కిరణ్ కుమార్, ఎస్.ఓటు జిఎం జివి కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, డిజిఎం (ఐఈ) ఎన్. యోహాన్, డిజిఎం (ఈ%ఎం) ఏరియా వర్క్ షాప్ జె. క్రిస్టఫర్, కార్పొరేట్ నుండి డి.జి.ఎం (పర్సనల్) బి.శివకేశవరావు, సీనియర్ పిఓ మజ్జి మురళి, ఫైనాన్స్ మేనేజర్ ఎం రమేష్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఇన్ సర్వీస్ టీచర్లను టెట్ నుండి మినహాయించాలి

-సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

-కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్మికులకు చట్టం చేసిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలి

-మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

**అక్షరకలం నల్గొండ**





ఇన్ సర్వీస్ టీచర్లను టెట్ నుండి మినహాయించాలని మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ విస్తృత సమావేశం ఆదివారం తిప్పర్తి మండల కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని సీనియర్ నాయకురాలు బడుగు అరుణ, యస్.టి.యఫ్.ఐ పతాకాన్ని సీనియర్ నాయకులు దేవిరెడ్డి లింగారెడ్డి, టియస్ యుటియఫ్ పతాకాన్ని సీనియర్ నాయకులు చొల్లేటి యోగేంద్రనాథ్ ఆవిష్కరించిన అనంతరం అమరవీరులకు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, కార్మికుల హక్కులను కాలరాస్తూ ఇటీవల కార్మికులకు చట్టం చేసిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, జాతీయ విద్యా విధానం 2020 అమలు ద్వారా విద్యా రంగానికి తీవ్ర నష్టం కలుగుతుందని అన్నారు. మతపరమైన విభజన విద్యార్థుల లో కలిగించే అంశాలు అందులో ఉన్నాయని, దేశంలో మొత్తం పేరిట మూతత్వం పెరిగిపోతున్నదని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మతపరమైన మాలలు వేస్తూ బడికి పంపించటం సరికాదని ప్రైవేట్ పాఠశాలల్లో జటువంటి పద్ధతులు అమలు కావటం లేదని దీని ద్వారా ఉపాధ్యాయులు సక్రమంగా పనిచేయలేక విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టలేకపోతున్నారని, అందరికీ ఒకే విద్య అందాలని, సమానమైన నాణ్యమైన ఉచిత విద్య అందినప్పుడే సమాజాభివృద్ధి జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం విద్యకు బడ్జెట్లో నిధులు పెంచకుండా ఇది ఎలా సాధ్యమౌతుందని, ప్రీ ప్రైమరీ పాఠశాలలు లేకుండా బడిని నడపలేమని తరగతికో గది తరగతికో టీచర్ ఉన్నప్పుడే అది సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రతినెల 700 కోట్లు కేటాయిస్తామని రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించి రెండు నెలలు మాత్రమే కేటాయించిందని పెన్షనర్లకు రావలసిన బకాయిలను చెల్లించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పిఆర్సి నివేదిక తెప్పించుకొని కొత్త స్కేలు ఇవ్వాలని, ఎన్నికల్లో ఉన్న ఐదు డిఏలు చెల్లించడంలో ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి కనిపించడం లేదని, కేంద్రం కార్పొరేట్ అనుకూల విధానాన్ని నియంతృత్వ పోకడలను అనుసరించటం వలన జిడిపి 7.8 నుండి 6.4 పడిపోయిందని, ఈ ఏడాది సెప్టెంబర్ నాటికి నిరుద్యోగ రేటు 9.2 శాతం గా ఉన్నదని అన్నారు. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి మాట్లాడుతూ.. అభ్యుదయ భావజాలంతో జాతీయ భావాలతో రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని, విద్యకు 60 శాతం గ్రాంటును కేంద్రమే ఇవ్వాలని, పాఠశాల సర్వీస్ పూర్తి చేసిన ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష ( టెట్ ) అవసరమని చెప్పడం సరికాదని దీనివల్ల 40 లక్షల మంది ఉపాధ్యాయులు ఉద్యోగాలను కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై దేశంలోని కొన్ని రాష్ట్రాలు రివ్యూ పిటిషన్ సుప్రీంకోర్టులో వేశాయని పార్లమెంటులో దీనిపై సవరణ చేయాలని జాతీయస్థాయిలో ఎస్టిఎఫ్ఐ, టిఎస్ యుటిఎఫ్ పోరాటాలు చేస్తుందని ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ తగ్గటానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని, ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అందరి బడిగా మార్చాలని అది కొందరు బడి కాకూడదని, ప్రభుత్వ పాఠశాలల లో ఎన్రోల్మెంట్ తగ్గటానికి ఉపాధ్యాయులే కారణమని చెప్పటం సరి కాదని పెండింగ్ లో ఉన్న ఐదు డీఏలను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 2024 తర్వాత రిటైర్ అయిన ఉద్యోగులకు పెన్షనరీ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని, కేంద్రం రాష్ట్రాలను అణచివేసే ధోరణి మానుకోవాలని విద్య కేంద్రం నుండి అధిక నిధులు మంజూరు చేయాలని ఈ విద్యా సంవత్సరంలో గతం కంటే ఎక్కువ మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని తెలంగాణ ప్రభుత్వం పూర్వ ప్రాథమిక విద్య నుండి యూనివర్సిటీ విద్య వరకు సమీక్షించి సమూలంగా మార్పులు తెచ్చేందుకు ప్రయత్నించాలని అన్నారు. నల్లగొండ జిల్లా టిఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు బక్కా శ్రీనివాసాచారి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు చిలుక రాజు రాములు, ముదిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, జి. నాగమణి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎడ్ల సైదులు, రాష్ట్ర సాంస్కృతిక కన్వీనర్ నల్ల నరసింహ, జిల్లా ఉపాధ్యక్షులు నర్రా శేఖర్ రెడ్డి, జిల్లా కోశాధికారి వడ్డ రాజు, సీనియర్ నాయకులు పిన్నం వీరాచారి, జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నూరి వెంకటరమణారెడ్డి, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎస్. సోమయ్య, తెలంగాణ పౌర స్పందన వేదిక జిల్లా అధ్యక్షుడు పాల్వాయి అంజిరెడ్డి, టాప్ రా జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్, తెలంగాణ సాహితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్, జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాఫెల్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు నలప రాజు వెంకన్న , యాట మధుసూదన్ రెడ్డి, ఎం. మురళయ్య, గేర నరసింహ, మార్తా శ్రీనివాసరెడ్డి, రావుమల్ల రమాదేవి, కాశిరెడ్డి కృష్ణారెడ్డి, పగిల్ల సైదులు, జాల అరుణ, కొమర్రాజు సైదులు, గుంటిల వెంకటయ్య, గుండా వేదశ్రీ, పగిడిపాటి నరసింహ ఎర్ర నాగుల సైదులు, చిన్న వెంకన్న, భాను ప్రకాష్, చింతమళ్ళ వరలక్ష్మి , గిరి యాదయ్య, సురేందర్ రెడ్డి, రాకేష్ కుమార్, గోన శ్రీలత, వాయిస్ ఆఫ్ తెలంగాణ కన్వీనర్ దాసరి ప్రభాకర్, తిప్పర్తి మండలం అధ్యక్షులు ఎండి. ఖైరుద్దీన్, ప్రధాన కార్యదర్శి అడిమల్ల శ్రీనివాస్, నాగరాజు, పుణ్యావతి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు గరం కోట్లు పంపిణీ



**అక్షర కలం, మందమర్రి నవంబర్ 30:**

రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం నృత్య కళా సమాఖ్య జిల్లా అధ్యక్షుడు రాకం సంతోష్ ఆధ్వర్యంలో పట్టణ మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న 35 మంది పారిశుద్ధ్య కార్మికులకు గరం కోట్లు పంపిణీ చేశారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు ముఖ్యఅతిథిగా హాజరై, కార్మికులు గరం కోట్లు అందజేశారు. ఈ సందర్భంగా రాకం సంతోష్ మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాటాల్లో పాల్గొని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన నేత గడ్డం వివేక్ వెంకటస్వామి అని కొనియాడారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజలకు సేవ చేయాలని భగవంతుని వేడుకున్నారు. చెన్నూరు ప్రజల కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడు మంత్రి వివేక్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి హనుమాండ్ల మధు, జిల్లా నృత్య కళా సమాఖ్య సభ్యులు రామగిరి అర్జున్, వేల్పుల రమేష్ బాబు, వడ్ల సాయి, పాల్గొన్నారు.

# కల్లూరు ఎసిపి చేతులమీదుగా యువభారత్ శక్తి ఫౌండేషన్ సేకరించిన ఫండ్ అందజేత

**అక్షర కలం/ సత్తుపల్లి**

యువ భారత్ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సత్తుపల్లి మండలం రామానగరం గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన నక్క మనీషా గత కొన్ని రోజులుగా వెన్నుపూస సమస్యలతో బాధపడుతూ హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది. ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న విషయాన్ని తెలుసుకున్న యువ భారత్ శక్తి ఫౌండేషన్ సోషల్ మీడియా ద్వారా దాతల సహాయ సహకారాలతో రూ. 45,000/- ఫండింగ్ వసూలు చేయడం జరిగింది.ఆ మొత్తం రూ. 45,000/- లు కల్లూరు ఎసిపి వసుంధర యాదవ్ ఐపిఎస్ చేతుల మీదుగా నక్క



మనీషా అన్న లక్ష్మణ్ రావుకి అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఏసీపీ వసుంధర యాదవ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న మహిళ ప్రాణాలు కాపాడటానికి ముందుకు వచ్చి సహాయం చేసిన యువ భారత్ శక్తి ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించి ఎంతో మందిని ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ముఖ్య సభ్యులు పాల్గొన్నారు.

# రాజు వెడ్స్ రాంబాయి సినీ హీరోయిన్ ను సత్కరిస్తున్న ఇల్లందు రిప్రజెంటేటివ్ యశోద ర్.

ప్రేమంటే ఇదేనంటూ కళ్ళకు కట్టినట్టు చూపించిన రాజు వెడ్స్ రాంబాయి సినిమా.



**ఇల్లందు /అక్షర కలం :-**

రాజు వెడ్స్ రాంబాయి సినిమా మధ్యతరగతి కుటుంబాల మధ్య జరిగిన ఒక ప్రత్యేక యదార్థ ప్రేమ విషాద గాధని కళ్లకు కట్టినట్టుగా ఎక్కడ బోరు లేకుండా కథ గమనాన్ని నడిపించిన దర్శకుడికి ఇదే మా పాత్రికేయ అభినందనలు. సినిమాని శనివారం మొదటి షో చూశాను. సినిమా అయినప్పటికీ ప్రేక్షకులు కొంతమంది అలాగే కూర్చోవడం ఆశ్చర్యాన్ని కలిగించింది. కూతురు ప్రేమను అంగీకరించని తండ్రి అంగీకరిస్తున్నట్టుగా నటిస్తూ కూతురికి జబ్బు పేరుమీద ఇంజక్షన్ చేయడం, కూతురు రుతోపాటు అల్లుడిని కూడా చంపే ప్రయత్నానికి పడి కట్టె పాత్రలో వెంకన్న అద్భుతంగా నటించాడు. హీరో హీరోయిన్లు కొత్త అయినప్పటికీ ఎంతో మెచ్యూరిటీగా నటించారు. ఈ సినిమాని ప్రతి ఒక్కరు చూడాల్సిన అద్భుత సినిమాగా మనం చెప్పవచ్చు. చిన్న సినిమాను పెద్ద సినిమాగ కుటుంబ సమేతంగా చూసి ఆదరించడం తో ఈ సినిమా అగ్ర సినిమాగా అవతరించిందనటంలో సందేహం లేదని చెప్పవచ్చు.

# ఓట్ల దొంగలున్నారు..జాగ్రత్త!

ప్రజలకు హెచ్చరిక- టిబిఎస్ఎస్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 30:**

రాబోయే ఎన్నికల సందర్భంలో ఓటర్ల హక్కులను రక్షించాలనే ఉద్దేశంతో తెలంగాణ బలహీనవర్గాల సంక్షేమ సంఘం ప్రజలకు ఒక ముఖ్యమైన హెచ్చరికను విడుదల చేసింది. ఇటీవల కొన్ని ప్రాంతాలలో ఓటర్ వివరాలు సేకరిస్తున్నట్టుగా చెప్పి మోసపూరిత చర్యలు జరుగుతున్నాయన్న సమాచారం నేపథ్యంలో ఈ అవగాహన సందేశం ఇచ్చింది.

సంఘం ప్రజలకు చేసిన సూచనలు: ఓటర్ కార్డు, ఆధార్ నంబర్, మొబైల్ ఓటిపి వంటి వ్యక్తిగత వివరాలు ఎవరికి ఇవ్వవద్దు. అధికారిక గుర్తింపు లేకుండా ఇంటింటికీ తిరుగుతూ వివరాలు అడిగేవారి పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఓటర్ నమోదు, సవరణలు, మార్పులు వంటి సేవలు అధికారిక ఎన్నికల కమిషన్ వెబ్సైట్ లేదా సంబంధిత ప్రభుత్వ కార్యాలయాల్లోనే చేయాలి. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే 1950 హెల్ప్లైన్ కు లేదా స్థానిక ఎన్నికల అధికారులకు సమాచారం ఇవ్వాలి.

# ప్రపంచంలో సందర్శించాల్సిన 25 అత్యుత్తమ ప్రదేశాలు ఇవే!

**పర్యటనలే మనిషిని పరిపూర్ణుడిని చేస్తాయి. 'ఓ ఏడాది గడిచిపోయే సరికి ఇంతకుముందు చూడని ప్రదేశానికి వెళ్లిరావాలి' అంటారు బౌద్ధ గురువు దలైలామా. ఇంటినుంచి అడుగు బయట పెట్టకపోతే మాత్రం ఉన్నచోటనే ఉండిపోతాం. అదే కొత్త ప్రదేశాలను చుట్టేసి వస్తే కొత్త అనుభూతులు, సరికొత్త అనుభవాలు పోగేసుకుంటాం. మనసు విశాలమవుతుంది. ఇలాంటి దర్శనీయ స్థలాలు ప్రపంచంలో చాలానే ఉంటాయి. వాటిలోంచి ఈ ఏడాది సందర్శించాల్సిన 25 అత్యుత్తమ ప్రదేశాలను సిఫారసు చేస్తున్నారు పర్యాటక నిపుణులు. మనం ఎంచుకునే చోటును బట్టి, మన జీవనశైలిని బట్టి వ్యయాలు మారుతూ ఉంటాయి. శ్రీలంక రాజధాని కొలంబో సమీపంలోని సముద్రతీర నగరం నెగొంబో. బండారనాయకే అంతర్జాతీయ విమానాశ్రయానికి దగ్గర్లోనే ఉంటుంది. సముద్రపు కయ్య (లగూన్)ను అనుసరించుకుని ఉన్న నెగొంబో శ్రీలంకలో పురాతనమైన చేపల పరిశ్రమకు నెలవైన నగరం. ఇక్కడి బీచ్ ప్రశాంతంగా ఉంటుంది.**

సముద్రం మీద మత్స్యకారులు చేపల్ని వేటాడే దృశ్యాలు కట్టిపడేస్తాయి. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో సముద్రంలో మునిగిపోయిన బ్రిటిష్ సరుకు రవాణా విమానాన్ని చూడటానికి డైవింగ్ సదుపాయం ఉంటుంది. తీర ప్రాంతంలో మడ అడవులు ప్రత్యేక ఆకర్షణ. వీటిని చూడటానికి పడవ సదుపాయం ఉంది. అలా వెళ్తూ వెళ్తూ నీటి ఉడుములు, వలస పక్షులను చూసి పరవశించిపోవచ్చు. ఇక్కడికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న మున్నేశ్వరం దేవాలయం, స్థానికంగా ఉండే చేపల మార్కెట్ కూడా దర్శనీయమే. ఇక్కడి పెద్దపెద్ద హొటళ్లు విండ్ సర్ఫింగ్, సెయిలింగ్, స్కీయింగ్ సదుపాయాలు కూడా కల్పిస్తుండటం విశేషం.

## కోహ్ కేర్, కాంబోడియా

కాంబోడియా దేశంలోని పవిత్ర నగరం. నాలుగున్నర చదరపు మైళ్ల విస్తీర్ణంలో నెలకొన్న దేవాలయాల సముదాయమే కోహ్ కేర్. ప్రసాత్ థామ్ అనే ఏడంతస్తుల పిరమిడ్ ఇక్కడి ప్రసిద్ధ నిర్మాణం. రకరకాల శిల్పాలు, రాతి చెక్కడాలు, కొలనులు, పురాతన నిర్మాణాలతో పెనవేసుకుని భారీగా పెరిగిపోయిన చెట్లు ప్రధాన ఆకర్షణ. దగ్గరి విమానాశ్రయం సియెమ్ రీప్.

## ముస్తాంగ్, నేపాల్

నేపాల్ హిమాలయ దేశంగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడి ముస్తాంగ్ ప్రాంతం చూపు తిప్పుకోనివ్వని అన్నపూర్ణ, ధవళగిరి హిమగిరులు, పర్వతాల మధ్య మలుపులు తిరుగుతూ లోయల్లో హొయలొలికే నదులు, మంచుకొండల నుంచి నెమ్మదిగా జాలువారుతున్న హిమనదాలు, ఎత్తుపల్లాలతో కూడుకున్న లోయలు, జడలబర్రెలు, గొర్రెలతో ముస్తాంగ్ ప్రాంతం చూడముచ్చటగా ఉంటుంది. మనదేశానికి పొరుగునే ఉండే నేపాల్‌లో పర్యటన సులభమే.

## అల్మాటీ, కజక్‌స్తాన్

మధ్య ఆసియా దేశం కజక్‌స్తాన్‌లో అతిపెద్ద నగరం. పురాతనమైన సిల్క్‌రోడ్‌లో వెలసిన అల్మాటీ కజక్‌స్తాన్‌లో అత్యంత అందమైన నగరం. ట్రాన్స్ ఇలి ఆల్టాయ్ పర్వతాల నేపథ్యంతో ఉండే అల్మాటీ మంచి ప్రణాళికతో, దారికి రెండువైపులా చెట్లతో కూడిన రోడ్లు, లెక్కలేనన్ని పార్కులు, తోటలతో సందర్శకులకు మధురానుభూతులను అందిస్తుంది. ఇక్కడి అసెన్షన్ కేథడ్రెల్ ప్రపంచంలోనే రెండో అత్యంత ఎత్తయిన కొయ్య కట్టడం. దీన్ని 1907లో నిర్మించారు.

## డొమినికా

కరీబియన్ దీవుల్లో కొలువైన 750 చదరపు కిలోమీటర్ల దేశం డొమినికా. అగ్నిపర్వతాలు, ఉష్ణమండల వర్షారణ్యాలు, అంతెత్తునుంచి జాలువారే జలపాతాలు ఇక్కడి ఆకర్షణ. అందుకే దీన్ని 'ప్రకృతి ద్వీపం' (నేచర్ ఐలాండ్) అని పిలుచుకుంటారు. దట్టమైన అడవులు, అందమైన రోజో లోయ, దాదాపు 200 అడుగుల వెడల్పుతో.. పొగలుకక్కుతూ మరిగే నీటి సరస్సు సందర్శనీయ స్థలాలు.


## మసా అండ్ కరారా, ఇటలీ

కళా ప్రేమికులకు స్వర్గధామం ఇటలీలోని మసా అండ్ కరారా ప్రావిన్స్. మన హిమాలయాలను తలపించే అపువన్ ఆల్ప్స్ పర్వతాలు ఇక్కడ ప్రధాన ఆకర్షణ. ప్రపంచ ప్రసిద్ధ పాలరాతి గనులు ఇక్కడే ఉన్నాయి. మైఖేలాంజిలో రూపొందించిన సుప్రసిద్ధ శిల్పం డేవిడ్ ఇక్కడి పాలరాతితో తీర్చిదిద్దిందే. రోడ్డు వారగా శిల్పుల ఉలి సవ్వళ్లు వినిపించడం మసా అండ్ కరారా విలక్షణత. ఆల్ప్స్ పర్వతాలకు తోడు మధ్యధరా సముద్రతీర బీచ్‌లు, భారీతనం ఉట్టిపడే క్రైస్తవ కేథడ్రెల్‌లు, మధ్యయుగాల ఐరోపా చరిత్రను గుర్తుకుతెచ్చే కోటలకు మసా అండ్ కరారా పెట్టింది పేరు.

## లద్దాక్, భారత్

హిమాచల్‌ప్రదేశ్‌లోని రోహ్‌తాంగ్ కనుమ మీదుగా అటల్ టన్నెల్ గుండా సాగిపోతే కేంద్రపాలిత ప్రాంతం లద్దాక్ చేరుకుంటాం. ఆకాశాన్ని అందుకునే హిమాలయాలు, పాతాళాన్ని తాకే పర్వత లోయలు, సింధు, ష్యోక్ నదుల ఒయ్యారపు మలుపులు, బౌద్ధ మఠాలు, జడలబర్రెలు, కొండగొర్రెలు, నల్లమెడ కొంగలు, స్వచ్ఛమైన సరస్సులు లద్దాక్ ఆకర్షణలు. ఇక్కడి పెద్ద పట్టణమైన లేహ్‌లో మార్కెట్లు, మ్యూజియంలు, తొమ్మిది అంతస్తుల రాజభవనం చూడదగిన ప్రదేశాలు.





## బ్రెసీలియా, బ్రెజిల్

దక్షిణ అమెరికా ఖండంలో పెద్దదేశం బ్రెజిల్ రాజధాని నగరం బ్రెసీలియా. ప్రణాళికా బద్ధంగా నిర్మించిన ఈ నగరం అధునాతనమైన తెల్లటి భవంతులకు తార్కాణం. బ్రెజిల్ దేశపు అధ్యక్షుడి నివాసం పలాసియో డ అల్వొరడా కొత్త రూపాన్ని సంతరించుకుని ఈ ఏడాది మళ్లీ ప్రారంభం కానుంది. ఆధునిక నగర ప్రణాళికకు నమూనాగా నిలిచే బ్రెసీలియా నగరానికి యునెస్కో ప్రపంచ వారసత్వ స్థలాల జాబితాలో చోటు దక్కింది.

## యమగూచి, జపాన్

స్వచ్ఛమైన ఉద్యానవనాలు, ఐదు అంతస్తుల రూరికోజీ ఆలయ పగోడాకు ప్రసిద్ధి చెందిన నగరం యమగూచి. వందల ఏండ్ల చరిత్ర కలిగిన బౌద్ధ మందిరం రూరికోజి పగోడాను జపాన్ జాతీయ సంపదల్లో ఒకటిగా పరిగణిస్తారు. ఇక నగరంలోని మలుపులు మలుపుల వీధులు యుద్ధ వ్యూహాన్ని అనుభూతికి తెస్తాయి.

## న్యూజిలాండ్

దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలో ఆస్ట్రేలియాకు దగ్గరగా ఉన్న దేశం న్యూజిలాండ్. ఉత్తర, దక్షిణ న్యూజిలాండ్ ప్రధాన దీవులు కాగా,



చిన్నచిన్న దీవులు అనేకం ఉన్నాయి. క్రియాశీల అగ్నిపర్వతాలు, చూపు తిప్పుకోనివ్వని గుహలు, హిమనదాలతో ఏర్పడిన లోతైన సరస్సులు, అందమైన లోయలు, పొడవైన బీచ్‌లు, మంచుతో కప్పి ఉండే ఎత్తయిన పర్వతాలకు నిలయం ఈ దేశం. కివీ పక్షులు మరో ఆకర్షణ. న్యూజిలాండ్‌ను రోడ్డు ద్వారా వెళ్తూ చూడాలని పర్యాటకులు కోరుకుంటారు. కానీ రైలులో చుట్టేయడం గొప్ప అనుభూతిని ఇస్తుంది. ఇలా న్యూజిలాండ్‌ను తిరగడానికి 17 రోజులు పడుతుంది.

మావుయీ, అమెరికా

అమెరికాకు చెందిన హవాయీ దీవుల్లో భాగమే ఈ మావుయీ ద్వీపం. పసిఫిక్ మహాసముద్రం ఓ వైపు.. కాలుష్యం జాడలు లేని స్వచ్ఛమైన బీచ్‌లు, కొబ్బరిచెట్లు, ఎత్తయిన పర్వతాలతో కూడిన 700 చదరపు కిలోమీటర్ల ద్వీపం ఇది. హాలియాకలా నేషనల్ పార్క్ ప్రత్యేక ఆకర్షణ. ఇక కామావుల్ స్టేట్ బీచ్‌లో ముఖానికి స్నార్కెల్ పెట్టుకొని సముద్ర గర్భాన్ని చూస్తూ ఈదులాడొచ్చు. బీచ్‌లో సేదదీరుతూ సముద్ర తాబేళ్లను చూస్తూ అవ్యక్తమైన ఆనందానుభూతికి లోనుకావొచ్చు.

## మోనార్క్ బటర్‌ఫ్లై బయోస్ఫియర్ రిజర్వ్, మెక్సికో

ఉత్తర అమెరికా దేశం మెక్సికోలో సుమారు 1,40,000 ఎకరాల్లో విస్తరించిన అటవీ ప్రాంతం.. మోనార్క్ బటర్‌ఫ్లై బయోస్ఫియర్ రిజర్వ్. శిశిరం వచ్చిందంటే సరి.. బహుదూరాల నుంచి వలసవచ్చిన కోట్లాది మోనార్క్ జాతి సీతాకోకచిలుకలు ఈ పార్కులో సందడిచేస్తాయి. ఈ వలస కాలంలోనే సీతాకోకచిలుకలు నాలుగు తరాలు పుట్టి మరణిస్తాయట. యునెస్కో వారసత్వ ప్రదేశంగా గుర్తింపు పొందిన ఈ బయోస్ఫియర్ రిజర్వ్ మెక్సికో నగరానికి 100 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది.

## తెస్సాలోనికి, గ్రీస్

గ్రీస్ దేశంలో ఏజియన్ సముద్ర తీరంలో ఉన్న ఈ నగరం పర్యాటక ప్రియులు అత్యధికంగా తరలివచ్చే ప్రదేశాల్లో ఒకటిగా ప్రసిద్ధిచెందింది. క్రీస్తుపూర్వం నాలుగో శతాబ్దంలో 'గ్రీకువీరుడు' అలెగ్జాండర్ ద గ్రేట్ సోదరి తెస్సాలోనికె పేరుమీదుగా ఆమె భర్త కసాండర్ ఆఫ్ మాసిడోన్ స్థాపించాడు. ప్రాచీన గ్రీకుల కాలపు కట్టడాలు, బైజాంటైన్ సామ్రాజ్యం మొజాయిక్ చిత్రాలు, ఒట్టోమాన్ తురుష్కుల కాలపు కట్టడాలతో ప్రాచీన, మధ్యయుగ, ఆధునిక లక్షణాలతో అలరారుతున్న నగరం తెస్సాలోనికి.

## సింగపూర్

ఆసియా ఖండానికి చెందిన నగర దేశం సింగపూర్ నిజంగానే పర్యాటకుల స్వర్గధామం. హిందూ మహాసముద్రం, పసిఫిక్ మహాసముద్రాలను కలిపే మలక్కా జలసంధి ప్రాంతంలో భూమధ్య రేఖ సమీపంలో నెలకొన్న సింగపూర్‌లో%ా% మెరీనా బే బీచ్ ఇసుకతిన్నెలు, కళ్లు చెదరగొట్టే ఉద్యానవనాలు, కోలాహలంగా ఉండే ఆర్చర్డ్ రోడ్, మండాయ్ అభయారణ్యంలోని పక్షుల పార్కు, పులావు సెంటోసా ద్వీపాలు, సింగపూర్ నేషనల్ మ్యూజియం, ప్రపంచంలోనే అత్యంత అరుదైన మాంగ్రూవ్ అడవులకు నిలయమైన సుంగేయి బులోహ్ వెట్‌లాండ్ అభయారణ్యం ప్రధాన సందర్శన స్థలాలు.

## జెనీవా, స్విట్జర్లాండ్

ప్రకృతి అందాల దేశం స్విట్జర్లాండ్‌లో రెండో పెద్ద నగరం జెనీవా. అనేక అంతర్జాతీయ సంస్థలు ఈ నగరం కేంద్రంగా పనిచేస్తున్నాయి. చాక్లెట్లు, గడియారాలకు జెనీవా ప్రసిద్ధి. ఇక్కడ జెట్ డిఈఎయూ ఫౌంటెయిన్, పూల గడియారం ఎల్‌హార్లోగ్ ఫ్లూరీ, సెయింట్ పియర్ కేథడ్రెల్, ప్లేస్ డ్యు బోర్గ్‌డిఫోర్ తదితర ప్రదేశాలు దర్శనీయాలు. ఇక్కడికి 17 కిలోమీటర్ల దూరంలో ఉన్న సీఈఆర్‌ఎన్ పరిశోధన కేంద్రం ప్రధాన ఆకర్షణ.

## పారిస్, ఫ్రాన్స్

ఫ్రాన్స్ రాజధాని నగరం పారిస్ ఫ్యాషన్‌కు, ఈఫిల్ టవర్‌కు పేరుగాంచింది. 2024 ఒలింపిక్స్, పారాలింపిక్ ఆటలపోటీలకు ఈ నగరం ఆతిథ్యం ఇస్తున్నది. ఈఫిల్ టవర్‌తోపాటు నోటర్ డామ్ కేథడ్రెల్, లోవర్ మ్యూజియం, ఢిల్లీలోని ఇండియా గేట్‌ను పోలినఆర్క్ ఆఫ్ ట్రయంఫ్, వర్సైయిల్స్ రాజభవనం, డిస్నీలాండ్ చూడదగ్గ స్థలాలు. సీన్ నదిపై నౌకా విహారం అదనపు ఆకర్షణ.

## బ్రూనీ ఐలాండ్, ఆస్ట్రేలియా

ఆస్ట్రేలియా టాస్మేనియా రాష్ట్రంలో పసిఫిక్ మహాసముద్రంలో నెలవైన ద్వీపం బ్రూనీ ఐలాండ్. ఉత్తర, దక్షిణ బ్రూనీ భూభాగాలను కలిపే ఇరుకైన భూసంధి ఇక్కడి ప్రధాన ఆకర్షణ. కుడిఎడమలుగా విస్తరించిన సముద్రం మధ్య రోడ్డు ప్రయాణం ఓ వర్ణించలేని అనుభూతి. ఈ ద్వీపాన్ని మొదటగా 1642లో నెదర్లాండ్స్ నావికుడు ఏబెల్ టాస్మాన్ గుర్తించాడు. గార్డెన్ సీడ్ బ్యాంక్‌లో విత్తనాలు సేకరించవచ్చు. దీనికోసం టాస్మేనియన్ వాకింగ్ కంపెనీ, రాయల్ టాస్మేనియన్ బొటానికల్ గార్డెన్ ఉమ్మడిగా వృక్షశాస్త్ర విజ్ఞానం పెంచుకునేందుకు మూడు రోజుల ట్రెకింగ్ సదుపాయం కల్పించాయి.

## లేక్ టోబా, ఇండోనేషియా

ఇండోనేషియా దేశం సుమత్రాలో 1,707 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో వ్యాపించిన అగ్నిపర్వత సరస్సు లేక్ టోబా. సరస్సు మధ్యలో



పులావు సామోసిర్ ద్వీపం ఉంటుంది. సుమారు 70,000 సంవత్సరాల కింద అగ్నిపర్వత విస్ఫోటనం వల్ల ఈ సరస్సు ఏర్పడింది. పులావు సామోసిర్ బతక్ తెగ ఆదివాసుల సాంస్కృతిక కేంద్రం. కొన్ని రోజులపాటు అడవిలో అలా ప్రశాంతంగా తిరిగి రావాలనుకునే వారికి గొప్ప పర్యాటక ప్రదేశం లేక్ టోబా. అయితే, సరస్సులో నీటి నాణ్యత ఒక్కో దగ్గర ఒకోలా ఉంటుంది. స్థానికులను అడిగి అనువైన చోట మాత్రమే లోపలికి అడుగుపెట్టాలి. ఈ సరస్సులోని నీరు అసహాన్ నది గుండా మలక్కా జలసంధిలో కలిసిపోతుంది.

## సావో నేషనల్ పార్క్, కెన్యా

ఆఫ్రికా ఖండ దేశం కెన్యాలో 22,000 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో విస్తరించిన అభయారణ్యం సావో నేషనల్ పార్క్. ప్రపంచంలో అతిపెద్ద జాతీయ ఉద్యానవనాల్లో ఇది ఒకటి. ఆఫ్రికా ఏనుగులు, సింహాలు, వివిధ రకాల కోతులు, అడవి దున్నలు, ఖడ్గమృగాలు, నీటి ఏనుగులు, హార్టిబీస్ట్ అనే జింకలు, జిరాఫీలు, జీబ్రాలు, వందలాది పక్షిజాతులతో సావో నేషనల్ పార్క్ సందర్శకులకు కనువిందు చేస్తుంది.

## పాసాడెనా, అమెరికా

కాలిఫోర్నియా రాష్ట్రంలో లాస్ ఏంజెల్స్ కౌంటీలో కొలువైన నగరం పాసాడెనా. సెయింట్ గాబ్రియెల్ పర్వతాల నేపథ్యంతో ఈ నగరం చూడముచ్చటగా ఉంటుంది. దీన్ని 1874లో థామస్ బి. ఇలియట్ స్థాపించాడు. పాసాడెనా అంటే 'లోయకు కిరీటం' అని అర్థం. చుట్టుపక్కల ఉన్న జలపాతాలు, ఏంజెలిస్ నేషనల్ పార్కు పాసాడెనాకు ప్రత్యేక ఆకర్షణలు.

## బాజ్ ఎన్‌వావ్‌జో ఇటా కుక్వేని, అమెరికా

అరిజోనా రాష్ట్రంలో భౌగోళిక అద్భుతం గ్రాండ్ కాన్యాన్ పరిసరాల్లో నెలకొంది. దీన్ని గత ఏడాది ఆగస్టులో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ జాతీయ స్మారకంగా ప్రకటించారు. తొమ్మిది లక్షల ఎకరాల్లో విస్తరించిన బాజ్ ఎన్‌వావ్‌జో పీఠభూములు, కాన్యాన్లు, ఇతర భౌగోళిక అద్భుతాలతో వావ్ అనిపిస్తుంది. 3,000 వరకు సాంస్కృతిక, చారిత్రక ప్రాధాన్యం ఉన్న స్థలాలు దీని సొంతం. ఆధ్యాత్మికంగానూ ప్రాధాన్యం కలిగిందే. సిందూరపు రంగు పర్వత భాగాలు, ఇతర వన్యప్రాణులు కనువిందు చేస్తాయి.

## వాలెన్షియా, స్పెయిన్

స్పెయిన్‌లో మధ్యధరా సముద్ర తీరంలో నెలకొన్న నగరం. 2,100 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన నగరం వాలెన్షియా. ద సిటీ ఆఫ్ హండ్రెడ్ బెల్ టవర్స్ అని ఈ నగరానికి మారుపేరు. ఈ స్తంభాలలో మిగులెటె టవర్, టవర్ ఆఫ్ సాంటా కాటలినా ప్రసిద్ధిచెందినవి. నగరం మధ్యలో ఉన్న లా సియో కేథడ్రెల్ కూడా సందర్శనీయ స్థలమే. మధ్యయుగాలకు చెందిన వాలెన్షియా రాజుల కట్టడాలు ఆశ్చర్యపరుస్తాయి. ఎన్నో ఉద్యానవనాలు, ఆర్ట్ మ్యూజియంలు, సిరామిక్స్‌కు వాలెన్షియా పెట్టిందిపేరు. కన్ను ఆకారంలో ఉండే ఎల్‌హెమిస్‌ఫెరిక్, నీళ్లలో ఉండే ఎల్‌ఓషనోగ్రఫిక్ సిటీ కూడా చూడదగినవే. నడుస్తూనే వాలెన్షియాను చుట్టేయవచ్చు.

## సాలార్ డి ఉయుని, బొలీవియా


దక్షిణ అమెరికా దేశమైన బొలీవియాలో ఆండీస్ పర్వతాల్లో 12,000 అడుగుల ఎత్తులో నెలకొన్న ఉప్పు నీటి సరస్సు సాలార్ డి ఉయుని. ఆల్టిట్యూడ్ సిక్‌నెస్‌కు గురయ్యే ప్రమాదం పొంచి ఉన్న సాలార్ డి ఉయునికి ప్రయాణించడం సాహసమే. పురాతన సరస్సులు ఎండిపోవడంతో కేవలం లవణాలు మాత్రమే మిగిలిపోయిన నేల ఇది. 10,000 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించిన తెల్లటి ఉప్పునేల మీద సర్‌సర్‌మని మన అడుగుల సవ్వడి తప్ప మరే శబ్దం వినిపించదు.

## ఔరికా లోయ, మొరాకో

మధ్యధరా, అట్లాంటిక్ మహాసముద్రాల్ని ఆనుకుని ఉన్న మొరాకో దేశంలో అట్లాస్ పర్వతాలు ఉన్నాయి. వీటిలోభాగమే ఔరికా లోయ. ఎత్తయిన అట్లాస్ పర్వతాల మధ్య మలుపులు తిరిగే ఔరికా నది వల్లే ఈ ప్రాంతానికి ఈ పేరు. సెట్టి %-% ఫత్మా అనే గ్రామం దగ్గర్లో.. ఏడు జలపాతాల కలయికగా ఔరికా జలపాతాలు ఉంటాయి. సంప్రదాయ అమాజిగ్ ఇండ్లు కూడా సందర్శనీయ స్థలాలే.

## క్రేటర్స్ ఆఫ్ మూన్, అమెరికా

అమెరికాలోని ఇడాహో రాష్ట్రంలో అగ్నిపర్వత పేలుళ్లు, లావా ప్రవాహం వల్ల ప్రత్యేకతను సంతరించుకున్న ప్రాంతం. దాదాపు నాలుగు లక్షల ఎకరాల్లో విస్తరించిన క్రేటర్స్ ఆఫ్ మూన్‌ను అమెరికా ప్రభుత్వం 1924లో జాతీయ ప్రాధాన్యంగల ప్రాంతంగా ప్రకటించింది. అగ్నిపర్వత పేలుళ్ల వల్ల ఏర్పడిన ఎగుడు దిగుళ్లతో ఈ ప్రాంతం అచ్చంగా చందమామ ఉపరితలాన్ని గుర్తుకుతెస్తుంది. అందుకే 'క్రేటర్స్ ఆఫ్ మూన్' అని పేరుపెట్టారు. లావా ప్రవాహం గడ్డకట్టి ఉంటుంది కాబట్టి, ఇక్కడ వృక్షాలు అంతగా కనిపించవు. వర్షపాతం కూడా తక్కువే. అయినా, లావాతో గట్టిపడిన పగుళ్లలో నీళ్లు నిల్వ ఉంటాయి. స్నేక్ నది ఈ ప్రాంతం గుండా ప్రవహిస్తుంది.



# ఇల్లందు సింగరేణి సిహెచ్పి నందు పదవి విరమణ పొందిన ఉద్యోగి హేమంత కుమార్ ను కార్మికులు అధికారులు ఘనంగా సన్మానించారు

ఇల్లందు అక్షర కలం :-

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు సింగరేణి సిహెచ్పి నందు జనరల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న హేమంత్ కుమార్ ను కార్మికులు అధికారులు ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సన్మాన సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సూపర్ డెంట్ ఆఫ్ ఇంజనీర్ ఈ %ఎం గంగాధర్ హేమంత్ కుమార్ ని పూలమాలలు, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ సింగరేణిలో హేమంత్ కుమార్ 1989 లో విధుల్లో చేరి 36 సంవత్సరాల సర్వీస్ ను అంకితభావంతో పనిచేసారని సర్వీస్ మొత్తంలో ఎటువంటి రిమార్కు లేకుండా నిబద్ధతతో అధికారులు పట్ల తోటి ఉద్యోగుల పట్ల సోదరభావంతో కలిసి మెలిసి ఉంటు సర్వీస్ పూర్తి చేసారని కొనియాడారు. ఈ



కార్యక్రమంలో ఏఐటీయూసీ గుర్తింపు సంఘం బ్రాంచ్ ఏఐటీయూసీకార్యదర్శి ఎండి.నజీర్ అహ్మద్, ఎల్.మణి, రవీందర్, ఏఐటియుసి పిట్ కార్యదర్శి నూనె శ్రీనివాస్, ప్రాతినిధ్య సంఘం డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎస్డీ మహబూబ్, కార్మికులు దాట్ల శ్రీకాంత్, బట్టు రవి, ముకేష్ పాసి, జర్పుల నరేష్, కొంటు వీరస్వామి, ప్రవీణ్ కుమార్, మేఘరాజ్, మందాల సమ్మయ్య, విజయ్, శ్రీనివాస్, హేమంత్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అందరి నోట విజయకుమార్ రెడ్డి మాట.



(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్,30)

నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని వెంకటాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి నామినేషన్, దాఖలు చేయడానికి గ్రామానికి చెందిన విజయ్ కుమార్ రెడ్డి, గ్రామస్తుల సహాయ సహకారాలతో భారీ ఎత్తున తరలివచ్చి నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని ఇట్టి నామినేషన్ దాఖలతో వారు విజయం దిశగా అడుగులు వేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉంగరాల వెంకట్ రెడ్డి అన్నారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, శివ కుమార్ రెడ్డిల ఆశీస్సులతో, గ్రామ అభివృద్ధి నీ దృష్టిలో ఉంచుకొని గ్రామస్తులందరూ ఏకతాటిపై వచ్చి విజయ్ కుమార్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని వెంకటాపూర్ గ్రామ ప్రజలకు ఉంగరాల వెంకటరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో, సర్పంచ్ అభ్యర్థి విజయ్ కుమార్ రెడ్డి, ఉంగరాల వెంకట్ రెడ్డి, గాలి వెంకట్ రెడ్డి, అంజిరెడ్డి ,మాధవరెడ్డి, మాధవరెడ్డి మనోహర్ కర్నాకర్ కరుణాకర్ మల్లేష్ యాదవ్, లక్ష్మారెడ్డి, రఘుపతి రెడ్డి ,సత్యారెడ్డి, అశోక్ , కురువ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాకొండ గ్రామ సర్పంచ్ బరిలో పురుషోత్తం నామినేషన్ దాఖలు:

- మాధ్వార్ గ్రామ పంచాయతీ ఎన్నికల క్లస్టర్ అధికారి రవికుమార్ .



(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్,30)

మరికల్: నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని రాకొండ గ్రామానికి చెందిన పురుషోత్తం రాకొండ గ్రామ సర్పంచ్ స్థానానికి నామినేషన్ దాఖలు చేసినట్లు మాధ్వార్ గ్రామపంచాయతీ క్లస్టర్ అధికారి రవికుమార్,సహాయ అధికారి శివకుమార్లు ఆదివారం స్థానిక విలేకరులతో తెలిపారు.

## ఇబ్రహీంపట్నం గ్రామ సర్పంచ్ బరిలో రాధిక

- నామినేషన్ స్వీకరణ.... - ఎన్నికల అధికారి డి.వరలక్ష్మి...



(అక్షర కలం,నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 30,)

మరికల్: నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలో ఇబ్రహీం పట్నం గ్రామానికి చెందిన చెందిన కుప్పటి రెడ్డి రాధిక నామినేషన్ దాఖలు చేసినట్లు అప్పంపల్లి గ్రామపంచాయతీ ఎన్నికల కస్టర్ అధికారి డి.వరలక్ష్మి, వెంకట్ రాములు ఆదివారం తెలిపారు. నామినేషన్ స్వీకరణ కార్యక్రమంలో నాయకులు సుదర్శన్ రెడ్డి, తిరుపతి రెడ్డి చంద్రకాంత్ రెడ్డి, నందకిషోర్ రెడ్డి, శీను నాయక్ ,రఘు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళతా -ఎమ్మెల్యే మట్టా రాగమయి.

అక్షర కలం/ సత్తుపల్లి

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టిఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ విస్తృత సమావేశ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. కల్లూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగిన టిఎస్ యుటిఎఫ్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు అండగా ఉంటుందని,ఉపాధ్యాయుల సమస్యలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## యువత విజయం సాధించే వరకు పోరాడుతూనే ఉండాలి : జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్



చిట్యాల : అక్షర కలం ( నవంబర్ 30)

యువత విజయం సాధించే వరకు పోరాటం చేస్తూనే ఉండాలని నల్గొండ జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ అన్నారు. ఆదివారం రోజున చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో నాతి లక్ష్మీనరసింహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్య, ఉద్యోగ అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విద్య అనేది ఏ ఒక్కరి సొంతము కాదని ప్రతి ఒక్కరు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని సూచించారు . కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చునని, చదివిన చదువు ఎప్పటికైనా జీవితంలో ఉపయోగపడుతుందని అన్నారు. చాలామంది యువకులు , నిరుద్యోగులు డిగ్రీలు, పీజీలు వంటి ఉన్నత విద్యలు అభ్యసించి ఎలాంటి ఉపాధి పొందలేక నిరాశ, నిస్పృహలకు లోనై ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి అన్నారు. యువత జీవితంపై ఆశతో జీవించాలని ఎన్ని కష్టాలు వచ్చినా ధైర్యంతో విజయం సాధించేవరకు పోరాడుతూనే ఉండాలని అప్పుడే ఉన్నత లక్ష్యాలను అందుకుంటామన్నారు. చాలామంది యువత సున్నిత స్వభావంతో ఉండి నిరాశ నిస్పృహలకు గురికాకుండా ధైర్యంతో, తెగింపుతో, మొక్కవోని లక్ష్యంతో ముందుకు వెళ్లాలని అన్నారు. తమ తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న ఎన్నో ఆశలను, నమ్మకాలను వమ్ము చేయకుండా కష్టపడి చదివితే తప్పకుండా ఫలితం ఉంటుందని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ డిఎస్పి కె శివరాం రెడ్డి, నార్కెట్పల్లి సీఐ నాగరాజు, ఎస్సై మామిడి రవికుమార్, ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నాతి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా అయ్యప్ప పడిపూజ



అక్షరకలం నల్గొండ టౌన్

అయ్యప్ప పడిపూజను నల్లగొండ పట్టణ కేంద్రంలోని శివరాం నగర్ లో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ పూజ శబరిమల అయ్యప్ప స్వామి నుంచి తెచ్చిన గురు స్వాములు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అయ్యప్ప స్వామిని కలియుగ వరదుడిగా భావించి భక్తిశ్రద్ధలతో ఈ పూజలో భాగంగా భక్తులు18 మెట్ల పూజను అయ్యప్ప స్వామికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనను నిర్వహించారు. ఈ18 మెట్టు మనిషిలో ఉన్న18 పాపాలను సూచిస్తాయని. ఈ మెట్లు ఎక్కడం ద్వారా, భక్తులు తమ పాపాలను తొలగించుకుంటారని గురు స్వామి విశ్వనాథన్ చెప్పారు. అయ్యప్ప మహా పడిపూజలో భాగంగా, భక్తులు అయ్యప్ప స్వామికి వివిధ రకాల పూజలతో, అభిషేకాలు చేసారు. ఈ పూజలో భక్తులు అయ్యప్ప స్వామికి నెయ్యి, పాలు, పండ్లు, పూలమాలలు సమర్పించారు. భక్తులు ఇరు దీపం వెలిగించారు. ఈ దీపం, అయ్యప్ప స్వామి వెలుగును సూచిస్తుందని గురు స్వాములు వివరించారు. ఈ దీపాన్ని వెలిగించడం ద్వారా, భక్తులు తమ జీవితాల్లో వెలుగును పొందుతారని గురుస్వాములు ఈ సందర్భంగా భక్తులకు తెలియజేశారు. ఈ పూజ కార్యక్రమంలో శివరాం నగర్, అయ్యప్ప స్వామి కమిటీ సభ్యులు రాసాల యోగేష్, స్వామి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ బరిలో కొత్తపల్లి రాజేందర్ రెడ్డి.

(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 30)

మరికల్: నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన సర్పంచ్ స్థానానికై గ్రామానికి చెందిన కొత్తపల్లి రాజేందర్ రెడ్డి నామినేషన్ ఆదివారం నామినేషన్ దాఖలు చేసినట్లు తిలేరు గ్రామ పంచాయతీ ఎన్నికల క్లస్టర్ అధికారి రామకృష్ణ తెలిపారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన విజయ్ కుమార్ రెడ్డి సర్పంచ్ స్థానానికి నామినేషన్ దాఖలు చేసినట్లు తిలేరు క్లస్టర్ అధికారి తెలిపారు.



## మహిళల కోసం ప్రత్యేకంగా ఎంఎస్ఎంఈ పార్కులు:

వుమెన్ ఎంపవర్ మెంట్' ఇంటి నుంచే మొదలవ్వాలి:

వీ-ఎనేబుల్ గ్రాడ్యుయేషన్ వేడుక'లో మంత్రి శ్రీధర్ బాబు:






హైదరాబాద్: నవంబర్ 30, ( అక్షర కలం న్యూస్):

రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళల కోసం ప్రత్యేకంగా ఎంఎస్ఎంఈ పార్కును అభివృద్ధి చేయాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మహిళా సాధికారతను మాటల్లో కాకుండా చేతల్లో చేసి చూపిస్తున్నామన్నారు. 2047 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలన్న లక్ష్యసాధనలో మహిళలను కీలక భాగస్వామ్యం చేస్తామన్నారు. 'వీ హబ్' ఆధ్వర్యంలో ఆదివారం జూబ్లీహిల్స్ లోని డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో నిర్వహించిన 'వీ - ఎనేబుల్ గ్రాడ్యుయేషన్ వేడుక'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... మహిళా సాధికారత పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చాలంటే మార్పు అనేది ఇంటి నుంచే మొదలు కావాలన్నారు. ఇప్పుడిప్పుడే... సమాజంలో ప్రగతిశీల మార్పు కనిపిస్తుందని, ఇది ఆహ్వానించదగ్గ పరిణామమన్నారు. 2017-18 నుంచి 2023-24 మధ్య కాలంలో మహిళా శ్రామిక శక్తి భాగస్వామ్యం 22 శాతం నుంచి 40.3 శాతానికి పెరగడమే ఇందుకు నిదర్శనమన్నారు. తెలంగాణలో మహిళా శ్రామిక శక్తి భాగస్వామ్య రేటు 52.7 శాతం అని, ఇది జాతీయ సగటు 45.2 శాతం కంటే ఎక్కువగా నమోదు కావడం రాష్ట్ర పురోగతిని ప్రతిబింబిస్తోందన్నారు. మహిళలు కూడా పురుషులకు ధీటుగా వ్యాపారాలు ప్రారంభించి విజయవంతంగా నిర్వహించగలరని 'వీ హబ్' నిరూపించిందన్నారు. ఈ స్ఫూర్తితో ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలు ప్రారంభించే స్టార్టప్స్ ను అంతర్జాతీయ స్థాయిలో ఎంటర్ ప్రైజెస్ గా మార్చేలా 'వీ హబ్ 2.%శీ%'కు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఈ వేదిక ద్వారా ఒకేచోట స్కిల్స్, టెక్నాలజీ, ఫైనాన్స్, మార్కెట్, మెంటార్షిప్ అందుబాటులో ఉండేలా 'ఎకో సిస్టం' ను అభివృద్ధి చేస్తామన్నారు. మహిళల ఆలోచన తీరులోనూ మార్పు రావాలని, ఉద్యోగాల కోసం కాకుండా వాటిని సృష్టించేలా కొత్తగా ఆలోచించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రముఖ క్రీడాకారిణి జ్వాల గుప్తా, ఫిలిం ప్రొడ్యూసర్ ప్రియాంక దత్, పాల్గొన్నారు.

## రెండో విడత నామినేషన్ స్వీకరణ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హైమావతి

అక్షర కలం, సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 30 : రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు – 2025 ప్రక్రియలో భాగంగా ఆదివారం సిద్దిపేట అర్బన్ మండలంలోని మిట్టపల్లి మరియు పొన్నాల క్లస్టర్లలో రెండో విడత నామినేషన్ స్వీకరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మిట్టపల్లి క్లస్టర్ లో మిట్టపల్లి, పాండవపురం, మందపల్లి పొన్నాల క్లస్టర్ లో పొన్నాల, కిష్ట సాగర్, నాంచార్ పల్లి గ్రామాల నామినేషన్ లు స్వీకరిస్తున్నట్లు అధికారులు కలెక్టర్ కు తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మూడు విడతలుగా గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని మొదటి దశలో 7 మండలాలు రెండవ దశలో 10 మండలాలు మూడో దశలో 9 మండలాలలోని గ్రామాల్లో ఎన్నికలు జరుగుతాయని మొదటి దశ నామినేషన్ ప్రక్రియ పూర్తయినది రెండవ దశలో అక్బర్ పేట భూంపల్లి, తొగుట, మీరుదొడ్డి, దుబ్బాక, సిద్దిపేట అర్బన్, సిద్దిపేట రూరల్, నంగునూరు, చిన్నకోడూరు, నారాయణరావు పేట్, బెజ్జంకి మండలాల్లో ఈరోజు నుండి మూడు రోజులపాటు నామినేషన్ స్వీకరించడం జరుగుతుందని



ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 వరకు 58 క్లస్టర్ లలో నామినేషన్ లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం క్లస్టర్ లో నామిని అభ్యర్థులకు సహాయార్థం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్టేజ్ 1, స్టేజ్ 2 ఆర్వోలు నామినీ అభ్యర్థుల అఫిడవిట్లను క్షుణ్ణంగా పరిశీలించి తర్వాతే స్లిప్ అందజేయాలని తెలిపారు. క్లస్టర్ చుట్టూ 100 మీటర్ల పరిధిలో నామిని అభ్యర్థితో పాటు ఇద్దరిని మాత్రమే లోనికి అనుమతించాలని మరియు బందోబస్తు నిర్వహించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రతి ఒక్కరూ పాటించాలి

### జిల్లా కలెక్టర్ తేజ చేసినందులాల్ పవర్



అక్షర కలం సూర్యాపేట



సూర్యాపేట మండలం ఇమాంపేట, మునగాల, నడిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలలో ఏర్పాటు చేసిన రెండో విడత గ్రామపంచాయతీ సర్పంచులు, వార్డు మెంబర్ల ఎన్నిక నిమిత్తం ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఆదివారం కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యాపేట, చివ్వేంల, మోతే, మునగాల, నడిగూడెం, కోదాడ, చిలుకూరు, అనంతగిరి మండలాల్లో లోని 181 గ్రామ పంచాయతీలు, 1628 వార్డు సభ్యులకి నేటి నుండి డిసెంబర్ రెండవ తేదీ వరకు 49 నామినేషన్ కేంద్రాలలో రెండో విడత ద్వారా నామినేషన్ స్వీకరించడం జరుగుతుందని అధికారులు అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారుజిల్లాలో ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగే విధంగా అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు సహకరిం చాలని కోరారు.కలెక్టర్ ఆర్డీఓ సూర్యనారాయణ, ఎంపిడిఓలు బాలకృష్ణ, రమేష్ దీన్ దయాల్, మాల్సుర్ నాయక్, ఆర్ ఓ లు తదితరులు ఉన్నారు.

# రాజారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థినిగా మందుల అరుణ

### – మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి దయాకర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిక

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



తిరుమలాయపాలెం : మండలంలోని రాజారం గ్రామానికి చెందిన మహిళా నాయకురాలు మందుల అరుణ ఆదివారం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తుంబూరు దయాకర్ రెడ్డి ఆమెకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వెంటనే రాజారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థినిగా మందుల అరుణను ప్రకటిస్తున్నట్లు దయాకర్ రెడ్డి వెల్లడించారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేయడానికి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి అరుణ కృషి చేయాలని దయాకర్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రంగాపురం వీరన్న, సామ శ్రీనివాస్ రెడ్డి, గుండాల మల్లయ్య, సామా నర్సిరెడ్డి, పేర్ల నాగయ్య, సామా రాజిరెడ్డి, హనుమంత రెడ్డి, మందుల చిరంజీవి, మందుల నాగయ్య, మందుల యల్లయ్య, మెట్టు మంగయ్య, మెట్టు వెంకన్న, గుండాల లింగయ్య, సామా శ్రీనివాస్ రెడ్డి, పేర్ల గంగయ్య, ఏనుగు చంద్రారెడ్డి, సామా మధుసూధన్ రెడ్డి, మందుల అశోక్, సామా చెన్నారెడ్డి, మెట్టు రవి, గుండాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు



మందమర్రి, నవంబర్ 30 అక్షర కలం ప్రతినిధి:-

పట్టణంలో స్థానిక మార్కెట్ ప్రాంతంలోని సాయిబాబా మందిరంలో కార్మిక శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి 68వ, జన్మదినం సందర్భంగా ఆదివారం అర్చన, పూజ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోతుకు సుదర్శన్, పుల్లూరి లక్ష్మణ్ లు మాట్లాడుతూ.. వివేక్ వెంకటస్వామి ప్రత్యక్ష రాజకీయాలకు రాకముందు విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మందమర్రి పట్టణంలోని ప్రతి వార్డులలో బోర్ వెల్స్ వేయించడం జరిగిందని, ప్రతి వార్డులలో వాటర్ ట్యాంకు నిర్మించడం, ఎండాకాలంలో ప్రజలు నీటికి ఇబ్బంది పడుతున్న ప్రాంతాలలో వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయడం, స్కూలు విద్యార్థులకు బెంచీలు పంపిణీ చేయడం విశాఖ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని వివేక్ వెంకటస్వామి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చినప్పుడు ఎంపీగా తెలంగాణ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం కోసం వివేక్ వెంకటస్వామి అనేక పోరాటాలు చేసి మనకు తెలంగాణ రావడానికి కృషిచేసిన నాయకుడు వివేక్ వెంకటస్వామి మందమర్రి పట్టణంలోని ప్రతి వార్డులలో రోడ్లు డ్రైన్లకు ప్రజలు ఇబ్బంది పడద్దని ప్రతి వార్డులలో రోడ్లు డ్రైన్లు వేయించడం జరిగిందని, వివేక్ వెంకటస్వామి ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ఈ సందర్భంగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి. జమీల్ పట్టణ మహిళా అధ్యక్షురాలు గడ్డం రజిని, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు ఎండి. హాఫీజ్, సేవాదళ్ పట్టణ అధ్యక్షులు సోతుకు ఉదయ్, మంద తిరుమల్, మంకు రమేష్, పట్టణ ఉపాధ్యక్షులు ఎండి. సుకుర్, బుర్ర ఆంజనేయులు, బండి శంకర్ గౌడ్, యువజన నాయకులు మహంతు అర్జున్, మాయ తిరుపతి, నర్సోజి, ఎర్ర రాజు, కడలి శ్రీనివాసరావు, తుంగపిండి విజయ్, ఇసాక్, ఎండి. చోటే మియా, రాయబారపు కిరణ్, అందుగుల లక్ష్మణ్, విజయ్, కవిత, స్వరూప, లక్ష్మి వీరు, సామ్యూల్, ఏడుకోలా పవన్, జావిద్ ఖాన్, కూకట్లతిరుపతి, నీరటి వెంకటేష్, శివరామకృష్ణ, రాజేష్, గట్ల సారంగపాణి, షరీఫ్, లక్ష్మణ్, సురేందర్, సోదారి తిరుపతి, నూతి అంజి, మంతెన భూమయ్య, కాంగ్రెస్ నాయకులు కాకా అభిమానులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్ గ్రామ సర్పంచ్, నామినేషన్ల దరఖాస్తుల స్వీకరణ:

### – తీలేరు గ్రామ ఎన్నికల అధికారి రామకృష్ణ....

(అక్షర కలం,నారాయణపేట జిల్లా ప్రతినిధి,నవంబర్ 30)

నారాయణపేట జిల్లా కేంద్రంలో ని మరికల్ మండల పరిధిలో వెంకటాపూర్ గ్రామానికి చెందిన సర్పంచ్ స్థానానికై గ్రామానికి చెందిన విజయ్ కుమార్ రెడ్డి నామినేషన్ దాఖలు చేసినట్లు తిలేరు గ్రామ పంచాయతీ ఎన్నికల క్లస్టర్ అధికారి రామకృష్ణ తెలిపారు. అదేవిధంగా వెంకటాపూర్ గ్రామానికి చెందిన రాజేందర్ రెడ్డి అనే వ్యక్తి సర్పంచ్ స్థానానికి నామినేషన్ దాఖలు చేసినట్లు ఆదివారం తిలేరు గ్రామపంచాయతీ ఎన్నికల క్లస్టర్ అధికారి రామకృష్ణ తెలిపారు.



## స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు - జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా, ఎన్నికల విధుల్లో జిల్లా అధికారులు, సిబ్బంది నిమగ్నమైనందున ఎన్నికల ప్రక్రియ ముగిసేవరకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి (గ్రీవెన్స్ డే) కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్నికలు నిర్వహణలో భాగంగా ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికముగా రద్దు చేయడం జరిగిందని, ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అమరుల ఆశయాల ఎర్రజెండా ను ఎత్తుకున్న మసివాగు ప్రజలు.

### ఝ- సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా (మాస్ లైన్) పార్టీలో 30 కుటుంబాలు చేరిక.

ఇల్లందు / అక్షర కలం.



ఇల్లందు మండలం మసివాగు గ్రామానికి చెందిన 30 కుటుంబాలు సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా మాస్ లైన్ పార్టీలో చేరడం విప్లవ పోరాటాలకు స్పూర్తిదాయకమని, అమరుల ఆశయాల ఎర్రజెండాను ఎత్తుకున్న మసి వాగు ప్రజలు అని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, ప్రజాపంథా రాష్ట్ర నాయకులు నాయిని రాజు అన్నారు. ఆదివారం వారికి ఎర్ర కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. విప్లవ పార్టీ చీలికల అనంతరం వివిధ పార్టీలోకి వెళ్లిన వారు ప్రజాపంథా విప్లవ రాజకీయాలపై విశ్వాసం కలిగి తిరిగి రావడం ప్రజా ఉద్యమాలకు బలమైన విశ్వాసం కలిగిందని వారు అన్నారు. ఐదు దశాబ్దాల కాలంగా ప్రజల పక్షాన నిలబడి దోపిడీ,పీడన,అన్యాయం, అక్రమాలపై పోరాడి పేద ప్రజలకు భూమిని పంచిపెట్టే క్రమంలో ఎందరో అమరులు అమరత్వం పొందిన చరిత్ర సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీకి ఉందని వారి ఆశయాల వెలుగులో ప్రజలు ఎర్రజెండాను హత్తుకొని ప్రజా పోరాటాల నిర్మాణంలో భాగస్వామ్యం అయ్యేందుకు వచ్చిన ప్రజలకు విప్లవ జేజేలు తెలిపారు. జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రజాపంథా పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ ప్రజా పందా మాస్ లైన్ పార్టీలో చేరిన వారిలో కిన్నెర నాగేశ్వరరావు,కిన్నెర బొర్రయ్య,బొర్ర రామ్మూర్తి, కిన్నెర తేజ,కిన్నెర శ్రీను,పూణెం ముత్తయ్య,బుర్ర యశోద, ఈసం ప్రసాద్ చిన్న శ్రీను ,దాట్ల కృష్ణ,కిన్నెర పగడయ్య, కిన్నెర సురేష్,పాముల శీను, పూణెం చంద్రకళ,కిన్నెర రామయ్య, కిన్నెర నిర్మల, కిన్నెర సాయమ్మ ,కిన్నెర స్వరూప, కిన్నెర సమ్మక్క, కిన్నెర సుక్కమ్మ, బొర్రచుక్కమ్మ,ఈసం భీమన్న ల తో పాటు మరి కొంతమంది ప్రజాపంథా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సుకు ఆవుల కిరణ్ అధ్యక్షత వహించగా యదళ్ళపల్లి సావిత్రి,సూర్ణపాక రామ్మూర్తి, మండల నాయకులు వాంకుడోత్ శంకర్, భానోత్ లస్కర్, ధారావత్ దేవా తదితరులు పాల్గొన్నారు.

## పోలిశెట్టి గూడెం గ్రామపంచాయతీ లో తొలి నామినేషన్ : బి ఎస్ పి, పార్టీ బచ్చలకూరి బాలరాజు

అక్షర కలం/ ఖమ్మం రూరల్:

ప్రతిష్టాపకంగా జరుగుతున్న స్థానిక ఎలక్షన్లో బహుజన్ సమాజ్ పార్టీ సర్పంచి అభ్యర్థి బచ్చలకూరి బాలరాజు సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగినది, అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పోలిశెట్టి గూడెం గ్రామ పంచాయతీ లో అధికారాన్ని అడ్డం పెట్టుకొని అనిచివేత అవినీతి అక్రమాలపై సామాన్య ప్రజలను విసిగించడం సహించలేక భారత రాజ్యాంగం లోని స్వేచ్ఛ ,సమానత్వం సామాన్య ప్రజలందరికీ తెలియజేయాలని దృఢ సంకల్పంతో యువతలో చైతన్యం కల్పించాలని దృఢ నిశ్చయంతో గ్రామంలో మార్పు తేవాలనే ఆలోచనతో గ్రామపంచాయతీ సర్పంచిగా నామినేషన్ వేయడం జరిగినది బడుగు బలహీన వర్గాలకు బహుజన్ సమాజ్ పార్టీ అండగా ఉంటదని పోలిశెట్టి గూడెం ప్రజలు కచ్చితంగా నన్ను ఆదరిస్తారని, నమ్మకం వారిపై ఉందని అనేక సంవత్సరాలుగా పోలిశెట్టి గూడెం అభివృద్ధిలో వెనకబడి ఉందని పోలిశెట్టి గూడెం అభివృద్ధి



బీఎస్పీ ద్వారానే సాధ్యమని ఆయన అన్నారు ఈ ఈ కార్యక్రమంలో బి. ఎస్. పి. జోనల్ ఇంచార్జ్ కర్రీ కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు మిరియాల నాగరాజు, పాలేరు ఇన్చార్జ్ బుర్ర ఉపేందర్, అసెంబ్లీ అధ్యక్షుడు ఎన్నబోయిన రమేష్ యాదవ్, సీనియర్ జర్నలిస్ట్ బచ్చలకురి వెంకటేష్, శశి కుమార్, పుట్టపర్తి అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధ ఊర్వికకు ప్రథమ బహుమతి



అక్షర కలం /భద్రాచలం

భద్రాచలం విశ్వ హిందూ పరిషత్ (వి ఎచ్ పి) ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలలో (శిశు స్థాయి) భద్రాచలం తరపున పాల్గొన్న బాలిక సిద్ధ ఊర్విక ప్రథమ బహుమతిని గెలుచుకుని భద్రాచలం ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో నిలబెట్టింది.ఈ సందర్భంగా, బాలిక సాధించిన అద్భుతమైన విజయాన్ని అభినందిస్తూ విశ్వ హిందూ పరిషత్ భద్రాచలం ప్రఖండ కార్యకర్తలు ఒక ప్రకటన విడుదల చేశారు.సిద్ధ ఊర్విక ఈ గొప్ప విజయాన్ని సాధించడం నిజంగా అద్భుతం. ఇది ఆమె ప్రతిభకు, పట్టుదలకు నిదర్శనం. భగవద్గీతలోని శ్లోకాలను కంఠస్థం చేసి రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలవడం మాకు ఎంతో గర్వకారణం అని తెలిపారు.విజయాన్ని సాధించిన సిద్ధ ఊర్వికకు, ఆమెను ప్రోత్సహించిన తల్లిదండ్రులు శ్రీరామచంద్రమూర్తి కి వీహెచ్‌పీ తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ముమ్ముందు కూడా సిద్ధ ఊర్విక ఇలాంటి విజయాలు సాధించాలని, వేదాలను, ధర్మాన్ని నిలబెట్టే విధంగా ఉన్నతంగా ఎదగాలని విశ్వ హిందూ పరిషత్ ఆకాంక్షించింది.

## చైతన్య సేవలు అమోఘం



అక్షర కలం/భద్రాచలం

శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో హైదరాబాద్ బిర్లా ఆడిటోరియం నందు నిర్వహించిన నేషనల్ ఐడియాల్ అవార్డు ప్రధానోత్సవం కార్యక్రమం లో ధరణి ఫౌండేషన్ భద్రాచలం వాసి కనగాల చైతన్య సేవలకు గాను అవార్డు ప్రధానం చేయటం జరిగింది ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులు గా హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మరియు ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, అవార్డు ప్రధానం చేయటం జరిగింది. .

## అక్రమ ఎస్టి బోగ స్ సర్టిఫికెట్లతో ఎస్టి రిజర్వ్ స్థానాల్లో నామినేషన్ దాఖలు .. పాయం

అక్షర కలం/భద్రాచలం

చర్ల మండలం ఆదివారం నాడు చర్ల మండల కేంద్రంలో పూణేం వరప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ చర్ల మండలంలో కొన్ని పంచాయతీలో ముఖ్యంగా లింగాపురం పంచాయతీలో లంబాడి సామజిక వర్గానికి చెందిన అభ్యర్థిని కాంగ్రెస్ ఒక వర్గం సపోర్ట్ చేసి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయడంలో ఆదివాసుల ఆత్మగౌరాన్ని కించపరిచే విధంగా ఉన్నదని . రాష్ట్రంలో ముఖ్యంగా లంబాడాల మీద ఉద్యమాలు తీవ్రతంగా కొనసాగుతున్న సందర్భంలో కాంగ్రెస్



నాయకులు పున పరిశీలన చేసుకోవాలని అన్నారు.చర్ల మేజర్ పంచాయతీలో కూడా కొన్ని వార్డులలో బోగస్ సర్టిఫికెట్తో రిజర్వ్ స్థానాల్లో నామినేషన్ దాఖలు చేశారని మా దృష్టికి వచ్చాయని వాటిపై పూర్తి విచారణ చేసి జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని. అన్నారు . ఈ కార్యక్రమంలో ఇర్పా ప్రకాష్, ఎలకం ఆదినారాయణ, రేగా ఆంధ్ర య్యా, బేతా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు..

# చారిత్రాత్మక ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభానికి సమగ్ర ఏర్పాట్లు చేయాలి...

## అధికారులు క్రమశిక్షణతో బాధ్యతలు నిర్వర్తించాలి...

## ఉమ్మడి ఖమ్మం జిల్లాలోరహదారులు, నీటిపారుదల, విద్యుత్ రంగాల అభివృద్ధి...

## గోదావరి జలాలను ప్రతి ఎకరకు చేరవేసే దిశగా అడుగులు...

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల సమీక్షలో రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

డిసెంబర్ 2న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏర్పాటు చేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విచ్చేయనున్న సందర్భంలో, ఏర్పాట్లను రాష్ట్ర వ్యవసాయ, సహకార మార్కెటింగ్, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం సమగ్రంగా పరిశీలించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, రాహుల్ తదితర అధికారులు పాల్గొన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముందుగా శిలాఫలకం ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం యూనివర్సిటీ ప్రాంగణాన్ని పర్యవేక్షించి, జరుగుతున్న పనుల పురోగతిని వివరంగా తెలుసుకున్నారు. సభాస్థలాన్ని సందర్శించిన మంత్రి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లపై అధికారుల నుండి వివరాలు తెలుసుకొని సూచనలు ఇచ్చారు. తరువాత యూనివర్సిటీ ఆడిటోరియంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొని ఏర్పాట్లను సమీక్షించారు. పత్రికా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, భూగోళ శాస్త్రాలు, సహజ వనరులు, ఖనిజ పరిశోధనలకు ప్రధాన కేంద్రంగా నిలిచే విధంగా దేశంలోనే ప్రత్యేకత కలిగిన ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని తెలంగాణ





ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందని తెలిపారు. గతంలో సింగరేణి నిర్వహించిన 'స్కూల్ ఆఫ్ మైన్స్' అనుభవాన్ని గుర్తుచేస్తూ, జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ స్థాపనకు చేసిన కృషి గురించి వివరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విశ్వవిద్యాలయం లేమి నేపథ్యంలో ప్రత్యేక యూనివర్సిటీ అవసరాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి వెంటనే ఆమోదం తెలపడంతో ఈ ప్రాజెక్ట్ రూపుదిద్దుకుందని చెప్పారు. కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచనలతో రూపొందించిన ప్రతిపాదనను ప్రభుత్వం నిపుణులతో ఆరు నెలలపాటు పరిశీలించి, సాధ్యతా నివేదిక ఆధారంగా అసెంబ్లీలో ప్రకటించిందని మంత్రి వివరించారు. 'ఖనిజ సంపదలకు పుట్టినిల్లు'గా పేరుగాంచిన కొత్తగూడెం జిల్లా, అరుదైన ఖనిజ సంపద లభ్యమయ్యే ప్రాంతంగా ఉండడంతో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపనకు అత్యుత్తమ ప్రదేశమైందని మంత్రి తెలిపారు. దేశ ఆర్థిక సంస్కరణలకు మార్గదర్శకుడైన, పదేళ్లు భారత ప్రధానిగా పనిచేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి సేవలను గౌరవిస్తూ యూనివర్సిటీకి ఆయన పేరు పెట్టాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, మంత్రివర్గం మరియు అసెంబ్లీ దీనిని ఆమోదించాయని వివరించారు. జాతీయ రహదారి పక్కనే అభివృద్ధి చెందుతున్న ఈ యూనివర్సిటీ భవిష్యత్తులో ప్రపంచ స్థాయి పరిశోధనా సంస్థగా నిలవనున్నదని అన్నారు. పాల్వంచలో గడువు పూర్తి చేసిన విద్యుత్ పతి కేంద్రాలను తొలగించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త పర్యావరణహిత విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నిర్మాణానికి ముఖ్యమంత్రి ఆమోదం తెలిపినట్లు తెలిపారు. అలాగే కొత్తగూడెం బైపాస్ రహదారి కోసం 420 కోట్ల రూపాయలతో జాతీయ రహదారి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించారని పేర్కొన్నారు. మెడికల్ కాలేజీలో హాస్టల్ సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరలో మంజూరు పొందనున్నట్లు తెలిపారు. సీతారామ ప్రాజెక్ట్‌లో భాగంగా డిస్ట్రిబ్యూటర్ కెనాల్స్ నిర్మాణానికి అవసరమైన 3400 కోట్ల నిధులు ముఖ్యమంత్రి ఆమోదించినట్లు వెల్లడించారు. పినపాక, మరెళ్లపాడు, తుమ్మలచెరువు , సింగం భూపాలం, అశ్వరావుపేట, అన్నదైవంపాడు, ముకమామిడి అభివృద్ధితోపాటు డిస్ట్రిబ్యూటర్ కెనాల్ భూసేకరణకు నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. దీని ద్వారా వైరా, సత్తుపల్లి, మధిర, అశ్వరావుపేట, కొత్తగూడెం, పినపాక నియోజకవర్గాలకు గోదావరి జలాలు అందనున్నాయని చెప్పారు. కొత్తగూడెం%-%ఇల్లందు%-%హైదరాబాద్ రహదారి నిర్మాణానికి ఆమోదం లభించగా పనులు ప్రారంభించబడ్డాయని మంత్రి తెలిపారు. భద్రాచలం%-%మణుగూరు%-%ఏటూరునాగారం %-%చౌటాల రహదారి నిర్మాణం కోసం అటవీ శాఖ రెండు లైన్ల రహదారికి అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు పనులు పురోగతిగా ఉన్నాయని తెలిపారు . ఖమ్మం కేంద్రంగా సూర్యాపేట%-%రాజమహేంద్రవరం%-%నాగపూర్%-%అమరావతి రహదారులు పూర్తి కానున్నాయని, ఖమ్మం%-%భద్రాద్రి జిల్లాల అభివృద్ధి కోసం రింగురోడ్లు కూడా ఆమోదించబడ్డాయని వివరించారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధిలో భాగంగా రహదారులు, నీటిపారుదల విద్యుత్ రంగాలలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్టు మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ, పాల్వంచ పునర్జీవనంలో భాగంగా విద్యుత్ ఉపకేంద్రాల మంజూరు ప్రజల్లో సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. కొత్తగూడెం పట్టణంలో సింగరేణి సహకారంతో నూతన బస్టాండ్ నిర్మించేందుకు, పాల్వంచలో జెన్‌కో సహకారంతో ఆధునిక బస్టాండ్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిని ప్రతిబింబించేలా అన్ని సౌకర్యాలతో బస్టాండ్ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, కొత్తగూడెం జిల్లాలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపన గర్వకారణమని ఎమ్మెల్యే తెలిపారు. డిసెంబర్ 2న జరిగే యూనివర్సిటీ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తరువాత ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై జిల్లాస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్ని శాఖల వారీగా చేపడుతున్న పనుల పురోగతిని, బాధ్యతల అప్పగింపును మంత్రి కి వివరించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్యమంత్రి పర్యటనకు చేపడుతున్న భద్రతా చర్యలు, ఏర్పాట్లను వివరించారు. శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న ఏర్పాట్లను మంత్రి వ్యక్తిగతంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భూ పరిశోధనల వంటి రంగాల్లో దేశస్థాయిలో విద్యార్థులకు ఉపయోగపడే ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో అధికారులు అత్యంత క్రమశిక్షణతో తమ బాధ్యతలను నిర్వర్తించాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి లోటుపాట్లకు అవకాశం లేకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లను సమగ్రంగా పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పర్యటన సజావుగా సాగేందుకు ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనను ప్రజల ప్రతిష్ఠకు తగిన విధంగా అత్యుత్తమంగా నిర్వహించేందుకు అందరూ కలిసి పనిచేయాలని కోరారు. పర్యటన విజయవంతం చెయ్యాలని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చిట్యాల మండలంలో అర్ధరాత్రి వరకు నామినేషన్ల ప్రక్రియ

**18 సర్పంచ్ స్థానాలకు 150 నామినేషన్లు దాఖలు**

**180 వార్డులకు 595 నామినేషన్లు దాఖలు**



చిట్యాల : అక్షర కలం (నవంబర్ 30)

నల్గొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు సెగ్మెంట్ లో అర్ధరాత్రి వరకు కొనసాగిన నామినేషన్ల ప్రక్రియ కొనసాగింది అర్ధరాత్రి 12 వరకు నామినేషన్ల దాఖలు ప్రక్రియ కొనసాగింది. చివరి రోజు కావడంతో వెలిమినేడు సెగ్మెంట్ లోని బొంగోని చెరువు, పిట్టంపల్లి, వెలిమినేడు గ్రామపంచాయతీల అభ్యర్థులు నామినేషన్ల దాఖలు చేయటానికి భారీగా ఆసక్తి చూపారు. వెలిమినేడు మేజర్ గ్రామపంచాయతీ కావటంతో అభ్యర్థులు అత్యధికంగా నామినేషన్ వేయడానికి ఆసక్తి చూపారు . ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ఎన్నికల సిబ్బంది కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేశారు.

**నామినేషన్ల వివరాలు**

చిట్యాల మండలంలో 18 గ్రామ పంచాయతీలకు 150 సర్పంచ్ అభ్యర్థులు, 180 వార్డులకు గాను 595 వార్డు మెంబర్ అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారని ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి తెలిపారు. శనివారం నామినేషన్ల చివరి రోజు కావడంతో పలుచోట్ల రాత్రి వరకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగింది. చిట్యాల మండలంలోని ఆరు సెగ్మెంట్ లలో మొత్తం 18 గ్రామ పంచాయతీలకు సంబంధించి సర్పంచ్ కు గాను 150 మంది అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేయగా 180 వార్డులకు గాను 595 మంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారు.

# బాల్య మిత్రునికి కుటుంబానికి ఆర్థిక సహాయం



చిట్యాల : అక్షర కలం (నవంబర్ 30)

తమతో పాటు కలిసి చదువుకున్న బాల్యమిత్రుడు అకాల మరణం చెందడంతో అతని మిత్రులంతా కలిసి ఆదివారం మృతుని కుటుంబ సభ్యులకు 60,000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. చిట్యాల పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004 – 05 విద్యా సంవత్సరంలో తమతోపాటు 10వ తరగతి చదివిన మేడి యాదగిరి ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదం లో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బాల్య మిత్రులందరు తన స్నేహితుని ఆర్థిక పరిస్థితిని గుర్తుతెరిగి అందరూ కలిసి 60 వేల రూపాయలు జమ చేశారు. అట్టి డబ్బులు మొత్తం మృతునికి గల ఇద్దరు కూతుర్లు పేరుమీద ఒక్కొక్కరికి 30 వేల చొప్పున స్థానిక పోస్ట్ ఆఫీస్ లో ఫిక్సడ్ డిపాజిట్ చేసి అట్టి పత్రాలను కుటుంబ సభ్యులకు అందచేశారు.

# నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించిన అడిషనల్ డీసీపీ లా .. అర్డర్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రాలను అదనపు డిసిపి (లా%డ%అర్డర్)




ప్రసాద్ రావు సందర్శించారు. నేలకొండపల్లి, ముజ్జిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. నామినేషన్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తుతో నిశితంగా పర్యవేక్షించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా పాటించాలని విజ్ఞప్తి చేశారు.




# సంఘంపై ఆరోపణలను ఖండిస్తున్నాం..

## తెలంగాణ రాష్ట్ర నేషనల్ మజ్దూర్ యూనియన్ రీజినల్ సెక్రెటరీ ఎల్. రామకృష్ణారావు

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం : తమ యూనియన్ పై తప్పుడు ఆరోపణలను ఖండిస్తున్నామని తెలంగాణ నేషనల్ మజూర్ యూనియన్ రీజినల్ సెక్రెటరీ ఎల్. రామకృష్ణారావు పేర్కొన్నారు. ఖమ్మం లోని ప్రెస్ క్లబ్ లో ఆదివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 22వ తేదీన కార్యాలయం ముందర యూనియన్ కు సంబంధంలేని వ్యక్తులు ధర్నా నిర్వహించి ఆధారాలు లేని ఆరోపణలు చేసిన విషయాన్ని ఖండిస్తున్నామని అన్నారు. దీనిలో భాగంగా ఏపీఎస్ఆర్టీసీ నేషనల్ మజూరు పేరు మీద ధర్నా చేస్తూ వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. యూనియన్ సంబంధం లేనివారు, ఏనాడూ జెండా మోయని వారు ధర్నాలో మాట్లాడటం విచిత్రంగా ఉందన్నారు. దీనిలో భాగంగా పాండురంగారావు, చక్రధర్, బి వి రావు, భద్రం మాట్లాడిన మాటలు వందకి వంద శాతం అవాస్తవాలన్నారు. ఈ నలుగురు వ్యక్తులు మా యూనియన్ పై ఆరోపణ చేయడం తగదు అన్నారు. న్యాయ వ్యవస్థలోని అంశాన్ని మాట్లాడటం అనేది న్యాయ పరిధిని దాటినట్లు ఉంటుందన్నారు. యూనియన్ కి సంబంధంలేని వ్యక్తులు మాట్లాడటం తగదు అన్నారు. తెలంగాణ యూనియన్ వారి విషయానికి సంబంధించి ఆంధ్ర యూనియన్ పేరుతో మాట్లాడటమనేది సహించే విషయం కాదన్నారు. ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవడంతో పాటుగా ఫిర్యాదు, పరువు నష్టం దావా కూడా వేయడం జరుగుతుందన్నారు. మాకు జెండాపై మమకారం ఉందని, ఎన్నో సంవత్సరాలుగా సంఘానికి సేవలు చేస్తున్నామని అన్నారు. ఖమ్మం ప్రెస్ మీట్ కార్యక్రమంలో రీజినల్ ప్రెసిడెంట్ ఆర్ టి రావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కే వినాయక రావు, రమేష్, రవీందర్ పాల్గొన్నారు.




# కొండగట్టులో ప్రమాదం 26 ప్లాస్టిక్ బొమ్మల దుకాణాలు దగ్ధం:

## ప్రభుత్వ స్థాయి ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకుంటాం అడ్లూరి లక్ష్మణ్ కుమార్:

హైదరాబాద్: నవంబర్ 30,( అక్షర కలం న్యూస్):

జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టులో శనివారం రాత్రి ప్రమాదవశాత్తు జరిగిన కరెంట్ సర్క్యూట్ కారణంగా వరుసగా ప్లాస్టిక్ బొమ్మల దుకాణాలకు మంటలు అంటుకుని భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో మొత్తం 26 దుకాణాలు పూర్తిగా దగ్ధం కాగా వ్యాపారులకు లక్షల రూపాయల నష్టం సంభవించింది. సమాచారం అందుకున్న వెంటనే సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఘటనాస్థలానికి చేరుకుని దగ్ధమైన దుకాణాలను స్వయంగా పరిశీలించారు. వ్యాపారులను పరామర్శించిన వారు వారి సమస్యలను తెలుసుకున్నా రు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని పోలీసులకు ఆదేశించినట్లు, దుకాణదారులకు విద్యుత్ శాఖ మరియు రెవెన్యూ శాఖల ద్వారా ప్రభుత్వ స్థాయి ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. చిన్న వ్యాపారులు నష్టపోకుండా ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు.





Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955